వాయిస్
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు  fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 140 పేజీలు: 10+4 వెల: 6.50

సైన్యంలో 'స్కిన్ బ్యాంక్' తొలిసారి అందుబాటులోకి

40 విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

5లో



మంగళవారం వారణాసిలో కిసాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ

## రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లు

### వారణాసిలో నిర్వహించిన 'పిఎం కిసాన్ సమ్మేళన్'లో విడుదల

### దశాశ్వమేథ ఘాట్‌లో గంగాహారతిలో పాల్గొన్న ప్రధాని

**న్యూఢిల్లీ, జూన్ 18:** ప్రధాని నరేంద్రమోడీ వారణాసిలో పర్యటించారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 'పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో మంగళవారం నిర్వహించిన పిఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమకానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోడీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోడీ ఈ నెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పిఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన 'పిఎం కిసాన్' >>2

# అమరావతికి మాస్టర్‌ప్లాన్



### ఇక శరవేగంతో రాజధాని నిర్మాణ పనులు

### గతంలో ఆగిన నిర్మాణాలనూ ప్రారంభించాలి

### కేబినెట్ సబ్‌కమిటీ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీ

### సిఎం చంద్రబాబు ఆదేశాలు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత శరవేగంగా రాజధాని అమరావతి నిర్మాణ పనులు చేపట్టి, నిరిష్ట కాలవ్యవధిలో పూర్తి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం తన ఐదేళ్ల పరిపాలన కాలంలో రాజధాని నిర్మాణం నిలిపివేసి, పాడు పెట్టిందని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితులన్నింటి అధిగమించి గతంలో మనం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాజధాని నిర్మాణం జరగాలన్నారు. మన ప్రభుత్వ హయంలో రాజధాని సాకారమవుతుందని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు సచివాలయంలోని తన చాం బర్ లో మంగళవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఇరిగేషన్, పోలవరం పర్యటనంశాలను ఆయన అధికారులతో చర్చించారు. ఈ క్రమంలో అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఆయన అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం దురాన్యాయంగా వ్యవహరించిందన్నారు. రాజధాని ఉనికి లేకుండా చేసిందన్నారు. ఇప్పుడు అధికార బాధ్యతలు మనం చేపట్టిన క్రమంలో రాజధాని నిర్మించుకునే విషయంలో ఒక స్పష్టతతో ముందుకు వెళ్ళాలన్నారు. రెండున్నర నుంచి మూడేళ్ళలో రాజధాని నిర్మాణం మనం పూర్తి చేసుకోవాలన్నారు. రాజధాని పునర్నిర్మాణంగదా మనకు ఒక పెద్దసవాలు లాంటిది. ప్రజాబలంతో మనం రాజధాని నిర్మించుకోవాలన్నారు. ఈ అయిదేళ్ళలో వ్యూహాత్మకంగా, వడి.వడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించాలి. భవిష్యత్తులో మరొకరు జగన్‌లా విధ్వంస ఆలోచనలకు తావివ్వకుండా అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతున్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవేరుస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కంధాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65వాతం మేరకు పూర్తయ్యాయి, ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. గతంలో మనం చేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్డుల అధికారుల, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్ళ నీటిలో నానుతున్నాయి. ఈ నిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి. ఈ అయిదేళ్ళలో వీటిని పూర్తయేలా చూడాలన్నారు. ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలైజేషన్ అడ్వాన్సులు, గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్ళీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. పెండింగ్ భూ సేకరణ, ఈ ప్రాంతంలో రైతులకు కేటాయించిన ప్లాట్లు వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. అనంతరం భూములను సీఆర్డీఏకు తిరిగి దఖలయ్యే విషయంలోను చొరవ తీసుకోవాలన్నారు. ఏపీ సీఆర్డీఏ చట్టం, పునర్విభజన చట్టం, అమరావతి బృహత్ ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నోటిఫై చేసేందుకు తీసుకోవాల్సిన న్యాయపరమైన చర్యలు ప్రారంభించాలన్నారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వాటిని అన్ని వసతులతో అభివృద్ధి చేయాలన్నారు. దీని వల్ల రాజధానిలో నివాసయోగత్య స్థాయి పెరుగుతుందన్నారు. మంత్రివర్గ ఉపసంఘం ఆధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. సమగ్ర నివేదిక తరువాత కర్తవ్యం, తీసుకోవాల్సిన నిర్ణమాలు ఇతరంశాలపై దృష్టి పెట్టాలన్నారు. తొలి దశ అమరావతి >>2





## 21, 22న అసెంబ్లీ సమావేశాలు

### తేదీలో స్వల్ప మార్పు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహణ తేదీని రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ మార్చింది. ముందుగా ప్రకటించినట్లు కాక సమావేశాలు షెడ్యూల్ మారినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 21 నుంచి రెండు రోజుల పాటు ఈ సమావేశాలు మారాయి. టీడీపీ, జెఎస్పీ, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. గతంలో ఈ సమావేశాలు 19న జరుగుతాయన్నారు. తరువాత గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ బక్రీద్ సందర్భంగా శెలవుపై మూడు రోజులు తమ స్వరాష్ట్రం కర్ణాటక వెళ్ళిన నేపథ్యంలో ఈనెల 24నుంచి సమావేశాలు నిర్వహించాలని భావించి అధికారికంగా ప్రకటించారు. అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ అందుబాటులోకి రానుండటంతో మూడు రోజులు ముందుగా ఈ నెల 21 నుంచి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం >>2

## డిప్యూటీ సిఎం హోదాలో సచివాలయానికి పవన్

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా హక్కుల పరిరక్షణతో పాటు, వారి ఆలోచనలు, ఆకాంక్షలను నేరవేర్చే దిశలో ప్రభుత్వ పాలన ఉంటుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. నిరంతరం తాను ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అమరావతి రైతుల త్యాగాల ఫలితంగా అరాచక పాలన అంతమొందినట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కోసం విజయవాడ క్యాంపు కార్యాలయం సిద్దమవు తుంది. మంగళవారం ఉదయం ఆయన విజయవాడ నగరానికి చేరుకున్నారు. ఆయనకు నగరంలోని జలవనరుల శాఖా అతిథిగృహం వద్దకు ఆయన రాగానే ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. సాయుధ పోలీసు దళాలు ఆయనకు గౌరవ వందనం చేసాయి. అనంతరం ఆయన తనకు నిర్దేశించిన క్యాంపు కార్యాలయాన్ని ఆర్డ్‌డైరెక్టర్ ఆనంద్ సాయితో కలిసి పరిశీలించారు. ఈ భవనం పై అంతస్తులో పవన్ నివాసాన్ని కేటాయించారు. కింది అంతస్తులో ఆయన కార్యాలయం ఉంటుంది. పక్కనే సమావేశ మందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ కల్యాణ్ అంగీకరించారు. అయితే భవనంలో ఆర్డ్‌డైరెక్టర్ ఆనంద్ సాయి సలహాలను అనుసరించి పవన్ అధికారులకు కొన్ని మార్పులు సూచించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నగరానికి మధ్యలో తన క్యాంపు కార్యాలయం ఉం >>2



మంగళవారం పవన్‌ను సచివాలయంలోకి ఆహ్వానిస్తున్న సిఎం చంద్రబాబు

### ఎదురేగి స్వాగతం పలికిన సిఎం చంద్రబాబు, ఉద్యోగులు

### దారిపొడవునా పూలవర్షంతో నీరాజనం

### నేడు పదవీ బాధ్యతలు స్వీకరించనున్న పవన్

### విజయవాడలో డి.సిఎం క్యాంపు కార్యాలయం

## కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ..

### మీ వెంట నేనున్నానంటూ 'ప్రజాదర్బార్' లో లోకేష్ భరోసా

**మంగళగిరి,జూన్ 18,ప్రభాతవార్త :** మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల్లో ప్రజలకు స్వాంతన కలిగిస్తుంది. ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకొని యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సిఎం నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది, గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డును బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే, అయితే చంద్రబాబు నాయుడు నివాసం వద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షల్లేవు, వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచే చ్చినప్పటికీ ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకొని వారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు. మంగళ >>2



మంగళవారం ప్రజాదర్బార్ పెన్షన్ మంజూరు చేయాలని మంత్రి లోకేష్ కోరుతున్న వ్యక్తి





## అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్

### అమరావతి రైతుల పక్షాన వాదించిన న్యాయవాది

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. దమ్మాలపాటి శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన వారు. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోను దమ్మాలపాటి శ్రీనివాస్ ఏజీగా వ్యవహరించారు. గత ప్రభుత్వ హయంలో ఆయన అమరావతి రింగ్‌రోడ్డు ఇతరం అభియోగాలు తెలుగుదేశంపార్టీ నేత చంద్రబాబుపై వచ్చిన సందర్భంలో ఆయన కీలక న్యాయవాదుల్లో ఒకరిగా నిలిచారు. అమరావతి రాజధాని వ్యవహారంలో న్యాయస్థానంలో ఆయన రైతుల పక్షాన నిలిచారు. గత ప్రభుత్వంహయంలో దమ్మాలపాటిపైన ,ఆయన కుటుంబ సభ్యులపైన పలు కేసులు నమోదు చేసారు. వాటిని సైతం ఆయన వాదించుకున్నారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో బెయిల్ పిటిషన్లపై సుప్రీం >>2

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు

### 3 రోజుల్లోనే అమలైన మంత్రి లోకేష్ హామీ

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర పరిపాలన కేంద్ర సచివాయలంలో అడుగు పెట్టలేదు.. అయినా తాను చేపట్టిన విద్యాశాఖలో శరవేగంగా యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఈనెల 15వ తేదీన ఉండవల్లి నివాసంలో ఉన్నత విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిద్యాసంస్థల్లో ఇంటర్మీ డియట్ విద్యనభ్యసించే విద్యార్థులకు వైఎస్సార్సీ ప్రభుత్వం పాఠ్యపుస్తకాల లేకుండా పేద విద్యార్థులు ఎలా చదువుతారని ఆ సమావేశంలోనే అధికారులను ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తక్షణమే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌తోపాటు బ్యాక్ ప్యాక్ అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. జూలై 15 నాటికి పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తిచేయాలని లోకేష్ ఆదేశించారు. దీంతో అధికారులు ఆగమేఘాలపై మంగళవారం జీవో ఎంఎస్ నెం 28ని విడుదల చేశారు. త్వరలోనే పుస్తకాలు పంపిణీ కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు. సాంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా లోకేష్ తీసుకుంటున్న >>2

## సంక్షేమ పథకాలకు

### జగనన్న, వైఎస్సార్ పేర్లు తొలగింపు

**విజయువాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలు సంక్షేమ పథకాల పేర్లను మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగనన్న, వైఎస్సా ఆర్ పేరుతో ఉన్న పలు పథకాల పేర్లను తొలిగించింది. గత ప్రభు త్వం అప్పట్లో చంద్రన్న, ఎన్టీఆర్‌ల పేర్లు ఉన్న పథకాల పేర్లు మార్చింది. తాజా ప్రభుత్వం అంతే చేసింది. టీడీపీహయంలో ఉన్న పేర్లనే మళ్ళీ తీసుకొస్తూ సాంఘికసంక్షేమశాఖజీవో విడుదల చేసింది. ఆమేరకు వెబ్‌సైట్స్, ఇతర చోట్ల >>2

## ఇవిఎంలు వద్దు బ్యాలట్లే మేలు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిది:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత మరోసారి ఈవీఎంలపై రకరకాల ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యంమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈవీఎంల వాడకంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల ట్యాంపరింగ్, హ్యాకింగ్ ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈవీఎంల విషయంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన మాజీ సీఎం..న్యాయం కేవలం జరిగినట్లు కనిపించడం కాదు నిజంగా జరగాలి. అలాగే ప్రజాస్వామ్యం అనేది బలంగా ఉండటమే కాకుండా నిస్సందేహంగా ప్రబలంగా ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల పద్ధతుల్లో దాదాపు అభివృద్ధి చెందిన ప్రతీ ప్రజాస్వామ్య దేశంలోనూ పేపర్ బ్యాలెట్లే వాడుతున్నారు. ఈవీఎంలను ఉపయోగించడం లేదు. ఈవీఎంల బదులు పోస్టల్ బ్యాలెట్లను ఉపయోగించాలి.. మన ప్రజాస్వామ్యం నిజమైన స్ఫూర్తిని నిలబెట్టుకోవడంలో మనం కూడా అదే దిశగా పయనించాలి."అంటూ ఎక్స్ (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు వైఎస్ జగన్. కాగా, గత ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాల్లో విజయకేతనం ఎగరవేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో చతికిలపడిపోయింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టించగా వైనాట్ 175 అంటూ ఎన్నికల్లో వెళ్లిన వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితం అయిన విషయం విదితమే. అయితే, సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రంలో బీజేపీకి సీట్లు దక్కినా..ఎన్డీఏ కూటమి అధికారం లోకిరాగా..ఈవీఎంలపై విపక్షాలనుంచి ఆరో పణలువస్తూనే ఉన్నాయి. ఈ తరుణంలో వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారా యి. వీటికి టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఖండన ఇచ్చారు.

**జగన్ పులివెందుల పర్యటన వాయిదా**

పులివెందులకు ఈనెల 19న పులివెందుల పర్యటనకు వెళ్ళాలని మాజీ >>2



## అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు!

### టిడిపి అధిష్ఠానం నిర్ణయం

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభ సమావేశాలు ఈ నెల 21న ప్రారంభం కానున్నాయి. ఇవి రెండురోజులపాటు జరిగే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సభ్యుల ప్రమాణ స్వీకారం, సభాపతి, ఉపసభాపతి ఎన్నిక జరుగుతుంది. సభాపతిగా ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడికి అవకాశం ఇవ్వాలని తెదేపా అధిష్ఠానం నిర్ణయించింది. ఉపసభాపతి, చీఫ్‌విప్‌పై స్పష్టతరాలేదు. ఎన్నికైన వారిలో సీనియారిటీపరంగా అయ్యన్న పాత్రుడు ముందుంటారు. ఆయన సభాపతిగా ఎన్నికవుతున్న నేపథ్యంలో మరోసీనియర్ సభ్యుడైన బుచ్చయ్య చౌదరి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలకు ముందు ఈ నెల 22న సచివాల యంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించను న్నారు. అయ్యన్న పాత్రుడు టీడీపీకి అత్యంత విశ్వాసపాత్రుడు, ఆయన ఈ పర్యాయం మంత్రి పదవిని ఆశించారు. అయితే స్పీకరు అవకాశం ఆయనకు దక్కింది.



మంగళవారం సచివాలయానికి బయలుదేరిన పవన్‌కు దారిపొడవునా స్వాగతం పలుకుతున్న ప్రజలు

# డిప్యూటీ సీఎం హోదాలో సచివాలయానికి పవన్

>>డటం సంతోషంగా ఉందన్నారు. ఎప్పటికప్పుడు కార్యాలయంలో ప్రజల అభ్యర్ధనలను స్వీకరిస్తారన్నారు. వాటి పరిష్కారం వేగవంతంగా జరుగుతుందన్నారు. అక్కడి నుంచి పవన్ జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కీలక నేతలు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ మనం ప్రభుత్వ కక్షసాదింపులకు పోదు., ప్రతి కార్యకర్త సమన్వయంతో ఉండాలన్నారు. ప్రజా ధనం దుర్వినియోగం చేసిన వారికి, తప్పులు చేసిన వారికి చట్టపరంగా ప్రతికూలత ఉంటుందన్నారు. తాము అధికారంలో ఉన్న కాబట్టి అహంకారానికి పోనవసరంలేదు. అంకిత భావంతో ప్రజా సేవ చేద్దామన్నారు. అనంతరం సచివాలయానికి చేరుకుని అక్కడ తనకు కేటాయించిన 212 నెంబరు పేషీని ఆయన పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన ఆయన ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు ఆయనకు సచివాలయానికి వస్తుండగా దారిపోడువున అమరావతి రైతులు ఆయన స్వాగతం పలికారు. సీడ్ యాక్సెస్ రోడ్డు వద్దకు చేరుకోగానే ఆయన రైతుల అపూర్వ స్వాగతం లభించింది. వెంటపాలెం నుంచి మందడం వరకు దారిపోడువునా పూల చల్లుతూ నీరాజనాలు పలికారు. రాజధాని రైతులు, ప్రజలు, అభిమానులకు అభివాదం చేస్తూ జనసేనాని ముందుకు సాగారు. గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగాను పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అమరావతి రైతులు మొక్కవోని దీక్షతో చేసిన పోరాటం ఫలితంగా దుష్టపాలన అంతమైందన్నారు. ఈ సుదీర్ఘపోరాటం మరువలేనిది, చరిత్ర పుటల్లో చిరస్దాయిగా నిలిచేదన్నారు. సచివాలయంలో తన చాంబర్‌లో బిజిగా ఉన్న సీఎం చంద్రబాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలుసుకుని అభినందించారు. సీఎంగా మీ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రజా పరిపాలనా రంగంలో సీఎం చంద్రబాబే తనకు ఆదర్శమని తెలిపారు. దాదాపు అరగంటకు పైగానే పవన్ చంద్రబాబుతో బేటీ అయ్యారు. ఆయనతో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పవన్ కల్యాణ్‌కు భద్రత పెంపు**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు భద్రత పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. పవన్ కల్యాణ్‌కు వై ప్లస్ సెక్యూరిటీ కేటాయించారు. ఆయనకు వై ప్లస్ సెక్యూరిటీతో పాటు ఎస్కార్ట్, బుల్లెట్ ప్రూఫ్ కారును కేటాయించింది సర్కార్. కాగా, ఈ రోజు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న పవన్ కల్యాణ్ ఆ తర్వాత తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అధికారులతో కలిసి క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు జనసేనాని.. మరోవైపు ఈ రోజు ఏపీ సచివాలయానికి వెళ్లనునానరు పవన్ అక్కడ తనకు కేటాయించిన ఛాంబర్‌ను పరిశీలించనున్నారు. కాగా, రేపు డిప్యూటీ సీఎంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించనున్న విషయం విదితమే. బుధవారం రోజు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు పవన్ కల్యాణ్. ఇక, విజయవాడలో తన క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన తర్వాత మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లనున్నారు పవన్ కల్యాణ్ ఆ తర్వాత మధ్యాహ్నం సెకండ్ బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించేందుకు సచివాలయానికి చేరుకుంటారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా తొలసారి సచివాలయంలో అడుగుపెట్టబోతున్నారు. ఈ తరుణంలో ఆయన భద్రతకు భరోసానిస్తూ, ముందస్తు చర్యగా ఆయనకు భద్రత పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లు

>> 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు యేటా మూడు విడతల్లో రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది. దశాశ్వమేథా ఘాట్ లో నిర్వహించే గంగాహారతికి మోడీ హాజరవుతారు. ఆ తర్వాత కాశీ విశ్వనాథుడి ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ప్రధాని రాత్రికి ఢిల్లీకి బయలుదేరతారు. మరోవైపు వారణాసి ఎంపిగా నరేంద్ర మోడీ వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. ప్రధానిగా మూడోసారి బాధ్య తలు స్వీకరించారు.

ఈ నేపథ్యంలో ఆయనను స్వాగతించేం దుకు బిజెపి కేడర్ భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిం ది. ప్రధాని పర్యటన నేపథ్యం లో వారణాసిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.



మంగళవారం వ్యవసాయంలో రాణించిన మహిళలకు ప్రోత్సాహకాల కింద పలువురికి 'లఖ్ పతి దీదీ'లకు డాక్టర్ కేంద్ర ప్రభుత్వం గుర్తింపు సర్టిఫికెట్లను అందజేస్తున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

# వ్యవసాయాభివృద్ధిలో మోడీ ప్రభుత్వ పాత్ర అద్భుతం

## కిసాన్ యోజన 17వ విడత నిధుల పంపిణీలో కేంద్ర మంత్రి 'పెమ్మసాని'

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు చేయటంలో, వ్యవసాయాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దటంలో ప్రధాని మోడీ, వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రధాన భూమిక పోషిస్తున్నారని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ చేతులమీదుగా పిఎం కిసాన్ యోజన 17వ విడత నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ కార్యక్రమానికి అనుసంధానంగా సంబంధిత కేంద్ర మంత్రుల చేతలు మీదుగా ఈ పంపిణీ కార్యక్రమాలు పలు ప్రాంతాల్లో మంగళవారం జరిగాయి. అందులో భాగంగా లక్నోలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న కిసాన్ యోజన నిధులను ఆయన తన చేతులమీదుగా జారీ చేవారు. ఈసందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. దేశ ప్రజల కలలను నిజం చేయటంలో మోడీ ప్రభుత్వం ఎపుడూ ముందు ఉంటుందని అన్నారు. మోడీ చేతులమీదుగా విడుదలైన కిసాన్ యోజన పథకానికి చెందిన ప్రస్తుత విడతలోని రూ.20వేల కోట్లు దేశంలోని 9 కోట్ల 26 లక్షల మంది రైతులకు, వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. భారత రైతుల అభివృద్ధి లక్ష్యంగా గత పదేళ్ల నుంచి బడ్జెట్‌లో ఐదు రెట్లు కేటాయింపులకు భారత ప్రభుత్వం పెంచిందన్నారు.

అనంతరం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో రాణించి మహిళలకు ప్రోత్సాహకాల కింద పలువురు లఖ్ పతి దీదీలకు డాక్టర్ పెమ్మసాని కేంద్ర ప్రభుత్వం గుర్తింపు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులతోపాటు సంబంధిత శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.



మంగళవారం భారీ వర్షాలకు జలమయమైన కడప ప్రాంతం

## సంక్షేమ పథకాలకు జగనన్న, వైఎస్సార్ పేర్లు తొలగింపు

>> మార్పు చేయాలని ఆదేశించింది. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెప ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌గాను, జగనన్న విదేశీ దీవెన పేరును అంబేద్కర్ ఓవర్సీసన విద్యానిధి, వైఎస్సార్ కల్యాణమస్తు కార్యక్రమాన్ని చంద్రన్న పెళ్ళికానుక, వైఎస్సార్ విద్యోన్నతిని ఎన్టీఆర్ విద్యోన్నతి, జగన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సహకంను ఇన్సెంటీవ్స్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌గా అమలులో పిలవబడతాయి.

# ఇవిఎంలు వద్దు బ్యాలట్లే మేలు

>> ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించుకున్నారు. ఈ పర్యటన ముగించుకుని తిరిగి 20న తాడేపల్లి రావాలని తొలుత భావించారు. ఇప్పుడు వాఇదా వేసుకున్నారు. ఈ నెల 24న జరుగాల్సిన అసెంబ్లీ సమావేశాలు ఈ నెల21కి ముందుకు జరిగాయి. దాంతో ఆయన పులివెందుల పర్యటన అసెంబ్లీ సమావేశాల తరువాత వెళ్ళేందుకు నిర్ణయించుకున్నారు. జగన్ ఈ నెల19న కీలకనేతలు, ప్రజాప్రతినిధుల కార్యకర్తలతో సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల20 వైఎస్సార్ కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు, ఎంఎల్సీలతో సమావేశం అవుతారు. ఈ సమావేశంలో ఆయన అసెంబ్లీలో వైకాంగ్రెస్ పక్షనేతగా ఎన్నిక అయ్యే అవకాశం ఉంది. ప్రత్యేక లెజిస్లేచివ్ చట్టాలను అనుసరించి శాసనసభలో వైఎస్ జగన్‌కు విపక్షనేత ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు

>> వేగవంతమైన నిర్ణయాలపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మంగళగిరి ప్రజల కోసం తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గత నాలుగు రోజులుగా ఉండవల్లి నివాసంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్న సంగతి విదితమే.

## అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్

>> కోర్టు న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా వంటివారు కీలకంగా వ్యవహరించినప్పటికి ఈ కేసులపై టీడీపీ పోరాట నేపథ్యంలో దమ్మలపాటి శ్రీనివాస్‌ది కీలక పాత్ర. తాజాగా తెలుగుదేశం, బిజెపి, జెఎస్పీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ ప్రభుత్వం తిరిగి ఆయనను అడ్వొకేట్ జనరల్‌గా నియమించింది. ఆ మేరకు సీఎంవ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ఉత్తర్వులు జారీ చేసారు.

# 21, 22న అసెంబ్లీ సమావేశాలు

>>ప్రకటించింది. సమావేశాల తొలి రోజున గోరంట్ల బుచ్చయ్యను ప్రోటెర్మ్ స్పీకరుగా ఎన్నుకుంటారు. తరువాత శాసనసభ సభ్యులతో ప్రమాణ స్వీకారం జరుగుతుంది. స్పీకరుగా టీడీపీ నుంచి అయ్యన్న పాత్రుడుని ఎన్నుకుంటారు. ఈ మేరకు ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. జనసేన నుంచి డిప్యూటీ స్పీకరుగా డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌ల ఎన్నిక ఖాయమంటున్నారు. అయితే ఈ విషయంలో తాజా సమాచారాన్ని అనుసరించి కూటమిలో స్పష్టత లేదంటున్నారు. డిప్యూటీ స్పీకరు విషయంలో పవన్ రేపు కీలక ప్రకటన చేయవచ్చునంటున్నారు. కూటమిలో తాజా పరిణామాల రీత్యా డిప్యూటీ స్పీకరు పదవిని బిజెపికి కేటాయించే అవకాశం ఉందంటున్నారు. శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విషయంలోను స్పష్టత రావాల్సి ఉంది.

## అమరావతికి మాస్టర్‌ప్లాన్

>> నిర్మాణాన్ని ప్రజలకు అంకితం ఇవ్వాల్సి ఉంది. ఎక్కడా రాజీ లేకుండా రాజధాని నిర్మాణ పనుల్లో నిమగ్నం కావాలన్నారు. వీలైనంత ఎక్కువగా రాజధాని నిర్మాణం సమీక్షలు నిర్వహించాలి. సత్వర కార్యచరణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి ఉ.7.28,
విశాఖ సా.5.22,
వర్జ్యం రా.9.31-11.10,
దు.ఉ.11.51-12.44,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. శ్రమ ఫలిస్తుంది. సన్నిహితుల నుండి ముఖ్యవిషయాలను గ్రహిస్తారు.

**వృషభం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందుతాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన, సమాచారం ఆందోళన కలిగిస్తుంది.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఏ పని చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. శ్రమ మీద ఫలితం వేరొక్కరిది.

**కుంభం:** వివాహాది శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మీనం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆంధ్రప్రదేశ్‌లో గనుల శాఖ పర్మిట్ల జారీ నిలిపివేత

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గనుల శాఖకు చెందిన ఆన్‌లైన్ పర్మిట్ల జారీ ప్రక్రియను నిలిపివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇప్పటికే ఇందుకు సంబంధించిన సర్వర్‌ను డౌన్ చేశారు. లీజుదారులు పర్మిట్ల కోసం ఆన్‌లైన్‌లో ఎంత ప్రయత్నించినా వెబ్‌సైట్ పని చేయలేదు. దీంతో అధికారులను సంప్రదించగా, సాంకేతిక సమస్య ఉందని బయటకు చెబుతున్నారు. కానీ, తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు పర్మిట్లు జారీ చేయకూడదని ఆదేశాలొచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచి ఉమ్మడి చిత్తూరు, కడప, అనంతపురం, గుంటూరు, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో సీనరేజ్ వసూళ్ల గుత్తేదారులు ఆఫ్‌లైన్‌లో చేతిరాతతో కూడిన పర్మిట్ల జారీని నిలిపివేశారు. మిగిలిన జిల్లాల్లో మాత్రం గనుల శాఖ ద్వారా ఆన్‌లైన్ పర్మిట్లు జారీ అవుతూ వచ్చాయి. కొన్నిచోట్ల పర్మిట్లు ఇచ్చి, మరికొన్ని చోట్ల ఇవ్వకపోవడంతో గందరగోళం నెలకొంది. దీంతో మొత్తంగా అన్ని జిల్లాల్లో ఆపేయాలని ఆదేశించారు. మరోవైపు గనుల శాఖ మంత్రిగా కొల్లు రవీంద్ర బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. గనుల శాఖ కార్యదర్శి సంచాలకునిగా ప్రస్తుతం యువరాజ్ పూర్తి అదనపు బాధ్యతలు చూస్తున్నారు. ఆయనే కొనసాగుతారా..ఆ స్థానంలో మరొక ఐఏఎస్ అధికారి వస్తారా..అనేది రెండు, మూడు రోజుల్లో తేలనుంది. ఆ తర్వాత మంత్రి, కార్యదర్శి కలిసి గనుల శాఖపై సమీక్ష చేసి, గత అయిదేళ్లలో జరిగిందేమిటి ఇకపై ఎటువంటి విధానం అమలు చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అప్పటి వరకు గనుల శాఖ సంచాలకుని కార్యాలయం, ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) కార్యాలయం తెరుచుకోవని చెబుతున్నారు.

## రెండు ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఇసి షెడ్యూల్ విడుదల

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా శాసనమండలి స్దానాల ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లు దాఖలకు జూలై2 తుది గడువుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. నామినేషన్ల ఉపసంహరణకు జూలై5 వరకు గడువు ఉంది. జూలై12న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. సార్వత్రిక ఎన్నికల ముందు వైకాంగ్రెస్ పార్టీకి చెందిన సి.రామచంద్రయ్య, షేక్ ఇక్బాల్‌లు టీడీపీలో చేరారు. దీనిపై వైకాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు మేరకు. వారిద్దరిపై శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు అనర్హత వేటు వేసారు. దాంతో ఈ రెండు స్దానాలకు ఉప ఎన్నిక జరుగనున్నది. ఈ రెండు ఎంఎల్‌సీలు అధికార కూటమి పార్టీ అభ్యర్దులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. శాసనసభలో అధికార కూటమి పార్టీలకు 164 అసెంబ్లీ సీట్లు ఉంటే, ప్రత్యర్ధి పక్షం వైకాంగ్రెస్ పార్టీకి 11 సీట్లు మాత్రమే ఉన్నాయి.

## పాస్‌పుస్తకాలు,ధృవీకరణ పత్రాలపై ఫొటోలు వేయవద్దు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో ద్రవీకరణ పత్రాల జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు సంబందించిన లోగోలు, సర్టిఫికెట్లు జారీ చేసు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. పాస్ పుస్తకాలు, ద్రువీకరణ పత్రాల్లో ఎలాంటి ఫోటోలు, రంగులు, రాజకీయ పార్టీ జెండాలు ఉండేందుకు వీల్లేదని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019-24 మధ్య పథకాల పేర్లు మార్చామని ఆ మేరకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించింది. గత ప్రభుత్వంలో పథకాలకు ఉన్న పేర్లు తక్షణం తొలిగించాలని సూచించింది. కొత్త పేర్లు ఖరారు చేసేంతవరకు సదరు పథకాల జనరల్ పేర్లను కొనసాగించాలని స్పష్టం చేసింది.

## ఏపీ పీఆర్సీ చైర్మన్ మన్మోహన్‌సింగ్ రాజీనామా

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల వేతనసవరణకు నియమించి 12వద పీఆర్సీ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్‌అధికారి మన్మోహన్‌సింగ్ తన పదవికి రాజీనామా చేసారు. ఉద్యోగులను కేటాయించకపోవడంతో ఆపదవి నుంచి తప్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కి మంగళవారం లేఖ రాసారు. 2023 జూలైలో తనను నియమించినప్పటికి కమీషన్ ఉద్యోగులు లేకపోవడంతో పని ప్రారంభించలేకపోయానని లేఖలో పేర్కొన్నారు. దీంతో పాటు మరి కొన్ని వ్యక్తిగత కారణాల రీత్యా చైర్మన్ పదవి నుంచి తనను రిలీవ్ చేయాలని మన్మోహన్‌సింగ్ కోరారు.

# కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ ..

>> గిరికి చెందిన 70యేళ్ల గుండూరు వెంకట సుబ్బమ్మ తనకు పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్యనగర్‌కు చెందిన బి.దుర్గాప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన చిల్లపల్లి వీరమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలగించిన ఒంటరి మహిళా పెన్షన్‌ను పునరుద్దరించాలని మంగళగిరి 12వ వార్డుకుచెందిన టి.జయమణి కోరారు. చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరి కొప్పురావు కాలనీకి చెందిన గంజి లత నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. మీ సేవ వ్యవస్థపై ఆధారపడిన వారికి తగిన‌న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో నిరసన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సీపిఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1600కేసులను రద్దుచేయాలని ఏపి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలసి విజ్ఞప్తిచేశారు. ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడంతోపాటు, 23శాతం వేతన సవరణ, 9నెలల జీతాల పెండింగ్ వంటి సమస్యలను పరిష్కరించాలని ఏపిఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బిటెక్ చదివిన తన కుమార్డుకి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.దుర్గామల్లేశ్వరీ కోరారు. ఆయా సమస్యలను విన్న నారా లోకేష్ ..సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## SINGAM KUIL GREEN TUESDAY

DrawDate on:18/06/24

**DAY - SINGAM SERIES Dr No:244**
1st Prize Rs.100000/- 899427
2nd Prize Rs.7000/- 71989
3rd Prize Rs.3500/-
07859 30171 39587 42913 67772
71812 77852 80220 83735 90247
4th Prize Rs.200/-
0027 0062 1459 2754 2803 3617 4462
7290 8131 9256
5th Prize Rs.100/-
0577 0714 1091 2430 3534 4110 7882
8705 9160 9661
6th Prize Rs.50/-
0011 1105 2863 4725 5627 7520 9071
0090 1152 2932 4752 5696 7553 9283
0167 1328 2946 4768 5810 7625 9435
0381 1398 2971 4781 5872 7695 9448
0422 1449 2983 4814 5974 7716 9466
0452 1557 3026 4817 6030 7766 9523
0591 1949 3215 4837 6047 7796 9639
0668 2087 3303 4845 6588 7886 9851
0709 2157 3527 4978 6615 8449 9921
0742 2258 3555 5138 7002 8452 9939
0792 2301 3748 5147 7082 8586
0797 2357 3776 5231 7218 8671
0836 2511 3890 5312 7230 8822
1056 2587 4058 5328 7249 8973
1086 2838 4397 5452 7343 9003

**DAY - KUIL SERIES Dr No:244**
1st Prize Rs.100000/- 943709
2nd Prize Rs.7000/- 51036
3rd Prize Rs.3500/-
03981 42546 61868 63361 68166
68302 69380 70609 72979 90827
4th Prize Rs.200/-
0046 3041 3291 4440 5140 6587 7687
8007 8597 8629
5th Prize Rs.100/-
1244 2778 3918 5365 5434 5502 5964
6557 8316 9628
6th Prize Rs.50/-
0029 1281 3015 5239 6767 7999 9192
0064 1328 3238 5255 6929 8024 9271
0067 1363 3301 5272 6972 8307 9323
0166 1509 3384 5398 7030 8366 9497
0219 1951 3515 5460 7099 8555 9573
0408 2074 3640 5573 7318 8686 9817
0424 2126 3811 5806 7407 8722 9896
0613 2134 3941 5924 7432 8876 9955
0688 2151 4036 6023 7470 8889 9964
0749 2247 4039 6146 7474 8891 9987
0770 2250 4049 6189 7544 8906
0795 2480 4346 6200 7660 9047
0818 2790 4418 6225 7772 9090
1019 2830 4576 6540 7800 9110
1086 3013 4967 6676 7893 9126

## ROSA DEAR SUPER TUESDAY

DrawDate on:18/06/24

**DAY - ROSA SERIES Dr No:244**
1st Prize Rs.100000/- 549342
2nd Prize Rs.7000/- 30859
3rd Prize Rs.3500/-
07028 21748 24339 41079 50054
75460 79037 86896 90610 96256
4th Prize Rs.200/-
0541 1112 1220 1597 2305 2789 3187
7961 8549 9754
5th Prize Rs.100/-
0524 0636 1532 2095 2490 2572 4041
5141 5296 6014
6th Prize Rs.50/-
0335 1425 2679 3755 6261 7642 9216
0345 1426 2711 3773 6547 7670 9264
0441 1433 2823 3856 6558 7700 9270
0452 1507 2857 3868 6581 7775 9469
0545 1565 2970 3877 6782 7790 9478
0612 1664 2994 4047 6956 7854 9763
0858 1736 2996 4225 6968 7885 9794
0895 1822 3111 4772 6975 7952 9813
0906 1858 3316 4960 7034 8018 9836
1127 1937 3325 5352 7214 8144 9855
1224 2092 3537 5823 7222 8347
1259 2243 3551 5931 7241 8740
1264 2418 3609 6140 7285 8795
1361 2453 3663 6220 7371 8797
1383 2538 3747 6233 7413 9199

**DAY - DEAR SERIES Dr No:244**
1st Prize Rs.100000/- 336203
2nd Prize Rs.7000/- 16566
3rd Prize Rs.3500/-
11179 13918 14087 21756 25701
26518 33742 34990 54038 84642
4th Prize Rs.200/-
1429 1557 2394 3687 4391 5507 6101
8565 9489 9771
5th Prize Rs.100/-
0782 0996 2851 3442 3910 4435 5928
6302 8494 8806
6th Prize Rs.50/-
0051 1602 2898 4822 6510 7677 9392
0118 1618 2899 5045 6546 8233 9588
0186 1691 2942 5625 6548 8421 9612
0287 1792 2950 5627 6631 8563 9630
0321 1885 2998 5708 6765 8572 9636
0372 1987 3129 5760 6791 8589 9767
0707 2041 3160 6027 6863 8593 9784
0803 2282 3372 6069 6922 8613 9913
0975 2351 3447 6186 7094 8621 9965
1167 2425 3622 6192 7192 8643 9980
1230 2482 3806 6292 7406 8815
1313 2579 3921 6294 7526 9167
1332 2606 3953 6297 7546 9255
1439 2747 4024 6416 7558 9281
1454 2869 4243 6436 7651 9372

## THANGAM VAIRAM CHANCE TUESDAY

DrawDate on:18/06/24

**DAY - THANGAM SERIES Dr No:244**
1st Prize Rs.100000/- 312514
2nd Prize Rs.7000/- 29513
3rd Prize Rs.3500/-
16580 26049 26675 55480 60396
61183 65811 83101 91187 97966
4th Prize Rs.200/-
0710 2428 2452 3230 6690 6866 7262
7660 8042 8197
5th Prize Rs.100/-
0377 1128 1287 1752 2177 6527 6709
7299 9212 9897
6th Prize Rs.50/-
0111 1460 2847 4451 5790 7454 9084
0207 1490 2966 4520 5897 7526 9219
0314 1580 3025 4888 5920 7726 9320
0336 1594 3493 4950 5971 7817 9470
0385 1615 3546 4955 6048 7941 9529
0400 1651 3613 4973 6131 8047 9638
0410 1662 3688 5065 6478 8584 9738
0500 1723 3733 5103 6487 8707 9778
0576 1819 3973 5250 6656 8764 9908
0784 1886 4029 5273 6680 8809 9987
0809 1902 4080 5400 6979 8849
0849 1932 4138 5453 7028 8899
0927 2319 4179 5536 7112 8956
1302 2517 4259 5562 7189 8976
1443 2814 4423 5596 7405 9003

**DAY - VAIRAM SERIES Dr No:103**
1st Prize Rs.50000/- 982678
2nd Prize Rs.7000/- 81431
3rd Prize Rs.3500/-
13301 23608 36757 43888 50928
54352 62737 71649 74203 97646
4th Prize Rs.200/-
0832 1026 1047 1596 2842 4667 5374
6870 7247 8786
5th Prize Rs.100/-
0066 1093 1619 1736 2258 4138 6846
7636 8860 9385
6th Prize Rs.50/-
0218 1244 3028 4317 5914 7375 8838
0286 1816 3132 4353 6032 7647 8880
0383 1964 3156 4367 6051 7679 9023
0388 2014 3250 4414 6148 7768 9263
0408 2061 3370 4426 6222 7797 9344
0410 2110 3391 4647 6410 7995 9525
0421 2130 3451 5165 6489 8126 9639
0517 2230 3565 5320 6829 8165 9640
0586 2239 3621 5477 6931 8247 9666
0601 2262 3730 5540 7035 8324 9979
0637 2661 3839 5611 7156 8345
0770 2778 3909 5686 7201 8685
0968 2889 3939 5765 7237 8734
0993 2897 4147 5805 7282 8787
1128 2948 4205 5866 7294 8831

## NALLANERAM MANI CHANCE TUESDAY

DrawDate on:18/06/24

**DAY - NALLANERAM SERIES Dr No:244**
1st Prize Rs.50000/- 974836
2nd Prize Rs.7000/- 00851
3rd Prize Rs.3500/-
03637 25039 42603 47534 76750
80212 92874 94168 97895 98152
4th Prize Rs.200/-
0026 2116 3099 3127 3799 5917 8844
9142 9431 9585
5th Prize Rs.100/-
0655 1267 3999 4425 4431 5813 6202
7528 7727 8482
6th Prize Rs.50/-
0091 0992 1985 3604 4862 7339 9371
0173 0999 2028 3628 4909 7390 9382
0211 1109 2064 3744 5273 7421 9389
0215 1284 2083 3953 5796 7614 9571
0301 1298 2175 4063 5860 7632 9612
0320 1405 2618 4133 5965 7826 9681
0433 1455 2789 4152 6030 7961 9683
0484 1511 2978 4224 6061 8055 9755
0513 1512 3284 4367 6142 8297 9777
0515 1526 3306 4418 6229 8678 9910
0616 1533 3348 4430 6276 8787
0732 1622 3561 4460 6575 8801
0821 1667 3566 4572 6621 8835
0828 1800 3574 4574 6857 9256
0896 1808 3577 4600 7150 9325

**DAY - MANI SERIES Dr No:103**
1st Prize Rs.50000/- 782168
2nd Prize Rs.7000/- 37128
3rd Prize Rs.3500/-
10306 11238 19586 44042 53974
58308 59304 85954 86195 95038
4th Prize Rs.200/-
0584 1405 2041 3093 5387 6290 7518
7745 8625 9210
5th Prize Rs.100/-
1214 3615 3925 4347 4358 4579 7119
7856 7879 9367
6th Prize Rs.50/-
0139 1638 3315 4352 5457 7065 9123
0249 1779 3468 4495 5506 7093 9159
0312 1928 3483 4660 5511 7152 9209
0547 2022 3612 4705 5652 7222 9236
0613 2023 3674 4713 5834 7635 9286
0752 2363 3792 4772 5935 7707 9432
0753 2389 3880 4819 6058 7942 9611
0850 2485 3926 4834 6180 7999 9786
0918 2750 3933 4907 6268 8223 9852
1049 2790 4078 4940 6512 8243 9912
1291 2908 4116 4961 6526 8249
1323 2925 4201 4966 6610 8342
1404 3028 4260 5090 6706 8385
1434 3045 4264 5093 6758 8500
1483 3262 4281 5174 6910 8674

## KUMARAN VISHNU MOON TUESDAY

DrawDate on:18/06/24

**DAY - KUMARAN SERIES Dr No:244**
1st Prize Rs.50000/- 745747
2nd Prize Rs.7000/- 26973
3rd Prize Rs.3500/-
16390 21100 23306 25237 27007
35370 35640 50940 53930 61963
4th Prize Rs.200/-
2589 3218 3815 4653 5233 5638 6310
6759 8721 8981
5th Prize Rs.100/-
0189 0229 1381 2465 3864 5679 7222
8069 8426 9331
6th Prize Rs.50/-
0010 1931 3411 4974 6061 7713 9114
0049 2023 3754 4982 6267 7874 9195
0200 2126 3847 4993 6472 8079 9379
0347 2237 3971 5011 6608 8120 9453
0399 2261 4120 5098 6709 8232 9587
0430 2328 4125 5142 6787 8248 9680
0601 2382 4129 5325 7160 8296 9800
0918 2451 4130 5407 7190 8372 9821
1225 2525 4178 5458 7251 8392 9875
1263 2741 4260 5709 7278 8431 9918
1458 2897 4278 5802 7365 8516
1509 2903 4349 5843 7474 8535
1696 3137 4580 5901 7491 8599
1811 3251 4615 5949 7605 8614
1880 3285 4735 5979 7636 9098

**DAY - VISHNU SERIES Dr No:244**
1st Prize Rs.50000/- 236691
2nd Prize Rs.7000/- 53540
3rd Prize Rs.3500/-
02084 07388 22966 35695 46620
65083 65908 84399 84563 96800
4th Prize Rs.200/-
1068 2353 2800 3118 3178 3425 3866
4059 7405 9093
5th Prize Rs.100/-
0810 1827 2483 4368 4680 5321 6506
8316 8763 9062
6th Prize Rs.50/-
0036 1541 2824 4405 6244 7731 9526
0185 1548 2859 4485 6352 7961 9637
0187 1602 2868 4502 6403 8027 9682
0270 1696 3022 4691 6418 8134 9708
0276 1786 3032 4798 6428 8321 9713
0500 1813 3169 4882 6755 8341 9720
0570 1881 3174 5198 6777 8642 9813
0641 2000 3312 5352 6921 8727 9826
0879 2091 3350 5468 7299 8918 9876
1024 2119 3395 5474 7327 8921 9978
1122 2230 3666 5534 7443 9091
1184 2272 3670 5566 7523 9251
1201 2587 4111 5701 7542 9359
1249 2674 4158 5873 7550 9502
1540 2714 4364 6146 7722 9524

## SWARNALAXMI LION CORAL TUESDAY

DrawDate on:18/06/24

**SWARNALAXMI SERIES Dr No:244**
1st Prize Rs.50000/- 672324
2nd Prize Rs.7000/- 94542
3rd Prize Rs.3500/-
15860 26529 37663 48522 59120
61359 61841 72733 83339 94109
4th Prize Rs.200/-
0925 1767 2907 3818 4158 6134 6742
7451 7672 8911
5th Prize Rs.100/-
0547 0563 1326 3146 4548 6979 7940
8281 8936 9763
6th Prize Rs.50/-
0077 1631 3562 5147 6468 7371 8823
0136 1684 3643 5181 6489 7413 9095
0155 1910 3655 5399 6566 7426 9135
0279 2070 3661 5616 6692 7646 9227
0316 2076 3965 5665 6865 7895 9276
0562 2108 4046 5738 6966 7954 9342
0700 2120 4077 5741 6978 8036 9451
0718 2167 4083 5801 7008 8079 9513
0884 2248 4129 5825 7015 8234 9586
1074 2477 4377 5854 7175 8253 9591
1246 2599 4445 5919 7225 8388
1427 2683 4489 6110 7229 8419
1495 2796 4602 6239 7294 8461
1558 3330 4841 6350 7304 8621
1561 3447 5091 6443 7329 8781

**DAY - LION SERIES Dr No:103**
1st Prize Rs.50000/- 836121
2nd Prize Rs.7000/- 47487
3rd Prize Rs.3500/-
14343 25715 36645 47813 58259
69721 71576 82247 82467 93906
4th Prize Rs.200/-
3582 3947 4729 5058 5863 6296 6578
7341 9546 9907
5th Prize Rs.100/-
1849 3206 4237 4271 4378 6297 6770
7277 8396 9599
6th Prize Rs.50/-
0091 1217 2670 4644 6149 7146 8953
0131 1281 2904 4712 6179 7320 8985
0137 1354 3077 4745 6266 7357 9021
0171 1638 3180 4863 6389 7430 9089
0222 1695 3369 5082 6399 7588 9174
0277 1699 3662 5261 6416 7694 9355
0348 1732 3683 5306 6461 7754 9424
0553 1858 3913 5461 6549 8059 9444
0616 1971 3964 5582 6575 8335 9523
0733 1997 4078 5700 6671 8375 9753
0920 2131 4209 5708 6718 8423
1012 2351 4221 5808 6922 8562
1063 2421 4225 5910 6955 8564
1144 2600 4292 5930 6990 8776
1171 2658 4508 6140 7088 8881



## డా॥సుద్దాల అశోక్ తేజకు ఎక్స్‌రే శ్రీశ్రీ జాతీయ స్థాయి పురస్కారం

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ గేయరచయిత డా॥సుద్దాల అశోక్ తేజకు ఎక్స్‌రే శ్రీశ్రీ జాతీయ స్థాయి పురస్కారం లభించింది.ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో మహాకవి శ్రీశ్రీ 41వ వర్ధంతి సందర్భంగా సినీ గేయ కవి డా॥ సుద్దాల అశోక్ తేజ కు ఎక్స్‌రే-శ్రీశ్రీ అవార్డు బహుకరణ కార్యక్రమం హనుమంతరాయగ్రంథాలయం లో జరిగింది. ఈ సభకు కొల్లూరి అధ్యక్షత వహించారు. ఈ వివరాలను స్థానిక ఇందిరా నిలయంలో ఎక్స్‌రే సంస్థ ప్రతినిధులు మీడియాకు వివరించారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ దీన, హీన జనుల బాధలను శ్రీశ్రీ తన కవిత్వంలో చూపారన్నారు. శ్రీశ్రీ సాహిత్యంలేని చల్లని వెన్నెల, అగ్నిధార సుద్దాల అశోక్ సాహిత్యంలో చూస్తామన్నారు. నేను సైతం పాటు ద్వారా జాతీయ పురస్కారం అందుకోవడం గర్వకారణం అన్నారు. ఈ సభలో నేను సైతం పుస్తకాన్ని ప్రముఖ మానసిక వైద్యులు ఇండ్ల రామసుబ్బారెడ్డి ఆవిష్కరించారు. సభలో సుద్దాల అశోక్ తేజను ఎక్స్‌రే- శ్రీశ్రీ అవార్డుతో డా॥యక్కటి సుధాకర్ బాబు, విజయ దుర్గాపావని సత్కరించారు.

# జగన్ రాజీనామా చేసి పులివెందుల ఉప ఎన్నికల్లో పోటీచేయాలి

**- ఇవిఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ ఎన్నిక జరపాలని ఇసిని కోరదాం**

**- జగన్ వ్యాఖ్యలపై టిడిపి నేత బుద్దా వెంకన్న స్పందన**



**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఈవిఎంల వాడకంపై మాజీసిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంగళవారం టిడిపి సీనియర్ నేత బుద్దా వెంకన్న స్పందించారు. 'గత ఎన్నికల్లో వైఎస్సార్సీకి 151 సీట్లు వచ్చినపుడు అది మీ విజయమా? మాకు 164 సీట్లు వస్తే ఈవిఎంల గురించి మాట్లాడతారా? అని నిలదీశారు. పులివెందులలో రాజీనామా చేసి జగన్ మోహన్‌రెడ్డి ఉప ఎన్నికకు సిద్ధం కావాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ విధానంలో ఉప ఎన్నికల నిర్వహించాలని అందరం కలిసి ఈసీని కోరదామని అన్నారు. జగన్‌కు మొన్న వచ్చిన మెజారిటీ అయినా వస్తుందో? రాదో? చూద్దామని బుద్దా వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా జగన్ చిలకజోస్యం ఆపాలి.. అని అన్నారు.

# కిలోమీటర్లు విస్తరించిన క్యూలైన్లపై అధ్యయనం

**- పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఎఇఒ నియామకం - తిరుమలలో అధికారులతో ఇఒ శ్యామలరావు**



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమలకొండపై కిలోమీటర్లు దూరం విస్తరించిన క్యూలైన్లను ఏమేరకు తగ్గించవచ్చనే అంశంపై నిశితంగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు అధ్యయనం చేయనున్నారు. ఈ అదనపు క్యూలైన్ల వల్ల సామాన్యభక్తులు అసౌకర్యమేగాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన తొలిరోజే కను గొన్నారు. భక్తుల కష్టాలను "వార్త" దినపత్రిక మంగళ వారం "తిరుమ లేశుడు ఎంతెంత దూరం" స్వామి ని చేరుకునే సులభ మార్గం ఏమైంది'అనే శీర్షిక తో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై తిరుమలలోనే ఉంటున్న నూతన ఇఒ శ్యామలరావు, జెఇ ఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్‌ఒ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి సమీక్షించారు. యాత్రికుల రద్దీ అధికంగా ఉండి ,దాదాపు ఐదు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న క్యూలైన్లను పర్యవేక్షించడానికి వెంటనే ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(ఎఇఒ)ను ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. క్యూలైన్లలో ఉన్న భక్తుల ఆరోగ్యం, అన్నప్రసాదం, శ్రీవారిసేవకు చెందిన అధికారులతో ఓ బృందం ఏఇఒతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన సమాచారంతో దర్శనం కల్పించడానికి కృషి చేయాలని ఇఒ నిర్దేశం చేశారు.

తిరుమలలో స్థానికులకు కేటాయించిన ఇళ్ళు, దుకాణాలు, హోటళ్ళు ,జనతాక్యాంటీన్లు పరిశీలించి యాత్రికులకు వడ్డించే తినుబండారాల ఖరీదు, బయట బోర్డులపై ప్రదర్శించిన ధరలను పరిశీలించారు. శిలాతోరణం వద్ద ఉన్న క్యూలైన్లు, నారాయణగిరి అతిదిభవనాలు ,శేషాద్రినగర్ కాటేజీలను ఆయన పరిశీలించారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి మెట్టుమార్గంలో దివ్యదర్శనం టోకెన్లు స్కానింగ్

**- తరచూ వసతి గృహాలు తీసుకునేవారి జాబితా సిద్ధంచేయాలి: టిటిడి ఇఒ శ్యామలరావు**

**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కాలి నడకన తిరుమలకు శ్రీవారిమెట్టుమార్గంలో నడచివచ్చే భక్తుల సౌకర్యార్థం జారీచేసే దివ్యదర్శనం టోకెన్లు స్కానింగ్‌ను 1200వ మెట్లువద్ద పున:ప్రారంభానికి చర్యలు తీసుకునేదిశగా టిటిడి అడుగులు వేస్తోంది. దీనిపై మంగళవారం టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి,సివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి తనిఖీలు చేశారు. అంతేగాక తిరుమలలో దర్శనాలు పొందుతున్న ఏపిఎస్ఆర్టీసి, పర్యాటకశాఖ టిక్కెట్లు దుర్వినియోగం జరగకుండా చూడాలని విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు. తరచూ వసతి గృహాలు తీసుకుంటున్న వారి జాబితా సిద్ధం చేయాలని, భక్తుల సౌకర్యాలను దుర్వినియోగంచేస్తూ పదేపదే గదులు తీసుకుంటున్న దళారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇఒ విజిలెన్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు. నారాయణగిరి షెడ్‌ల వద్ద కూడా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లాగా ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులను భక్తుల సమాచారం కోసం ప్రదర్శించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

**తెలంగాణ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, సినీ దర్శకుడు త్రివిక్రమ్**





**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి తెలంగాణా మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, సినీదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు ఎండల నుంచి కూల్‌పెయింట్‌తో ఉపశమనం

**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి కాలంముగిసి పోయినా...వాతావరణంలో మార్పులతో సూర్యుడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో భక్తులకు ఎండవేడి నుంచి ఉపశమనానికి తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఆలయం ముందు భాగం, పరిసరాల్లో ,ఆలయ మాఢ వీధుల్లో తెల్లని కూల్‌పెయింట్ వేయిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం వైట్‌కూలింగ్ పెయింట్ పనులు వెంటనే చేపట్టాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. శ్రీవారి ఆలయం, బేడి



ఆంజనేయస్వామి ఆలయం, వాహన మండపం, రాంభగీచ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైట్‌కూల్‌పెయింట్‌తో భక్తులు నడిచేలా చూడనున్నారు. ఎండవేడిమినుంచి ఉపశమనం కలిగించేలా చూడనున్నారు.

# తాడేపల్లి ప్యాలెస్ ఫర్నిచర్ ఎప్పుడు అప్పగిస్తారు?

**- ఇవిఎంలపై మాజీ సిఎం వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ కౌంటర్**



**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల తీరుపై, ఈవిఎంలపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ స్పందించారు.ఈమేరకు లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 2019 ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో మీరు గెలిస్తే ఈవిఎంలు బాగా పనిచేసినట్టు, 2024లో మీరు ఓడిపోతే ఈవిఎంలపై నింద మోపుతారా? అని నిలదీశారు. ఈమేరకు ఎక్స్ లో పోస్టు పెట్టారు. పాలనలో మీ వైఫల్యాలతోనే ప్రజలు మిమల్ని తిరస్కరించారు.అంటూ జగన్ చేసిన ట్వీట్‌కు కౌంటర్‌గా లోకేష్ మరో ట్వీట్ పెట్టారు. 2019లో ఎపి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవిఎంలు బాగా పనిచేస్తున్నాయని చెప్పారు కదా జగన్ అని పేర్కొన్నారు. మరి ఇపుడేమైంది.. ప్రజాస్వామ్యం అంటే మీకు ఎలర్జీ అని పేర్కొన్నారు. మీరు ప్రజల హక్కులు పరిరక్షించటానికి అంకితమైన సంస్థలు, వ్యవస్థలు క్రమ పద్ధతిలో నాశనం చేశారన్నారు. ఏళ్ల తరబడి ఎపి ప్రజలు సమష్టిగా నిర్మించిన వాటిని ఒక్క దెబ్బతో కొట్టిపారేశారని పేర్కొన్నారు. సిఎంగా ప్రభుత్వ సంస్థలను, వ్యవస్థలను నాశనం చేశారని పేర్కొన్నారు. మీరు ప్రజల హక్కులను హరించారని, తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టుకున్న ప్రభుత్వ ఫర్నిచర్ ఎపుడు వెనక్కు పంపుతున్నారో చెప్పాలని అన్నారు.

పేదల పేరు చెప్పి మీరు రుషికొండలో రూ.560 కోట్లతో ప్యాలెస్‌నెలా నిర్మించుకున్నారు? అని ప్రశ్నించారు.. రాష్ట్ర ప్రజానీకం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అడుగుతున్నారని లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు ఎందుకు మిమ్మల్ని పూర్తిగా తిరస్కరించారో ఆలోచించి అంగీకరించండి...అంటూ మంత్రి లోకేష్ 'ఎక్స్' వేదికగా నిలదీశారు.

# తిరుమల నుంచే రాష్ట్రంలో ప్రక్షాళన మొదలైంది

**- ధర్మారెడ్డి రిటైర్‌మెంట్, కరుణాకరరెడ్డి రాజీనామా చేస్తే శుద్ధపూసలు అయిపోతారా?**

**- శ్రీవాణి ట్రస్టుల పేరుతో.. సమరత సేవా ట్రస్టుకు నిధుల పేరుతో దోపిడీ**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్**



**అమరావతి, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి రాజీనామా చేసినా, ఈవో ధర్మారెడ్డి రిటైర్ అయినా.. చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేరని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. ఉన్న నిర్మాణాలు కూల్చి కమీషన్లు దండుకోవటానికి కొత్త నిర్మాణాల పేరుతో కుయుక్తులు పన్ని వందల కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. 2023-24లో టిటిడి ఇంజనీరింగ్ బడ్జెట్ రూ.300 కోట్లు మాత్రమే ఉండగా సెప్టెంబర్‌లో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన భూమన కరుణాకర్‌రెడ్డి మూడు నెలల్లోనే రూ.1233 కోట్ల పనులకు అనుమతి ఇచ్చారన్నారు. భారీ అక్రమాలకు తెరతీశారన్నారు. జగన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, సుబ్బారెడ్డి దుర్మార్గపు ఆలోచనలతో కాంట్రాక్టులు కట్టబెట్టి కమీషన్లు దండుకున్నారని అన్నారు. ఓడిపోతామనే తెలిసి బడ్జెట్‌ను రూ.1772 కోట్లకు పెంచి దోచుకున్నారన్నారు. శ్రీవాణి సేవలో సమరత సేవ ట్రస్టుకు ఇచ్చిన రూ.32 కోట్ల మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. కోస్టల్ రెగులేషన్ జోన్ నిబంధనలకు వ్యతిరేకంగా నేషనల్‌గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు ఉన్నప్పటికీ నవీ ముంబైలోని మడ అడవుల్లో శ్రీవారి గుడి ఎందుకు కడుతున్నారని ప్రశ్నించారు. నూతన ఇవోగా శ్యామలరావు నియామకం జరిగిందని,

ప్రభుత్వానికి మా వినతి ఏంటంటే.. ఐదేళ్ల ధర్మారెడినడ లీలలన్నీ డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీతో తేలే విషయాలు కావన్నారు. ఎందుకంటే ప్రతిఅవినీతికి మూల లాలు చాలా పొడవుగా ఉన్నాయన్నారు. అందుకని ధర్మారెడ్డిని రిలీవ్ చేయకుండా, ఆయన హయాంలో జరిగిన అన్ని విషయాలపై న్యాయ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని విజయ్ కుమార్ పేర్కొన్నారు.

## మొగలిచర్ల దత్తాత్రేయ మందిరంలో 22న మహామృత్యుంజయ హోమం

**తిరుపతి,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాస పౌర్ణమి పర్వదినం సందర్భంగా 22వతేదీ శనివారం నెల్లూరుజిల్లా లింగసముద్రంమండలం మొగలిచర్లలోని వదూత దత్తాత్రేయమందిరంలో మహామృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక సహిత హోమం జరుపబడుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. భక్తులు ఈ హోమంలో ప్రత్యక్షంగా ,పరోక్షంగా పాల్గొనవచ్చన్నారు.

ప్రత్యక్షంగా హోమంలో పాల్గొనదలచిన భక్తులు 22వతేదీ ఉదయం 8గంటలకు మొగలచర్లలోని మందిరం వద్దకు చేరుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు భక్తులు 9908973699, 9948742865 నంబర్లకు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

# శివయ్యఆలయంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి



స్వామిని దర్శించుకున్న తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులు

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. మంగళవారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులతో ప్రోటోకాల్ ఎఇఓ సతీష్‌మాలిక్ స్వాగతం ఏర్పాట్లుచేసారు.స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.కాగా మృత్యుంజయ ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించిన స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఏర్పాట్లును పిఆర్ఓ నాగభూషణం నాయక్,రవి,శ్రీనాధ్, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం, సిఎస్ఓ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

# 'నిజం గెలవాలి'లో నాడు ప్రజల బాధలు చూశా

**- నేడు రాష్ట్రంలో ప్రజలు తామే గెలిచామన్న సంతోషం చూస్తున్నా: భువనేశ్వరి**



**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ,నాడు 'నిజం గెలవాలి' కార్యక్రమంలో ప్రజల ఆవేదన, బాధలు విన్నానని, ఇబ్బందులు తెలుసుకున్నానని, అణచివేతను అర్థం చేసుకున్నానని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నేను కోరుకున్నట్టుగానే అద్భుతమైన ప్రజాతీర్పుతో ప్రజాపాలన మొదలైందని తెలిపారు. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచామన్నంత సంతోషంలోఉన్నారని పేర్కొన్నారు. స్వేచ్ఛగా మాట్లాడుతున్నారని భువనేశ్వరి ప్రకటన చేశారు. తమ అభిప్రాయాలు చెప్పగలుగుతున్నారని అన్నారు. నాడు జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తూ. తాము పడిన క్షోభపై గళం విప్పుతున్నారని భువనేశ్వరి పేర్కొన్నారు. నాడు అశాంతితో బతికిన ప్రజల మనసులు నేడు తేలికపడ్డాయన్నారు. మహిళలు తమ రక్షణపై , తల్లులు తమ బిడ్డల భవిష్యత్‌పై ధైర్యంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది నా మనసుకు ఎంతోసంతోషాన్నిచ్చిందని, ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుందని భువనేశ్వరి ప్రకటన చేశారు. 'కూటమి' ప్రభుత్వంలో ఎన్ సిబిఎన్ పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందని అన్నారు. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని తెలిపారు. చంద్రబాబు దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి మందడుగు వేస్తుందన్నారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మంచిచేయాలనే చంద్రబాబు సంకల్పం నెరవేరుతుందన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుందన్నారు. ప్రజలే సుప్రీం అని చాటి చెప్పిన తిరుగులేని తీర్పుతో ఇక కౌరవ సభ స్థానంలో గౌరవ సభ కొలువు దీరుతుందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందనే పూర్తి నమ్మకం తనకుందని తెలిపారు.అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లిన సిఎం చంద్రబాబునాయుడు ఫొటోలను భువనేశ్వరి మంగళవారం ట్వీట్ చేశారు.

## షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,,జూన్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరు వీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే,విభూది, గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.

# ప్రపంచ వ్యాప్తంగా పేపర్ బ్యాలెట్లనే ఉపయోగిస్తున్నారు

**- ఇవిఎంలను వాడటం లేదు: మాజీ సిఎం జగన్ కొత్త పాట**



**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఎన్నికల తీరుపై మాజీ సిఎం, వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా మంగళవారం స్పందించారు. ప్రజాస్వామ్య దేశాల్లో బ్యాలెట్ల ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఈమేరకు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియల్లో అభివృద్ధి చెందిన అన్ని ప్రజాస్వామ్య దేశాలు పేపర్ బ్యాలెట్‌లను ఉపయోగిస్తున్నాయని, ఈవి ఎంలను వాడటం లేదని అన్నారు. 'మన ప్రజాస్వామ్యం నిజమైన స్ఫూర్తిని గుర్తుచేస్తూ మనం కూడా పేపర్ బ్యాలెట్స్ దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. కాగా జగన్ వ్యాఖ్యలకు ఎక్స్‌వేదికగా టిడిపి, జనసేన నేతలు కౌంటర్ ఇచ్చారు. జరిగిన న్యాయం కన్పించాలని ఏవిధంగానైతే కోరుకుంటామో. అలాగే ప్రజాస్వామ్యం పటిష్టంగా కన్పించాలని పేర్కొన్నారు.

# గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఇవిఎంల తప్పా?

**- ఇకనైనా జగన్ పరనింద మానుకోవాలి: సోమిరెడ్డి**

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈవిఎంలపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంగళవారం టిడిపి నేతలు స్పందించారు. పార్టీ సీనియర్‌నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ, ఎపి ఎలాన్ మస్క్‌లా జగన్ మాట్లాడుతున్నారని అన్నారు. గెలిస్తే తన గొప్ప. ఓడితే ఈవిఎంల తప్పా? అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో గెలిచినపుడు జగన్ ఏం మాట్లాడారో గుర్తు చేసుకోవాలని కోరారు.

# పొన్నాలమ్మకు పొంగళ్లు: పానగల్ గంగమ్మకు సారె

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** పానగల్‌లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం ఉదయం నుంచి పొన్నాలమ్మకు పొంగళ్ళను చుట్టుపక్కల ఏడు గ్రామాలకు చెందిన మహిళలు చెల్లించుకున్నారు.అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు.కాగా శ్రీకాళహస్తీశ్వ రాలయం తరఫున గ్రామదేవత పొన్నాలమ్మకు ఆలయ కార్యనిర్వహాణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు వారి సిబ్బంది 'సారెను' అందించారు. దాంతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. ఆదివారం రాత్రి చాటింపుతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలో అంతర్భాగమైన పానగల్‌లో జాతరకు ఎంతో ప్రాధానత్య ఉంది. మంగళవారం ఉదయం విశేష సంఖ్యలో పొన్నాలమ్మ ఆలయం నందు పొంగళ్ళు పెట్టారు. మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఏడాది జాతరను కొత్తగా ఎన్నుకున్న గుణశేఖర్ సారథ్యం లోనియువ కమిటి నిర్వహిస్తుంది. ప్రత్యేకత సంతరింపజేయాలని భావిసు_న్నారు. తూర్పు మండలాల్లో వేసవి సందర్భంగా గ్రామాల్లో జాతర, పొంగళ్ళు, పాండురంగ స్వామి తిరునాళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తి పట్టణం లోని ఏడుగంగమ్మల జాతర మా త్రం మంచుకాలం వస్తుంది. మిగి లిన గ్రామాల్లో జాతర్లు పొంగళ్ళు నిర్వహించటం ఆన వాయితీ. ఈ నేపధ్యంలో మంగళవారం రాత్రి నుంచి పలు గ్రా మాల్లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తి లోని పానగల్ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ గ్రామ దేవతకు చుట్టుపక్కల ఏడు గ్రామాల నుంచి మహిళా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకోవటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మంగళవారం పొన్నాలమ్మ ఆలయంలో మహిళల సందడి చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి నుంచి పానగల్‌లో జాతర సంబరాలు చోటు చేసు కున్నాయి. వేలాది మంది మహిళలు చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలి వచ్చి పొన్నా లమ్మకు పొంగళ్ళు పెట్టారు. కోళ్ళను బలి ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బంధువుల్ని స్నేహితుల్ని విందు, వినోదాలకు ఆహ్వా నించారు. యువకులు పానగల్ జాతరను ఘనంగా నిర్వహించుటకు తీర్మానించి చేపట్టారు. గ్రామంలో విద్యుత్ దీపాల కాంతులతో కళ కళ లాడుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**అటవీ శాఖ**
బీడీ ఆకుల వేలము ప్రకటన
ఆర్.సి.నెం.4163/2010-హెచ్.3, తేది: 12.06.2024
2023-2025 సం॥లు అనగా 01.01.2023 నుండి 31.12.2025 వరకు కర్నూలు అటవీ డివిజన్లో బీడీ ఆకులు సేకరించుకొని అటవీ సంరక్షణాధికారి, కర్నూలు వారి పర్యవేక్షణలో తేది: 27.06.2024, సా.4.00 గం.లకు జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయము, కర్నూలు ఆవరణలో బహిరంగముగా వేలము నిర్వహించబడును. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్: 08518-230285.
సం/- జిల్లా అటవీ అధికారి, కర్నూలు జిల్లా, కర్నూలు
DIPR.No.13545/CL/Advt/1/1/2022-23, తేది: 18.06.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనముల శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం.01/JTO2/KNL/2024-25, తేది: 15.06.2024
కర్నూలు జిల్లాలో 1 పని నిమిత్తం అంచనా విలువ: రూ.2.80 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్ కోరబడుతున్నది. టెండర్ల స్వీకరణ తేది: 20.06.2024 నుండి ప్రారంభించబడుతుంది. డాక్యుమెంట్‌ల డౌన్‌లోడింగ్‌కు చివరి తేది: 27.06.2024 మ.3.00 గం. వరకు. వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, కర్నూలు
DIPR.No.13546/CL/Advt/1/1/2022-23, తేది: 18.06.2024

జడప్రాయంగా ఉన్న అమిత జ్ఞానం కన్నా చైతన్య రూపంలో ఉన్న పరిమిత జ్ఞానం మిన్న.

-ఖలీల్ జిబ్రాన్

# మబ్బులే తప్ప వర్షాలేవి?

మబ్బులు చూసి ముంతలో నీరు పారబోసుకున్నట్లయింది రైతుల పరిస్థితి. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో వానలు సకాలంలో సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలు, విత్తనాలకు, ఎరువులకు కొరత ఉండదని పాలక పెద్దల మాటలు నమ్మి సీజన్ ఆరంభంలోనే విత్తిన మెట్టపంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోహిణికార్తెలోనే కురిసిన వర్షాలకు ఆనందంతో వానాకాలం సాగుకు అన్నదాతలు నడుం కట్టారు. తలతాకట్టుపెట్టి విత్తనాలు, ఎరువులు సమకూర్చుకొని లక్షలాది ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న, పెసర తదితర మెట్టపంటలు విత్తారు. రోహిణికార్తెలో కురిసిన వర్షాలు మృగశిరకార్తె పూర్తికావస్తున్నా వరుణదేవుడు ముఖం చాటేయడంతో కొన్ని ప్రాంతాల్లో విత్తిన విత్తనాలు మొలకెత్తకుండానే భూమిలోనే ఉండిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో మొలకెత్తిన మొలకలు ఇటీవల కాస్తున్న ఎండలతో మాడిపోయాయి. మాడిపోతున్నాయి. ప్రణాళికాబద్ధంగా వ్యవసాయంచేస్తే లాభాలు వస్తాయని అధికారుల మాటల సంగతి దేవుడెరుగు. కనీసం పెట్టుబడులు కూడా వెళ్లని దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. వర్షాలు రాకపోకల గూర్చి రుతుపవనాల కదలికల గూర్చి అంచనాలు వేయడంలో వాతావరణ శాఖ అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. సాంకేతికంగా అభివృద్ధిచెందిన పరిజ్ఞానం, పరికరాలతో పాశ్చాత్య దేశాలు వాతావరణానికి సంబంధించిన అంచనాలు వాస్తవాలకు దగ్గరకు ఉండేవిధంగా సమాచారం అందిస్తూ పురోగాభివృద్ధివైపు పరుగులీడుతుంటే మనదేశంలో కాలం చెల్లిన పరిజ్ఞానంతో వాతావరణ సమాచారం పూర్తిగా అందించడంలో విఫలమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ యేడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు సకాలంలో కురుస్తాయని అంచనాలు వేశారు. ఆ అంచనాలకు అనుగుణంగానే లక్షలాది ఎకరాల్లో వేసిన పంటల పరిస్థితి ఆందోళకరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో గత సీజన్ వానాకాలంలో దాదాపు అరవై ఐదు లక్షల ఎకరాలకుపైగా సాగుచేశారు. ఈ యేడాది ఈ సీజన్‌లో పత్తి యాభైఐదు లక్షల ఎకరాలు, కంది ఎనిమిది లక్షలు, సోయా ఐదు లక్షల ఎకరాల్లో పండించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. రైతులు పోటీపడి తలతాకట్టుపెట్టి విత్తనాలు తెచ్చి సాగుచేశారు. కొందరు రైతులు పత్తివిత్తనాల కొరత ఏర్పడడంతో బ్లాక్‌లో కొని విత్తారు. వ్యవసాయశాఖ సమాచారం మేరకు జూన్ మొదటివారంలో దాదాపు ఇరవైఐదు లక్షల ఎకరాలు, రెండోవారంలోమరో పదమూడు లక్షల ఎకరాల వరకు విత్తనాలు వేశారు. అడపాదడపా అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తున్నా తెలంగాణలోని పదహారు జిల్లాలకుపైగా వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే పది, పదిహేను లక్షల ఎకరాల వరకు విత్తిన విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో మళ్లీ విత్తనాలు వేయాల్సి నపరిస్థితి ఏర్పడుతున్నది. నకిలీ, నాసిరకం విత్తనాలు కూడా ఈసారి రైతులను నిలువునా మోసం చేశాయి. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వధ్యేయమని పాలకులు చెప్తున్న మాటలకు, చేతలకు పొంతన ఉండడం లేదు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలైందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. అందుకే వ్యవసాయం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నది. అధికారంలో ఉన్నవారు మాత్రం పైకి ఏమనకపోయినా ఇందుకు తాము బాధ్యులంకాదన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు ఇదిప్రభుత్వం చేస్తున్న హత్యలేనంటూ విమర్శలు కురిపించడం, రైతు కుటుంబాలను పరామర్శించడం పరిపాటి అయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పట్ల దృష్టిపెడతారనుకోవడం భ్రమే అవుతున్నది. వాస్తవంగా రైతుల సమస్యలు పాలకులకు తెలియవా? ఈ సమస్యలు ఏమైనా ఇప్పటికిప్పుడు పుట్టు కొచ్చినవా? వ్యవసాయరంగంలో సమస్యలను పరిష్కరించకపోగా అంతకంతకు పెంచడంలో పాలకుల పాత్ర లేదా? అన్ని జవాబులు లేనిప్రశ్నలే. అసలు వ్యవసాయ ప్రణాళిక ప్రారంభంనుండే లోపాలతోనే మొదలవుతున్నది. వ్యవసాయం బ్యాంకు, తదితర సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులు అందరూ ఖరీఫ్ ప్రారంభానికి ముందే ప్రణాళికను తయారు చేసి సుదీర్ఘంగా చర్చించి ముసాయిదాను తయారు చేస్తారు. ఎరువులు ఎంతకావాలి? విత్తనాలెన్ని కావాలి? బ్యాంకు నుంచి రుణాలు ఎప్పుడు ఇవ్వాలి? తదితర అంశాలన్నీ పొందుపర్చి ప్రణాళిక తయారుచేసి ఆమోదముద్ర వేస్తారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సరం జరిగే తంతే ఇది. అయితే ఈ ప్రణాళిక ఎవరికోసం ఉద్దేశించబడిందో, ఎవరు ఆచరించాలో ఆ రైతులకే తెలియదు. కనీసం ఆ రైతు ప్రతినిధికి కూడా అందులో ప్రవేశం ఉండదు. అసలు వాస్తవంగా నిజానికి రైతులకు తమకొరకు ఒక ప్రణాళిక తయారు చేస్తున్నారనే విషయం కూడా తెలిసి ఉండకపోవచ్చు. ఈ ప్రణాళికకు వాస్తవంగా రైతులు చేస్తున్న సాగుకు చాలా సందర్భాల్లో పొంతన ఉండడం లేదు. వర్షాలు నీటి ఆధారం, వాతావరణాన్ని బట్టి రైతులు స్వయంగా తమ పంటలను నిర్ణయించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందుకే విత్తే దగ్గర నుంచి పంట అమ్మే వరకు సమస్యలు రైతన్నలను చుట్టుముడుతున్నాయి. ఆ సంక్షోభం నుంచి అన్నదాతలు బయటపడలేక పోతున్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచే కష్టాలు ఆరంభం కావడం దురదృష్టకరం. ఈ ఇక్కట్ల నుంచి రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం చేయూతనివ్వాల్సి న అవసరం ఉంది.

# అతడి అపజయానికి కారణాలెన్నో!

**భూతంలా వచ్చి జగన్‌పాలనను తిమింగళంలా మింగేసిన మరో పెద్దతప్పిదం ల్యాండ్ టైట్లింగ్‌యాక్ట్. అది జగన్ ప్రభుత్వాన్ని చుట్టలాచుట్టి సముద్రంలో పడేసింది. ఈ ఏక్ట్ అసెంబ్లీలో పాస్ చేసినప్పుడు ఎలాంటి విమర్శలూ రాలేదు కానీ ఈ ఎన్నికల్లో కూటమికి ఇదే ప్రధానఅస్త్రమైంది. చివరికి ఇదే చంద్రబాబు విజయానికి గజమాల వేసింది. కొద్దో గొప్పో భూమి ఉన్నప్రతివాడు దీనికి భయపడిపోయాడు. ఇది ఎన్నికలు నెలరోజులుండగా ప్రజల్లో అల్లకల్లోలం లేపింది. దీనిప్రయోజనాల్ని చెప్పడంలో వైసిపి పూర్తిగా వైఫల్యం చెందింది. రిజిస్ట్రేషన్ పత్రాలపై జగన్ ఫొటో ముద్రించడం, సర్వేరాళ్లపై జగన్ ఫొటోచెక్కడం లాంటి చర్యలు ఈఅగ్నికి ఆజ్యం పోశాయి. పడవ మునిగే సమయంలో జగన్ నిద్ర లేచి సర్దే ప్రయత్నం చేసినా అప్పటికే పడవ పూర్తిగా మునిగిపోయింది.**


డా॥ విజయకుమార్

ఆంధ్రప్రదేశ్‌లో కురుక్షేత్రం ముగిసింది. యావత్ భారత దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చంద్రబాబు కూటమి ఘనవిజయం సాధించి పాండవులనిపించుకున్నారు. 2019లో 151 సీట్లతో చరిత్ర సృష్టించి అధికార పీఠం దక్కించుకొన్న జగన్‌కి 2024ఎన్నికల కొచ్చే సరికి ఎలా జారుతూ వచ్చాడో విశ్లేషిద్దాం. అదే విధంగా రెండేళ్లపాటు జగన్ విజయయాత్ర అంశాల్నికూడా ప్రశంసించడం జరిగింది. తర్వాత ఆయన జారుడు మెట్లపై జారుతూ వచ్చి కేవలం 11స్థానాలకే పరిమితమైపోయాడు. జీవితంలో కోలుకోలేని దెబ్బేఅన్నాడు. మద్యపాన నిషేధం హామీకితూట్లు పొడవడం, సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులకు ఇచ్చిన హామీని తుంగలోతొక్కి ఉద్యోగస్తుల్ని దూరం చేసుకోవడం, పోలవరం నిర్మాణం పూర్తి చేయకపోవడం, మూడు రాజధానులంటూ ఆంధ్రప్రదేశ్‌కు అసలు రాజధానే లేకుండా చేయడం, ఇసుక దోపిడీ, అరాచకాలు భూకబ్జాలు ఇవి ప్రధానమైనా ఆఖరుగా తెరమీదకు వచ్చి జగన్ సర్కార్‌నే పూర్తిగా కూలదోసిన లాండ్ టైట్లింగ్ యాక్ట్. జగన్ పరిణితిలేని నిర్ణయాలు, తనచుట్టూ ఉన్న కోటరీ చేసిన దుర్మార్గాలు జగన్‌ను ఈ రోజున రోడ్డునపడేశారు. ఏ ప్రభుత్వానికైనా ముఖ్యమంత్రి పేషీ అన్నది అత్యంత ప్రాధాన్యమైన అంశం. అక్కడే జగన్ పప్పులో కాలేశాడు. అందులోని ఏ అధికారికిసియంఒలో పనిచేసిన కనీస అనుభవం కూడా లేకపోవడం చాలా తప్పు. తన జిల్లానే కదా అని ధనంజయరెడ్డి లాంటి వారిని నెత్తిన పెట్టుకొని కొరడా వారికి అందచేయడం వల్ల వాళ్ళు చేసిన తప్పులు, ఆ కొరడా దెబ్బలు చివరికి జగన్‌ను పదవీచ్యుతిన్ని చేశాయి. కులంలేదు, మతం లేదు అంటూ జగన్ ఓవైపు నీతివాఖ్యలు వల్లిస్తూ తన అధికారాన్నంతటినీసజ్జల రామకృష్ణారెడ్డి, ధనంజయరెడ్డి, సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, జవహర్‌రెడ్డి చేతులకు అప్పగించేయడం జగన్ అతి పెద్ద తప్పిదం. 2019లో చంద్రబాబునాయుడు విదేశాల పేరుతో తిరిగి డబ్బులు చాలాదుబారా చేశాడని జగన్ ఆరోపించాడు. మరితాను అధికారానికి రాగానే 45మంది సలహాదారుల్ని నియమించుకొన్నాడు. అందులో ఆరు మందికి కేబినెట్ ర్యాంక్, మిగిలిన వారికి అత్యధిక జీతభత్యాలు చెల్లించడం శోచనీయం. చివరికి 45 మందిలోనూ ఒక్క సజ్జల రామకృష్ణారెడ్డిగారే జగన్‌కు నిజమైన సలహాదారుడిగా చక్రం తిప్పాడు. ఈ సలహాదారుల జీత భత్యాలకు ఈ ఐదేళ్ల కాలంలో రూ.138కోట్లు చెల్లించారు. ఇంటి నిర్వహణ అయినా రాష్ట్ర పాలన అయినా ఆదాయాన్ని బట్టి ఖర్చుచేయాల్సి ఉంటుంది. అలాంటిది జగన్ తన పాలనలో విచ్చలవిడిగా అప్పులుచేసి, సంక్షేమ పథకాలకు కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఓట్లు దండుకోవచ్చన్న భ్రమలో బొక్కాబోర్లపడ్డాడు. ఒకవేళ లబ్ధిదారులందరూ ఓట్లు వేసినా గెలిచేవాడుకాదేమో! అధిక శాతం జనాభా తాము కట్టే ట్యాక్సుల ద్వారా తమకూ కొంతైనా లబ్ధి చేకూరుతుందని ఆశిస్తారు. మధ్యతరగతి వర్గాలు, అధిక ఆదాయవర్గాలు, ఉద్యోగస్తులు, కమ్మ, కాపు వర్గాలు పాతిక శాతం జగన్ సామాజిక వర్గం వారు జగన్‌కు వ్యతిరేకంగా ఓట్లేశారు. పెద్ద పెద్ద పదవులన్నీ రెడ్ల కులాలకిచ్చేస్తే రెడ్లందరూ ఓట్లు వేసేయరు. కొలువుతీరిన ఆ కొద్దిమంది అందినంత కాడికి దోచుకొన్నారే కానీపట్టుమని పదిఓట్లు వేయించడంకాని చేయలేదు. వీరివల్ల జగన్‌కు కులముద్ర పడడంతప్ప లాభం కలగలేదు. ఉదాహరణకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇన్‌ఛార్జి ఇ.ఓ.గా ధర్మారెడ్డిని ఐదేళ్లుగా మార్చలేదు. వై.యస్. రాజ శేఖర్‌రెడ్డి కాలంలోకూడా ఈయన వివాదాస్పదవ్యక్తిగా అపకీర్తి మూట కట్టుకొన్నాడు. ఈయన విధానాలు భక్తుల ఆగ్రహానికి గురి అయ్యాయి. ఇదోచిన్న ఉదాహరణ మాత్రమే. ఇలాంటివారెందరో జగన్ జారుడుమెట్లలో! దేవుడికి ఆదాయాన్ని చేకూర్చడమే గొప్పకాదు భక్తులఅనుగ్రహాన్ని పొందడమే గొప్ప. జగన్‌పాలనలో ఇంటలిజెన్స్‌శాఖలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. సిఐడి, సిట్‌లు జగన్‌కు మంచి చేయకపోగా



తలనొప్పులు తెచ్చిపెట్టాలయి. సామాజిక కార్యకర్తలు తమ భావాల్ని వ్యక్తీకరిస్తే పోలీసులు కేసులు పెట్టి వేధించేవారు. ఇదో అప్రజాస్వామ్యచర్య. జగన్ ఏనాడూ పోలీసుల్ని మందలించలేదు. అక్రమ ఇసుక, మైనింగ్ ఆనాడు చంద్రబాబు ప్రభుత్వ పతనానికి ఎలాదారితీశాయో ఈరోజు అదే ఇసుక, మైనింగ్ మాఫియాజగన్ ప్రభుత్వ పునాదుల్ని కదిలించాయి. మంచో, చెడో ఆనాడు అమరావతి రాజధానిగా నిర్ణయించారు. ప్రధానిమోడీగారు శంకుస్థాపన కూడాచేశారు. దానిని చంద్రబాబు పునుదుల వరకు పూర్తిచేశారు. జగన్ ఈ ఐదేళ్లలో ఆ నిర్మాణాలు పూర్తి కానించి ఉంటే కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మంచి ఓట్లేపడేవి. అమరావతి రైతులూ జగన్‌కు జై కొట్టేవారు. మూడు రాజధానుల ముచ్చట జగన్ కొంప కొల్లేరుచేసింది. విశాఖ పరిపాలన రాజధాని అంటూ ప్రకటించిన అనంతరం వై.సి.పి నాయకులు విశాఖ చుట్టూ భూ ఆక్రమణలు, దౌర్జన్యాలుచేశారు. రాజధానే వస్తే తమ బతుకులు మరింత ఘోరంగా ఉంటాయని భీతిల్లి విశాఖ ప్రజలు ఎన్నికల్లో పూర్తిగా కూటమివైపు మొగ్గారు. గతంలో రాయలసీమ జగన్‌కు కంచుకోటగా నిలిచింది. ఈ ఎన్నికల్లో చివరికి ఆ రాయలసీమే జగన్‌ను నిండాముంచింది. వైయస్ వివేకానంద రెడ్డి హత్య ఎవరుచేసినా కడపజిల్లా ప్రజలంతా అవినాశ్‌రెడ్డి వైపే వేలెత్తి చూపారు. హేమాహేమీలు మీసాలు తిప్పినవారు ఓటమి పాలయ్యారు. రాయల సీమ, నెల్లూరు జిల్లాల్లో రెడ్లప్రభావం ఎక్కువ. అలాంటి చోట కూడావైసిపి దెబ్బ తిందంటే జగన్ సామాజికవర్గం కూడా ఆయనకు వ్యతిరేకంగా ఓట్లేసింది. ఇది జగన్ స్వయంకృతాపరాధమే. నెల్లూరు జిల్లాలో పెద్దరెడ్లను పక్కన పెట్టాలని జగన్ పన్నిన పన్నాగం ఆయననే ఉచ్చులో పడవేసింది. నాయకుడెప్పుడూ విజ్ఞతతో అడుగేయాలి. జగన్ వ్యక్తిత్వం ఎలాంటిదో ఎవరికీ చివరికి ఆపార్టీ మంత్రులకు, శాసన సభ్యులకు కూడా తెలిసేది కాదు. జగన్ కెసిఆర్‌లా పెత్తందారీ తనంతో, ఒంటెద్దుపోకడతో తాడేపల్లి గూడెంకే పరిమితమై ప్రజల నాడిని గ్రహించలేకపోయాడు. ప్రజాస్వామ్యంలో అందరినీ కలుపుకుపోవాలి. అందరితో ఇంటరాక్ట్ అవ్వాలి. అందరి సమస్యలూవినాలి. అండగా అక్కున చేర్చుకోవాలి. జగన్‌లో అవి లోపించాయి. జగన్ మొహం చూసి ప్రజలు వైసిపి ఎమ్మెల్యేలను గెలిపిస్తే ఆ శాసనసభ్యులు పలుచోట్ల రాక్షసుల్లా, అవినీతి అనకొండల్లా ప్రవర్తిస్తుంటే జగన్ అడ్డుచెప్పకపోవడం ప్రజల దురదృష్టం. నా ఎస్సీ, నా బిసి, నా ఎస్టీ అంటూ జగన్ తరచూ చెప్పేవాడు. అనేక కార్పొరేషన్లకు బలహీన వర్గాల్నే అధ్యక్షులుగా నియమించారు. ఇది వాస్తవమే. కానీ వాస్తవంగా చూస్తే ఇవన్నీ పేరుకు మాత్రమే. నిధులు శూన్యం. అధికారం లేని అలంకార పదవులు అవి. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్లు, కమ్మ, కాపు కులాలు అత్యంత ప్రాధాన్యమైనవే. 2019లో జగన్‌కు అన్నికులాల వారు ఓట్లేయడం నిజం. కమ్మవారు కూడా అందులో భాగమే. మరిమంత్రిమండలి నుండి నమ్మకబంటులా ఉన్న ఒక్క కమ్మకులం వాడిని కూడా తొలగించడం తప్పుకాదా! కోపగ్రస్థులైన కమ్మకులాల వారు ఈఎన్నికల్లో నూటికి నూరు శాతం జగన్‌కు వ్యతిరేకంగా ఓట్లేసి తమ సత్తాచూపించారు. ఇలాంటి దుష్ట ఆలోచనలతోనే జగన్ మహానుభావుడైన ఎన్టీఆర్ పేరుతో ఉన్న ఎన్టీఆర్ హెల్త్ విశ్వవిద్యాలయం పేరును వైయస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుగా మార్చి చాలాపెద్ద తప్పేచేశాడు. ఇన్ని తప్పులు చేసిన జగన్ కొన్నయినా మంచి పనులు చేయలేదని చెప్పలేం. వాలంటీర్ వ్యవస్థ, నాడు-నేడు పథకాలు, గ్రామసచివాలయాలు లాంటి కొన్ని ఆదర్శపథకాలు అమలు చేశాడు. ఆశావర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి దూరంకావడం జగన్‌కు పెద్దనష్టాన్నే తెచ్చాయి. చివరిగా భూతంలా వచ్చి జగన్‌పాలనను తిమింగళంలా మింగేసిన మరో పెద్దతప్పిదం ల్యాండ్ టైట్లింగ్‌యాక్ట్. అది జగన్ ప్రభుత్వాన్ని చుట్టలాచుట్టి సముద్రంలో పడేసింది. ఈ ఏక్ట్ అసెంబ్లీలో పాస్ చేసినప్పుడు ఎలాంటి విమర్శలూ రాలేదు కానీ ఈ ఎన్నికల్లో కూటమికి ఇదే ప్రధానఅస్త్రమైంది. చివరికి ఇదే చంద్రబాబు విజయానికి గజమాల వేసింది. కొద్దో గొప్పో భూమి ఉన్నప్రతివాడు దీనికి భయపడిపోయాడు. ఇది ఎన్నికలు నెలరోజులుండగా ప్రజల్లో అల్లకల్లోలం లేపింది. దీనిప్రయోజనాల్ని చెప్పడంలో వైసిపి పూర్తిగా వైఫల్యం చెందింది. రిజిస్ట్రేషన్ పత్రాలపై జగన్ ఫొటో ముద్రించడం, సర్వే రాళ్లపై జగన్ ఫొటోచెక్కడం లాంటి చర్యలు ఈఅగ్నికి ఆజ్యం పోశాయి. పడవ మునిగే సమయంలో జగన్ నిద్ర లేచి సర్దే ప్రయత్నం చేసినా అప్పటికే పడవ పూర్తిగా మునిగిపోయింది. అధికారానికొచ్చిన అనుభవజ్ఞుడు, గెలుపు ఓటములు చవిచూసిన యోధుడు, కక్ష, ప్రతీకారంతో జైలుజీవితాన్ని చవిచూసిన నిరపరాధి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టారు. గతంలో తాను చేసిన తప్పులు పునరావృతం కాకుండా, మంచిపాలన అందచేయాలని ఆశిద్దాం. ●

తక్షణ కర్తవ్యం నెరవేరిస్తే, తదుపరి కర్తవ్యం ఏమిటో సులువుగా తెలుస్తుంది.



బైరన్

బంగారం నాణ్యత అగ్నిలో తెలుస్తుంది. మనిషి మంచితనం కష్టంలో తెలుస్తుంది.



జార్జి ఎలియట్

# మండుతున్న కూరగాయల ధరలు

మోటె చిరంజీవి

రోజురోజుకు కూరగాయల ధరలు మండుతున్నాయి. వేసవికాలంలో ఎండలు ఎన్నడూ లేనంత ఉష్ణోగ్రతను ఈ సంవత్సరం చూశాం. ఇప్పుడిప్పుడే ఎండలు తగ్గి చల్లబడుతుందన్నటువంటి తరుణంలో కూరగాయల ధరలు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మామూలుగా అయితే వేసవిలో కూరగాయల ధరలు పెరగడం వర్షాకాలం రాగానే తగ్గడం జరుగుతుంది. ఇప్పుడు అది దానికి విరుద్ధంగా ఎండాకాలంలో ధరలు అంతంత మాత్రంగానే ఉన్నా వర్షాకాలంలో మాత్రం అమాంతంగా పెరిగాయి. కూరగాయలు కిలోకి దాదాపు రూ.80నుండి రూ.100వరకు పలుకుతున్నాయి. కేవలం 15రోజుల వ్యవధిలోనే కొండెక్కి కూర్చున్నాయి. ఉల్లి, టమాటా సహా అన్ని కూరగాయల ధరలు 60 శాతం పెరిగాయి. మే నెలలో ఉల్లికిలో రూ.20ఉంటే ఇప్పుడు రూ.50కి చేరింది. వంకాయ, బెండకాయ, పచ్చిమిర్చి, బీరకాయ, దొండ, గోరు చిక్కుడు, బీన్స్, క్యారెట్, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, క్యాప్సికం వంటివి కూడా అమాంతం పెరిగాయి. 2024 మే నెలలో ఆహార పదార్థాలు, ఆహార ఉత్పత్తుల తయారీ ముడిచమురు, సహజవాయువు, నూనెల ధరలు అమాంతం పెరిగిపోవడమే దీనికి ప్రధాన కారణం. ఇవే కాకుండా ఆకుకూరల ధరలుకూడా భారీగా పెరిగాయి. డిమాండ్‌కు తగ్గట్టుగా సరిపడా ఆకుకూరలు మార్కెట్లోకి రాక ధర భారీగా పెరిగిందని చెప్పొచ్చు. మన రాష్ట్రంలో జనాభాకు ప్రతి యేడాది 38.54 లక్షల టన్నుల కూరగాయలు అవసరమావుతాయి. ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతుందని అంచనా. రాష్ట్రంలో ఒకటి పాయింట్ 30 కోట్లకుపైగా ఎకరాల్లో అన్నిరకాల పంటలు సాగవుతున్నాయి. అందులో కూరగాయలు పంటలు గనుక చూస్తే 3.11 లక్షల ఎకరాలకే పరిమితమయ్యాయి. ఈ కారణంగా జనాభా అవసరాలకు సుమారుగా 19లక్షల టన్నుల దిగుబడి కోసం మనం ఇతర రాష్ట్రాలపైన ఆధారపడాల్సి ఉంటుంది. నిత్యవసర ధరలు వారిపై అదనపు భారాన్ని కూడా మోపుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దిగుబడి లేకపోవడంతో రేట్లు పెరుగుతున్నాయని అంటున్నారు కూరగాయల వ్యాపారం చేసేవారు. వర్షాలు సరిగా పడకపోవడంతో దిగుబడి తగ్గింది. ఈ ధరలు అమాంతం పెరిగాయి. రూ.10 ఉన్నవి రూ.20, రూ.20 ఉన్నవి రూ.40, రూ.40 ఉన్నవి కాస్త రూ.80కి చేరుకున్నాయి. మార్కెట్లో కేజీ బీరకాయ, చిక్కుడు క్యారెట్ వంటివి రూ.100కుపైనే ఉన్నాయి. ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల ధరలు చుక్కలను తాకుతున్నాయి. వంటింట్లో తప్పనిసరైన ఉల్లిగాటు కన్నీరు తెప్పిస్తుంది. టమాటా ధరలు దడ పుట్టిస్తున్నాయి. వర్షాలు సకాలంలో పడక వర్షాకాలంలో కొత్త పంట వేయడంతోపాటు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు ఎక్కువగా పడటం వల్ల దిగుమతి కూడా తగ్గింది. సీజనల్ కూరగాయలు కాకపోవడంతో కూడా ధరలు అమాంతంగా పెరిగాయి. వివిధ జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి దిగుబడి తక్కువగా ఉండడంతో కూడా కూరగాయల ధరలు పెరుగుదలకు కారణం రూ.500 తీసుకెళ్తే వారానికి సరిపడా కూరగాయలు తీసుకువచ్చే పరిస్థితి ఇది వరకుఉంటే, ఇప్పుడు చేతినిండా డబ్బులు తీసుకెళ్లిన సంచి సగానికి కూడా కూరగాయలు రావట్లేదు అంటూ సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు కూడా ముందస్తు ప్రణాళిక ప్రకారం కూరగాయలు పండిస్తేనే సామాన్యులకు ధరలు అందుబాటులో ఉంటాయి. లేకపోతే ధరలను చూసి సామాన్య జనం బెంబేలెత్తవలసిన పరిస్థితి ఉంటుంది. ●

# ప్రజావాక్కు



### కల్తీ మద్యం

గత రాష్ట్రప్రభుత్వం సరఫరా చేసిన నాసిరకం మద్యంతో మద్యానికి బానిసలైన పేద వర్గాల వారు ప్రాణాలు పోగొట్టుకోవడం, తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం జరిగింది. అయిదు సంవత్సరాల్లో ఒక్కసారికూడా ఆమద్యం నాణ్యతా ప్రమాణాలు పరీక్షించిన దాఖలాలులేవు. సరఫరాలో, అమ్మకాల్లో పారదర్శకతలేదు. ఆపైన మద్యం వ్యాపారానికి వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చారు. ఈ మద్యం వ్యాపారం మొత్తం మోసపూరితంగా జరిగినట్లు పత్రికల్లో నిత్యం కథనాలువచ్చాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి చెందిన రాష్ట్రనేతలు సైతం ఈ మద్యం వ్యాపారంలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపించాలని కోరినా ఫలితంలేకపోయింది. ప్రస్తుత ప్రభుత్వం బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని దోపిడీ చేసిన ప్రజాధనాన్ని తిరిగి రాబట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి

ఎపిలోకూటమి ప్రభుత్వం కొలువు తీరింది. విద్యాశాఖ మంత్రిగా నారాలోకేష్ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ప్రాథమికవిద్యారంగానికి శరాఘాతంగాపరిణమించిన ప్రభుత్వ ఉత్తర్వు 117ను రద్దుచేసి, 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే ఉంచాలి. ఈ చర్య ప్రాథమిక విద్యారంగాన్ని పరిరక్షించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. మాతృభాషకు ప్రాధాన్యమిస్తూ మాధ్యమాన్ని ఎంచుకునే హక్కు విద్యార్థికి కల్పించాలి. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10తరగతుల వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించి అందుకు తగిన నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించాలి. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కూటముల విస్తరణ బాట

ఈ మధ్య ప్రాంతీయ కూటములు అది జి20నుండి బ్రిక్స్ వరకు విస్తరణ బాటపడుతున్న నేపథ్యంలో ఎమర్జింగ్ ఎకనామిక్ దేశాలతో కలిసిపోవాల్సి న అవసరం ఏర్పడింది. ఈయూ మీదుగా గేట్‌వేని నిర్మించడం. భారత్ జి7 సదస్సుకు ఆహ్వానం రావడం పశ్చిమ ప్రపంచం భారత దేశానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియచేస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### కొత్తప్రభుత్వం ముందు ఎన్నో సవాళ్లు

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరి తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైలుపై చేయడం అభినందనీయం. అయితే కొత్త ప్రభుత్వంముందు ఎన్నోసవాళ్లు ఉన్నాయి. విభజిత రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైన చంద్రబాబుకి, ఆయన మంత్రివర్గానికి ఇదిచాలా బాధ్యతాయుతకాలం. రాష్ట్రం విడివడి పదేళ్ల గడిచిపోయాక కూడా విభజన హామీలు నెరవేరలేదు. రాష్ట్రం విభజన చట్టంలో పేర్కొన్న విభజన హామీలు చూస్తుండగానే తీవ్రమైన నిర్లక్ష్యానికి గురయ్యాయి. రైల్వేజోను మంజూరు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకనిధులు, వివిధ సంస్థల ఏర్పాటు వంటి కీలక హామీలు నేటికీ నెరవేరలేదు. రాష్ట్ర ప్రభుత్వం తొలినాళ్ల నుంచీ రాష్ట్ర ప్రయోజనాలే ప్రప్రథమ ప్రాధాన్య బాధ్యతగా తలకెత్తుకొని పనిచేయాలి. సమర్థవంతమైన పాలనతో రాష్ట్రంఅస్తవ్యస్తమైన ఆర్థికపరిస్థితిని చక్కదిద్దాలి. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుపూర్తి, నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పన వంటి కీలక బాధ్యతలను నెరవేరుస్తూనే ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### భాషపై పట్టు ఉండాలి

కెజీ టు పీజీ అనేది ప్రభుత్వాలు నిత్యం చెప్పే ప్రాస పదం. భారతదేశం అంతటా రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించే కాన్వెంట్లు ఏమీ లేవు. తల్లిదండ్రులు తమ పిల్లలు చిన్న వయసులో చక్కని ఇంగ్లీషు శబ్దాలు మాట్లాడాలని, కోరుకుంటారు. అంగన్‌వాడీ కేంద్రాలకు బదులు ఎల్‌కెజి, యుకెజి వరకు ఐదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో కాన్వెంట్లను ప్రవేశపెట్టడం మంచిది. ఇంటర్మీడియేట్ విద్యను కార్పొరేట్, ప్రైవేట్ రంగాల నుండి కాపాడాలి. ప్రతి హైస్కూల్‌లో ప్లస్‌ను చేర్చడం మంచిది. హిందీకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రతి ఒక్కరూ మాతృభాషతోపాటు హిందీలో మాట్లాడాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### సిబ్బందిపై దయ చూపండి

2014-19 ప్రభుత్వ కాలంలో నారా చంద్రబాబునాయుడు మోడల్ స్కూల్స్ అభివృద్ధి పట్ల బడ్జెట్‌లో పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి, 2018 డిఎస్సీ ద్వారా రెగ్యులర్ విధానంలో మోడల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులను భర్తీచేసి ఈవ్యవస్థకు ప్రాణం పోశారు. మరలా ఇప్పుడు డిఎస్సీ 2024 నోటిఫికేష న్ ద్వారా టీచింగ్ పోస్టు లను భర్తీ చేయడానికి చర్యలు తీసుకున్నారు.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

# పిడుగుల నుండి రక్షించుకోవడమెలా?

దుంగ జయరామ్

వర్షాకాలం వచ్చేసింది. ఈ కాలంలో పిడుగులు పడే అవకాశాలు ఎక్కువ. ఆకాశంలో మేఘాలలో మెరుపులు ఏర్పడతాయి. కాని వీటిలో కొన్ని మాత్రమే భూమిని తాకుతాయి. ఇలా భూమిని తాకిన మెరుపులే పిడుగుకు కారణమవుతాయి. నీలిరంగు మెరుపులు చాలా ప్రమాదం. ఇరవై ఐదువేల అడుగుల ఎత్తునఉన్న మేఘాలకుపై నుంచి సూర్యరశ్మి అధికంగా తాకినప్పుడు తక్కువ బరువున్న ధనా వేశిత మేఘాలుపైకి వెళ్లి అధిక బరువుండే రుణావేశిత మేఘాలు కిందకి వస్తాయి. ఈ రెండింటి మధ్యదూరం ఎక్కువైనప్పుడు ధనావేశం కొరకు గాలి ద్వారా భూమి వైపు రుణావేశ మేఘాలు వచ్చేక్రమంలో శక్తివంతమైన విద్యుద్ఘాతం ఏర్పడుతుంది. దీనినే పిడుగు అని పిలుస్తారు. క్యుములో నింబస్ మేఘాలు ఎక్కువగా పిడుగులను కలిగిస్తాయి. పిడుగు దాదాపు ముప్పై కోట్ల ఒల్టుల విద్యుత్‌ను కలిగి ఉంటుంది. ఇంటికి వాడే విద్యుత్ కేవలం 230 ఒల్టులతో పోలిస్తే ఇది ఎంత ప్రమాదకరమో ఊహించవచ్చు. కొండ ప్రాంతాలలో రాత్రి తెల్లవారు జామున, మైదానాలలో పగటిపూట, ఎండాకాలంలో సముద్రతీర ప్రాంతంలో అధికఉష్ణోగ్రత కారణంగా ఎక్కువగా పిడుగులు పడతాయని అమెరికాకి చెందిన నాసా తెలిపింది. పిడుగులు మనుషుల, పశువుల మరణంతోపాటు ఆస్తినష్టాన్ని కలిగిస్తాయి. ఎత్తుగా ఉండేచెట్లు, టవర్లు, నీరు అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువపడతాయి. యేటా ప్రపంచంలో సుమారు ఇరవై ఐదు వేల మంది పిడుగు పాటుకు బలవుతున్నారు. ఇక మనదేశంలో నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్టు ప్రకృతివైపరీత్యాల వల్ల సంభవించిన మొత్తం 8060 మరణాలలో పిడుగుల కారణంగానే 35.8 శాతం అంటే 2887 మంది చనిపోయారని నివేదించింది. దేశవ్యాప్తంగా వీటివల్ల యేటా 2000 మందిప్రాణాలుకోల్పోతున్నారు. మొత్తం మరణాలరేటు సంవత్సరానికి ఒక కోటికి 125 మంది అని తెలిపింది. లైట్నింగ్ రెసిలెంట్ ఇండియా క్యాంపెయిన్ 2023 నివేదిక ప్రకారం వీటి సంఖ్య 2019 సంవత్సరం నుండి 2023సంవత్సరం మధ్యలో 53శాతం పెరిగాయి. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, చత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో 300 పెరిగాయని తెలిపింది. మహారాష్ట్రలో పిడుగుల మరణాలలో పెరుగుదల కనిపించింది. పిడుగులు పడడంలో మధ్యప్రదేశ్ మొదటిస్థానంలో, తరువాత రెండు, మూడు స్థానాలలో చత్తీస్‌గఢ్, మహారాష్ట్రలు ఉన్నాయి. పిడుగుపాటు చావులలో 66శాతం పురుషులు, 34 శాతం స్త్రీలు ఉన్నారు. వీరిలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలశాతం వరుసగా నాలుగు, తొంభైఆరు శాతంగా ఉంది. మనదేశంలో వర్షాకాలంలో



47.2 శాతం వేసవికాలంలో 41.5శాతం తరువాత కాలంలో 7.7శాతం పిడుగులు ఏర్పడుతున్నాయి. రైతులు, వ్యవసాయ కూలీలు, వారితో తోడుగా వెళ్లే పిల్లలు, ఆరుబయట పనిచేసే వారు, నీటి గొట్టాలు బిగించేవారు, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసేవారు, వాహనదారులు, పాదాచారులు ఎక్కువగా గురవుతున్నారు. పిడుగుకి గురైన పది మందిలో తొమ్మిది మంది బతికి బయటపడుతున్నారు. కానీ వీరిలో జ్ఞాపశక్తి లోపించడం, తలతిరగడం, తిమ్మిర్లు వంటి లక్షణాలు జీవితాంతం ఉంటాయి. పిడుగుశబ్దం మెదడులోని న్యూరాన్లను బలహీన పరిచి శాశ్వత చెవుడును కలిగిస్తుంది. దీని అధిక కాంతికి అంధత్వం రావచ్చు. పిడుగులు ఎక్కువగా పడడానికి కారణం కాలుష్యం. భూతాపం, అటవీ నిర్మూలన, పర్యావరణ క్షీణత, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత పెరగడం లాంటివని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ప్రపంచ సగటు గాలి ఉష్ణోగ్రతలో ప్రతీ డిగ్రీపెరుగుదలకు పన్నెండుశాతం అధికంగా పిడుగులు పడే అవకాశం ఉందని కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు నివేదించారు. మెరుపు నుండి వచ్చే వేడివలన గాలిలోని నైట్రోజన్ ఆక్సిజన్‌తో కలిసి నైట్రేట్‌లు, ఇతర సమ్మేళనాలు ఏర్పడి ఇవి వర్షంలో కరిగి భూమిలోకి చేరి మొక్కలు పెరగడానికి సహాయపడతాయి. కేంద్ర విపత్తు నిర్వహణశాఖ మార్గదర్శకాల ప్రకారం మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లకూడదు. పొలాల్లో ఉన్నవారు దగ్గరలో ఉన్న భవనానికి చేరుకోవాలి. చెరువులు, నదులకు దూరంగా ఉండాలి. చెట్లకింద ఉండరాదు. కొండల మీద ఉంటే త్వరగా దిగువకు వచ్చేయాలి. ఎత్తైన టవర్లు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి. నదులు, చెరువులలో ఈతకొట్టడం, స్నానం చేకూడదు. క్రేన్లు, ట్రాక్టర్లతో చేసే పనులు ఆపాలి. మోటారు సైకిళ్లమీద ప్రయాణం చేయకూడదు. సెల్‌ఫోన్లలో మాట్లాడకూడదు. బయట ఉన్నప్పుడు నేలమీద నిల్చొని ఉండక కాలివేళ్ల మీద బంతిలా కిందకు వంగి చేతులను చెవులపై ఉంచి నేలపై పరుండాలి. ఇక ఇంట్లో ఉన్నవారు కూడా బాల్కనీలో ఉండకూడదు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను వాడకూడదు. నీటి గొట్టాలను ముట్టకుండా నీటికి దూరంగా ఉండాలి. అన్ని ఎలక్ట్రానిక్ పరికరాలను ప్లగ్ ఆఫ్‌చేయాలి. లేదంటే పాడయ్యే అవకాశాలు ఎక్కువ. పెద్దపెద్ద భవనాలకుపై భాగంలో లైట్నింగ్ కండక్టర్లను ఏర్పాటు చేసుకోవాలి. పిడుగులను ఆపలేకపోయినా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించగలం. విపత్తు నిర్వహణ శాఖ 30 నుండి 40నిమిషాల ముందే పిడుగు పడబోయే ప్రాంతాన్ని గుర్తించి అక్కడ ప్రజల ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు పంపి అప్రమత్తం చేస్తున్నారు. అలాగే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెటియోరాలజీ మొబైల్ ఫోన్ యాప్ దామినిని ప్రవేశపెట్టారు. ఇది ఫోన్‌చుట్టూ కనీసం 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగుల సమాచారాన్ని తెలుపుతుంది. వీటిని పాటించాలి. కేంద్రం పిడుగులను విపత్తుగా పరిగణించదు. అందువలన పిడుగువలన మృత్యువాతపడే వారికి తగినంత ఆర్థిక సహాయం అందడంలేదు. పిడుగుపాటును కూడా విపత్తుగా పరిగణించాలని చాలారాష్ట్రాలు కేంద్రాన్ని కోరుతున్నాయి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఎన్డీయే నేతలు కొందరు మాతో టచ్‌లో ఉన్నారు

## రాహుల్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,జూన్ 18:** కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కూటమి తీవ్ర అసంతృప్తి ఉందని, దానిలోని కొందరు తమతో టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఓ ఆంగ్ల మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఈ మేరకు ఆయన మాట్లాడారు. అధికార కూటమి నేతలు కొందరు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పిన రాహుల్ దానికి సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. మోడీ నేతృత్వంలోని కూటమి మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశం ఉంది. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూల్చేయొచ్చు' అని వ్యాఖ్యానించారు. అలాగే ఎన్నికల వేళ మోడీ చేసి ప్రసంగాలను ఉద్దేశించి విమర్శలు చేశారు. మీరు విద్వేషాన్ని వ్యాప్తి చేసిన దాని ఫలితాలను పొంది ఉండొచ్చు. అయితే ఈ సారి ఆ ఆలోచనను ప్రజలు తిరస్కరించారు. ఎటు వంటి వివక్షలేని పరిస్థితులు ఉంటే. విపక్ష 'ఇండియా' కూటమి నిస్సందేహంగా మెజార్టీ దక్కించుకొని ఉండేదన్నారు. మా చేతులు కట్టేసిన పరిస్థితుల్లో మేం పోరాడాం. అలాంటి సమయాల్లో ఏం చేయాలో ప్రజలకు కచ్చితంగా తెలుసు అని అన్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ స్వయంగా మెజార్టీ సాధించింది. కానీ ఈ సారి మాత్రం 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దాంతో ఏన్డీయే కూటమి పక్షాలపై ఆధారపడక తప్పలేదు. మరోవైపు కాంగ్రెస్ గతంతో పోలిస్తే మెరుగైన ప్రదర్శన చేసింది. ఈ సారి 99స్థానాలు దక్కించుకుంది. ఇండియా కూటమి పార్టీలకు 230 పైగా సీట్లు వచ్చాయి. ఈ క్రమంలోనే రాహుల్ నుంచి స్పందన వచ్చింది.



## మళ్లీ 30 నుంచి ప్రధాని మన్‌కీ బాత్..

**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి చేసే రేడియో ప్రసంగం 'మన్ కీ బాత్' మళ్లీ మొదలు కానుంది. జూన్ 30న 111వ ఎపిసోడ్‌తో ఈ కార్యక్రమం పునఃప్రారంభం అవుతుందని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 'మన్‌కీ బాత్' కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ పడిన విషయం తెలిసిందే. ఎన్నికల కారణంగా కొన్ని నెలల విరామం తర్వాత 'మన్ కీ బాత్' మళ్లీ రానుందని చెప్పడం సంతోషంగా ఉంది. జూన్ 30న ఎపిసోడ్ ప్రసారం కానుంది. ఇందుకు మీ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని పిలుపునిస్తున్నా. మై గవర్నమెంట్ ఓపెన్ ఫోరమ్, నమో యాప్ లేదా 1800 11 7800 ఫోన్ నెంబర్ ద్వారా పౌరులు తమ అభిప్రాయాలను పంచుకోవాలి అని ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ సూచించారు.

# ప్రజ్వల్ తల్లి భవానికి ముందస్తు బెయిల్

**బెంగళూరు, జూన్ 18:** లైంగిక వేధింపు కేసులో నిందితుడు ప్రజ్వల్ రేవణ్ణ తల్లి భవానీ రేవణ్ణకు కర్ణాటక హైకోర్టు ముందుస్తు బెయిల్ మంజూరు చేసింది. లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న ఆర్‌కే.నగర్‌కు చెందిన బాధితురాలి కిడ్నాప్ కేసులో హైకోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చింది. భవానీ రేవణ్ణ సిట్ అడిగిన 85 ప్రశ్నలకు సమాధాన మిచ్చారని కోర్టు తెలిపింది. ఆమె విచారణకు సహకరించడం లేదని సిట్ చెప్పడం సరికాదని కోర్టు పేర్కొంది. తన ఇంట్లో పనిచేసే ఆర్‌కేనగర్‌కు చెందిన మహిళ కిడ్నాప్ కేసులో భవానీ రేవణ్ణ నిందితురాలు. ఆ మహిళ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రజ్వల్ రేవణ్ణ



లైంగిక దాడి కేసులో కర్ణాటక ప్రభుత్వం విచారణ కోసం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మే 31న జర్మనీ నుంచి వచ్చిన ప్రజ్వల్‌ను సిట్ అధికారులు బెంగళూరు ఎయిర్ పోర్టులోనే అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ప్రజ్వల్‌పై సిట్ విచారణ కొనసాగుతోంది.

# 40 విమానాశ్రయాలకు బాంబు బెదరింపు



**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోని 40 విమానాశ్రయాల్లో బాంబులు పెట్టామంటూ దుండగులు బెదరింపు ఈ మెయిల్స్ పంపారు. బాంబులతో ఆయా ఎయిర్‌పోర్టులను పేల్చివేయబోతున్నామంటూ ఆ ఈ మెయిల్స్‌లో హెచ్చరించారు. బెదరింపు ఈ మెయిల్స్ అందుకున్న 40 విమానాశ్రయాల్లో ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం, వడోదర, కోల్‌కతా, జైపూర్ ఎయిర్‌పోర్టులు కూడా ఉన్నాయి. దాంతో ఆయా విమానాశ్రయాల్లో తీవ్రకలకలం చెలరేగింది. దాంతో దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టుల అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్టుల పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ ఎయిర్‌పోర్టుల్లో తనిఖీలు చేపట్టారు. ఆయా ఎయిర్‌పోర్టుల పరిసరాల్లో అణువణువూ క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అదేవిధంగా ఈ ఈమెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఒకే దగ్గర నుంచి వచ్చాయా, వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి ఎంపి ఇంటికి వెళ్లిన మమతా బెనర్జీ

**కూచ్ బెహార్,జూన్ 18:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇవాళ కూచ్ బెహార్‌లో ఉన్న బీజేపీ రాజ్యసభ ఎంపీ అనంత్ మహారాజ్ నివాసానికి వెళ్లారు. సుమారు 35 నిమిషాల పాటు ఆమె ఆ ఎంపీతో ముచ్చటించారు. దీంతో ఈ బేటీకి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్నది. చకాచకా ప్యాలెస్‌కు వెళ్లిన దీదీకి.. నాగేంద్ర రాయ్ వెల్కమ్ పలికారు. సంప్రదాయ స్కార్ఫ్, తమలపాకులను ఆమెకు అందజేశారు. ఎంపీ ఇంటికి వెళ్లడానికి ముందు జిల్లా ప్రధాన కార్యాలయంలో మదనమహన్ ఆలయాన్ని ఆమె విజిట్‌చేశారు. కాంచన్ జంగా రైలు ప్రమాద బాధితులు సిలిగురి లోని మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించేందుకు మమతా బెనర్జీ అక్కడికి వెళ్లారు. దానిలో భాగంగా ఆమె కూచ్‌బీహార్ వెళ్లి బీజేపీ రాజ్యసభ సభ్యుడిని కలిశారు. బెంగాల్ బీజేపీ పార్టీ ఈ భేటీపై ఇంకా స్పందించలేదు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నిక ల్లో కూచ్ బెహార్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగాపోటీ చేసిన నిశిత్ ప్రామా నిక్ సుమారు 40వేలఓట్లతేడాతో టీంఎసీఅభ్యర్థి జగదీశ్ చంద్రబర్మా బసునియా చేతిలో ఓటమి పాలయ్యారు.





# బాలాసోర్‌లో ఉద్రిక్తత..కర్ఫ్యూ విధింపు

**భువనేశ్వర్, జూన్ 18:** బక్రీద్ పర్వదినం సందర్భంగా ఒడిశాలోని బాలాసోర్ పట్టణంలో సోమవారం ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో గత అర్థరాత్రి నుంచి పట్టణంలో పోలీసులు కర్ఫ్యూ విధించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని రహదారులపై బలి ఇచ్చిన జంతువు రక్తాన్ని నిరసిస్తూ ఓ వర్గం ఆందోళనకు దిగింది. అందుకు మరో వర్గం ఆగ్రహించింది. దాంతో ఆందోళన చేస్తున్న వర్గంపై రాళ్ల దాడికి దిగింది. దీంతో ఇరువర్గాలు మధ్య పరస్పరం రాళ్ల దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ప్రజలతోపాటు పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే 20 పోలీసులు వాహనాలు సైతం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘర్షణపై ఒడిశా సిఎం మోహన్ చరణ్ మాఝీ.. జిల్లా కలెక్టర్ ఆశీష్ ఠాక్రేకు ఫోన్‌చేసి ఆరా తీశారు. పరిస్థితులను వెంటనే అదుపులోకి తీసుకురావాలని ఠాక్రేను సిఎం ఆదేశించారు. మరోవైపు బాలాసోర్ మున్సిపల్ పరిధిలో కర్ఫ్యూ విధించామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉందన్నారు. కర్ఫ్యూలో భాగంగా ఇంటర్నెట్ సేవలను సైతం నిలిపివేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్యసేవలకు తప్పించి ఎవరు బయటకు రావద్దని ప్రజలకు జిల్లా యంత్రాంగం ఈ సందర్భంగా సూచించింది.

# వయనాడ్ నుంచి ప్రియాంక పోటీతో కాంగ్రెస్‌లో నయాజోష్

**న్యూఢిల్లీ, జూన్ 18:** కేరళలోని వయనాడ్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ పోటీ చేయడంపై పార్టీ నేతలు, మహిళా ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాన్నే రాహుల్ గాంధీ ఎంచుకోవడంతో కేరళలోని వయనాడ్ నియోజక వర్గంలో త్వరలో జరిగే ఉప ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ ఆరంగ్రేటం చేసేందుకు హస్తం పార్టీ రంగం సిద్ధం చేస్తోంది. ఈక్రమంలో ప్రియాంక పోటీపై స్పందించిన కాంగ్రెస్‌నేతలు, స్థానిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్‌గాంధీ ఇక్కడ లేరనే భావనను ఆమె భర్తీ చేయగలరని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేరళ నుంచి ఆయ నియోజక వర్గాల్లో పోటీ చేసిన మహిళా అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. ఒక వేళ వయనాడ్‌లో జరిగే ఉప ఎన్నికలో ప్రియాంక గెలిస్తే.. 18వ సార్వత్రిక ఎన్నికల్లో కేరళలో గెలుపు పతాకంపై ఎగురవేసి తొలి మహికళా ఎంపీగా నిలువను న్నారు. వయనాడ్ రాహుల్ కంటే ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని స్థానిక పార్టీ నేతలు మీడియా ఎదుట విశ్వాసం వ్యక్తం చేశారు.కాగా.. 2019 నుంచి రాజ కీయాలోలన క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ప్రి యాంక ఏ స్థానంలోనూ ఇప్పటి వరకు పోటీ చేయలేదు. కాంగ్రెస్‌పై అభిమానం చూపుతున్న వయనాడ్ లో తొలిసారి పోటీ చేస్తే కచ్చితంగా విజయం సాధిస్తారని హస్తం పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది.



## తెలంగాణ పార్టీ నేతల హర్షం

**హైదరాబాద్, జూన్18,ప్రభాతవార్త:** ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేయాలనే నిర్ణయంతో తెలంగాణలోకి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతోన్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రియాంక గాంధీ కాలికిబలపం కట్టుకొని తిరగడమే కాకుండా సామన్యుల ఇళ్లలోకి వెళ్ళి వారిని ఆలింగం చేసుకొని వారి యోగక్షేమాలు తెలుసుకొని తెలంగాణ సమాజంకు మరింత చేరువైనారు. హుస్నాబాద్ కిసాన్‌నగర్‌లో రాజయ్య–రమాదేవి దంపతుల ఇంటికి వెళ్ళి ప్రేమతో వారిని ఆలింగనం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో యువతతో కరచాలనం చేయడం సెల్ఫీలు తీసుకోవడంతో ఆమెను తెలంగాణీయులు ఆదరాభిమానాలతో చూశారు. తమ్ముడి కోసం రాయబరేలిలో తన సీటును త్యాగం చేయడంతో ఇంకా ఆమె పట్ల తెలంగాణలో గౌరవం పెరిగింది.తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు మాత్రమే కాదు ఆమె కాంగ్రెస్ సాధారణకార్యకర్తకు దగ్గరైనారు. దీనితో ఆమె లోక్‌సభ ఎన్నికలో తెలంగాణ నుంచి బరిలోదిగాలని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి మొదలు కొని సామాన్య కార్యకర్తవరకు ఒత్తిడి చేశారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్ వంటి సురక్షిత లోక్‌సభ నియోజకవర్గా లను ఎంపిక చేసి పెట్టారు. సోనియాగాంధీ కూడా తెలంగాణ నుంచి పోటీ చేయాలని తీర్మాణం చేశారు. సోనియా కుటుంబం సున్నితంగా తిరస్కరించింది. ప్రియాంకగాంధీ మాత్రం ఎన్నికల బరిలో దిగకుండా ఏడు విడుతలుగా కొనసాగిని ఎన్నికల్లో స్టార్ కాంపైనర్‌గా దేశవాప్యప్తంగా ఎన్నికల ప్రచారంలో బిజిబిజిగా గడిపారు. యుపిఎ తరుపున ప్రచారం ఉరకలెత్తించారు. ఆమె ఎక్కడ నుంచి పోటీ చేయకపోవడంతో తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు నిరుత్సాహనికి గురైనారు. రాహుల్‌గాంధీ రాయబరెలీ నుంచి ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకోవడంతో ఇక కేరళ రాష్ట్రంలోని వయనాడ్ పార్లమెంట్ స్థానంకు ఆయన రాజీ నామా చేయాల్సివుంటుంది. వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంకు ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రియాంక పోటీ చేయడం 18వ లోక్‌సభ నిర్మాణాత్మకవ్యతిరేకతో గేమ్ చేంజర్‌గా ఉంటుందని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తీకరించారు. ప్రియాంక గాంధీకి ముందస్తుగానే శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ప్రియాంక లోక్‌సభలో అడుగు పెట్టాలని దేశవ్యాప్తంగా అణగారినవర్గాల ప్రజలు కోరు కొంటున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయాన్ని స్వాగతించారు. ప్రియాంకగాంధీ కూడా రాహుల్ కంటే అత్యధిక మెజార్టీతో గెలించాలని తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు కోరు కొంటున్నారు. తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రియాంకను చూస్తే ఇందిరాగాంధీని చూసి నట్లుగా భావించుకుంటున్నారు. ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని మోడీకి వ్యతిరేకంగా ఆమె గళం బలంగా వినిపిస్తుందనే నమ్మకం తెలంగాణ కాంగ్రెస్‌లో బలంగా ఉంది.

# ప్రారంభానికి ముందే కుప్పకూలిన వంతెన

## నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే కారణం : ఎమ్మెల్యే



**పాట్నా, జూన్ 18:** బీహార్‌లోని అరారియా జిల్లాలో బాక్రా నదిపై నిర్మించిన బ్రిడ్జిలో కొంతభాగం కుప్పకూలింది. బ్రిడ్జి కూలిన ఘటనపై సిక్తి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ స్పందించారు. నిర్మాణ సంస్థ యజమాని నిర్లక్ష్యంతోనే వంతెన కూలిందని ఆరోపించారు. ఈ ఘటనపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి ప్రారంభానికి నోచుకోకుండానే కుప్పకూలింది. అరారియా జిల్లాలోని సిక్తి, కుర్సకట్టా బ్లాక్‌లను కలిపేం దుకు భారీ వ్యయంతో పదరియా బ్రిడ్జిని నిర్మించారు.

# సైన్యంలో 'స్కిన్ బ్యాంకు'.. తొలిసారి అందుబాటులోకి

**న్యూఢిల్లీ, జూన్ 18:** భద్రత బలగాల సంక్షేమానికి భారత సైన్యం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే మొట్టమొదటిసారి 'చర్మనిధి' కేంద్రాన్ని ప్రారంభించింది. సైనిక సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు కాలిన గాయాలు, ఇతర చర్మ సంబంధిత చికిత్సల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీలోని ఆర్మీ హాస్పిటల్ (పరిశోధన, రెఫరల్)లో స్కిన్ బ్యాంకును ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ సర్జన్లు, ప్రత్యేక సాంకేతిక నిపుణులు సహా అత్యున్నత స్థాయి వైద్య బృందం ఇక్కడ అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. చర్మ సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ, పంపిణీకి ఈ స్కిన్ బ్యాంకు హబ్‌గా పనిచేస్తుందని, అవసరసరమైన సందర్భాల్లో దేశవ్యాప్తంగా ఉన్న సైనిక వైద్యకేంద్రాలకు చేరవేస్తుందని వెల్లడించారు. సాయుధ సిబ్బంది, వారి కుటుంబసభ్యుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల సైన్యం నిబద్ధతకు స్కిన్ బ్యాంకు ఓ నిదర్శమని డిజిఎంఎస్ (ఆర్మీ), కర్నల్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్‌ఖ అరిందమ్ ఛటర్జీ పేర్కొన్నారు. చర్మం విషయంలో ప్రత్యేకంగా కేంద్రం కలిగి ఉండటం ద్వారా రోగులకు అత్యంత అధునాతన చికిత్స అందించగలమని ఆర్మీ హాస్పిటల్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ అజిత్ నీలకంఠన్ తెలిపారు.



### ఏమిటీ స్కిన్ బ్యాంకు?

కాలిన గాయాలు, గ్రహణం మొర్రి, తెగిన చేతులు, వేళ్లు అతికించడం..ఇతరత్రా చికిత్సలకు చర్మం అవసరం అవుతుంది. రోగి శరీరంలోని కాళ్లు, చేతులు, తొడలు తదితర భాగాల నుంచి చర్మం సేకరించి గ్రాఫ్టింగ్ ద్వారా గాయాలైన చోట అమర్చుతున్నారు. అయితే.. రోగి శరీరం నుంచి 15–20 శాతం మాత్రమే ఇలా సేకరించడానికి వీలువుతుంది.అంతకంటే ఎక్కువ కావాల్సి వచ్చినప్పుడు అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలో ఏర్పాటైందే ఈ స్కిన్ బ్యాంకు.

# జి-7 కూటమి అమెరికా ఆధిపత్యం పెంచే పొలిటికల్‌టూల్

## చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్‌జియాన్

**బీజింగ్, జూన్ 18:** ఇటలీ వేదికగా జి–7 దేశాధినేతలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై చైనా విమర్శలు గుప్పించింది. రష్యాకు ఆయుధాలు సరఫరా చేయవద్దని జి–7 దేశాధినేతలు చైనాను హెచ్చరించారు. ఈ మేరకు జి–7 సమ్మిట్‌లో సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దీనిపై తాజాగా చైనా స్పందించింది. జి–7 దేశాల సదస్సు విడుదల చేసిన ప్రకటన అహంకారం, పక్షపాతం, అబద్ధాలతో కూడినదని విమర్శలు చేసింది. సోమవారం చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్‌జియాన్ మీడియాతో మాట్లాడారు. జి–7 దేశాధినేతలు చైనాకు వ్యతిరేకంగా అసత్యాలతో సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆ దేశాలు చేస్తున్న ఆరోపణలు నిజం కాదు. చట్టబద్ధత, నైతికతకు దూరంగా ఉన్నాయి. జి–7 సమ్మిట్ ప్రకటన పూర్తిగా అహంకారం, పక్షపాతం, అసత్యాలతో కూడినది. జి–7 కూటమి ప్రపంచానికి ప్రాతినిధ్యం వహించేది కాదు. ప్రపంచ జనాభాలో ఆ ఏడు దేశాలు కేవలం పది శాతం జనాభాను మాత్రమే కలిగిఉంటాయి. ఆ ఏడు దేశాలు మొత్తం కలిసినా కూడా ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి అందించే సహకారం చైనా కంటే తక్కువ. జి–7 దేశాల కూటమి అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులను స్థిరంగా ఉంచడంలో కీలకంగా వ్యవహరించాలి. కానీ, అమెరికా, పాశ్చాత్య దేశాల ఆధిపత్యాన్ని పెంచే ఒక పొలిటికల్ టూల్‌గా మారింది' అని లిన్‌జియాన్ మండిపడ్డారు.



# ఇకపై జీవిత భాగస్వాముల ఇమ్మిగ్రేషన్ సులభతరం

## శుభవార్త చెప్పిన అమెరికా



వాషింగ్టన్, జూన్ 18: అమెరికా పౌరసత్వం పొందిన వలసజీవులకు అక్కడి ప్రభుత్వం గొప్ప సడలింపు ఇవ్వబోతోంది. సరైన ధృవీకరణ పత్రాలు లేని జీవిత భాగస్వాములకు శాశ్వతనివాస హోదా (గ్రీన్‌కార్డ్) కల్పించే ప్రక్రియ సులభతరం చేయబోతోంది. ఈ మేరకు అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టనున్నారని అమెరికా అధ్యక్ష కార్యాలయం 'వైట్ హౌస్' ప్రకటించింది. అమెరికా పౌరుల్లో చాలా మందికి తలనొప్పిగా మారిన ఈ సమస్యను పరిష్కరించాలని, సులభ ప్రక్రియ ద్వారా శాశ్వత నివాసానికి అనుమతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని వెల్లడించింది. కాగా ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బైడెన్ సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్టు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా అమెరికా శాశ్వత నివాస హోదా పొందినవారు అక్కడ ఉద్యోగం చేయడానికి అనుమతి ఉంటుంది. అంతేకాదు. అమెరికా శాశ్వత నివాస దరఖాస్తు కోసం మూడేళ్ల వరకు అమెరికాలో నివసించే హక్కు కూడా కల్పిస్తారు. ఇక శాశ్వత నివాసం (గ్రీన్‌కార్డు) పొందిన వ్యక్తులు పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా ఇమ్మిగ్రేషన్ విధానాల విషయంలో కఠిన వ్యవహరిం చాల్సిందేనంటూ రిపబ్లికన్ అభ్యర్థి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి హోరెత్తిస్తున్నారు. ఆయనకు ఆలోచనకు విరుద్ధంగా బైడెన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# పదేళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం

## రూ.1కోటి 64లక్షల ఉప్పల్ స్టేడియం కరెంట్ బిల్లు చెల్లింపు

## సిఎండీకి చెక్ అందజేసిన హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు

**హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త:** పదేళ్లుగా తెలంగాణ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ఎస్‌పిడిసిఎల్)లో నడుస్తున్న విద్యుత్ వివాదానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్ రావు, కార్యదర్శి దేవరాజ్ నేతృత్వంలోని కార్యవర్గం శాశ్వత ముగింపు పలికింది. 2015 లో పురుడు పోసుకున్న ఈవిద్యుత్ జగడానికి తమ కార్యవర్గం శుభం కార్డు వేసిందని జగన్మోహన్‌రావు వెల్లడించారు. సుమారు రూ.1.64 లక్షల విద్యుత్ బిల్లు బకాయిగా ఉండగా.. ఐపిఎల్ సమయంలో తొలుత రూ.15లక్షలు చెల్లించామని చెప్పారు. మిగిలిన మొత్తం 4–5వాయిదాల్లో చెల్లిద్దామని అలోచన చేసినా హెచ్‌సిఏ పేరు ప్రతిష్టలను దృష్టిలో పెట్టుకుని ఒకేసారి అంతా చెల్లించామన్నారు. ఈమేరకు మంగళవారం మింట్‌కాంపౌండ్ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీకి రూ.1,48,94,521ల మొత్తాన్ని చెక్ రూపంలో అందించినట్లు చెప్పారు.



**అధికారులపై చర్యలు తీసుకోవాలి...** ఐపిఎల్ సందర్భంగా విద్యుత్ బిల్లు పెండింగ్‌లో ఉందనే కారణంలో క్రికెటర్లు ప్రాక్టీస్ చేస్తుండగా కరెంట్ కట్‌చేసి, హైదరాబాద్ ,తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఎండీ ఫరూఖీని జగన్‌మోహన్‌రావు కోరారు. పదేండ్ల కిందట పురుడుపోసుకున్న ఈసమస్యకు తమను బాధ్యులను చేస్తూ ఐపిఎల్ సమయంలో కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో క్రికెటర్లు ఇబ్బంది పడటంతోపాటు జాతీయ స్థాయిలో ఈవిషయం సంచలనమైందని,ఇందుకుబాధ్యులైన వారిపై విచారణ జరిపి, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జపాన్‌లో బాలూ జయంతి వేడుకలు

## భారత కళా సంఘం ఆధ్వర్యంలో గీతాంజలి బాలూ పాటలను ఆలపించిన భారతీయ గాయనీ గాయకులు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ గాయకులు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు జపాన్ టోక్యో లోని నిషికసాయి ప్రాంతంలో భారత కళా సంఘం నిర్వహణలో నూతి మాధవ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జూన్ 16 బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా సుమారు 20 మంది భారతీయ గాయనీ గాయకులు తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం మరియు హిందీ భాషలలో ఆయన పాడిన అనేక పాటలను పాడి బాలసుబ్రహ్మణ్యంకు గీతాంజలి పేరుతో నివాళులర్పిం చారు. దాదాపు రెండు వందల మంది శ్రోతలు పాటలను విని పరవశించారు. భారతీయులు ఎక్కువగా నివసించే ప్రాంతం కావటంతో అందరూ ఒక్కచోట చేసి బాలూగారి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

జపాన్ టోక్యో లోని నిషికసాయి ప్రాంతంలో జరిగిన ఎస్‌పి బాల సుబ్రహ్మణ్యం జయంతి దీక్షలో గీతాంజలి కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ గాయకులు



# అమెరికాలో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌నే దోచుకున్న దొంగ!

**వాషింగ్టన్, జూన్ 18:** అమెరికాలో ఓ దుండగుడు ఏకంగా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌నే దోచుకున్నాడు. కారు ఆపి గన్‌తో బెదిరించి బ్యాగ్ ఎత్తుకెళ్లాడు. వెంటనే తేరుకున్న ఏజెంట్ ఆ దొంగపైకి కాల్పులు జరిపాడు. ప్రెసిడెంట్ జో బైడెన్ కాలిఫోర్నియా పర్యటన సందర్భంగా చోటు చేసుకుందీ ఘటన. అధ్యక్ష ఎన్నికల కోసం ప్రెసిడెంట్ బైడెన్ కాలిఫోర్నియాలోని టస్టిన్‌లో ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. బైడెన్ పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏర్పాట్లలో స్థానిక పోలీసులతో పాటు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కూడా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఓ ఏజెంట్ తన డ్యూటీ ముగిశాక కారులో ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఓ ఆగంతకుడు కారు ఆపి గన్‌తో ఏజెంట్‌ను బెదిరించాడు. ఆపై కారులో ఉన్న బ్యాగ్ తీసు కుని ఉడా యించాడు. ఏజెంట్ తేరుకుని పారి పోతున్న దొంగపై కాల్పులు జరిపాడు. అయితే దొంగ పట్టుబడలేదని సమాచారం. ఏజెంట్ కాల్పుల్లో దొంగ గాయపడ్డాడా? లేదా? అనేది కూడా తెలియరాలేదు. ఈ విషయంపై సీక్రెట్ సర్వీస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. పోలీసులు మాత్రం టస్టిన్‌లో ఓ ఏజెంట్ దోపిడీకి గురయ్యారని, గన్‌తో బెదిరించిన దుండగుడి గురించి గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు.



# ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు ఇవిఎంలపై జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఫర్నిచర్ చోరుడు వైఎస్ జగన్మోహనరెడ్డి : ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్**



టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూన్ 18, ప్రభాతవార్త :** ప్రజాతీర్పు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు ఇవిఎంలపై జగన్మోహనరెడ్డి వ్యాఖ్యలు చేయటం హాస్యాస్పదమని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఫర్నిచర్ చోరుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అంటూ ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. మంగళవారం నేతలు మీడియాతో మాట్లాడారు. ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ అత్యధిక స్థానాల్లో తాను గెలిచినప్పుడు ఇవిఎంల పనితీరులపై పెదవి విప్పని జగన్‌రెడ్డి ఇప్పుడు ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఆడలేక మద్దెలోడు అన్న చందాన జగన్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. రూ.560 కోట్ల రూపాయలతో రుషికొండపై నిర్మాణాలు చేయటం గురించి ప్రజలే విమర్శిస్తున్నారన్నారు. ప్రజావేదికను అధికారంలోకి రావటంతోనే కూల్చివేసిన జగన్‌రెడ్డి నేడు రుషికొండపై విలాసవంతమైన నిర్మాణాలు చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతూ తాను మాత్రం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని తన ఇష్టం వచ్చినట్లు వ్యయం చేయటాన్ని ఎవ్వరూ సమర్ధరించరన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారని, చంద్రబాబు నాయుడు వ్యవస్థలను గాడిలోపెట్టటం, పోలవరం ఆంధ్రప్రదేశ్ రైతులకు జీవనాడి వంటిదని, ఈప్రాజెక్టును పటిష్టంగా నిర్మించి రైతులకు అంకితం చేస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలుచేసిన ఫర్నిచర్‌ను కూడా వదలకుండా చోరీచేయటం, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాధనాన్ని లూటీ చేసినా అవి చాలవన్నట్లు ఫర్నిచర్‌ను కూడా దొంగతనం చేయటం దిగజారుడుతనమని ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ తీవ్ర ఆరోపణలుచేశారు. తాను ఓడిపోయిన తర్వాత జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్య విలువలు గుర్తుకు వచ్చాయా అంటూ జగన్‌మోహనరెడ్డి వ్యాఖ్యానానికి రఘురామ్ టీట్‌చేశారు. రాష్ట్ర ప్రజలు నిన్ను మనిషిగా కూడా లెక్కవేయడం లేదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని మనిషిగా మారుతావని ఆశిస్తున్నానంటూ జగన్‌కు ట్యాగ్ చేసి వీడియోను రఘురామ్ పోస్టుచేశారు. జగన్‌రెడ్డి ఇంట్లోని ఫర్నిచర్, విలువైన వస్తువులను ప్రభుత్వానికి లెక్కచెప్పాలని డిమాండ్‌చేశారు. అధికారంలో ఉండగా తాడేపల్లి క్యాంపు కార్యాలయాన్ని సచివాలయ ఫర్నిచర్‌తో నింపేసిన జగన్‌రెడ్డి తన పదవి ఊడిపోయాక తన వద్దగల ప్రభుత్వ ఫర్నిచర్‌ను తిరిగి ప్రభుత్వానికి అప్పగించకుండా సొంతింట్లో సకల సౌకర్యాలు అమర్చుకుని ప్రజాధనాన్ని లూటీ చేశారని ధ్వజమెత్తారు. దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ తన వద్ద ప్రభుత్వ ఫర్నిచర్ ఉన్నదని, దాన్ని తీసుకువెళ్ళాలని, లేకుంటే వాటి విలువ కడితే అంత డబ్బు తాను చెల్లిస్తానని లేఖరాస్తే, లేఖను పక్కనపెట్టి ఫర్నిచర్‌ను దొంగతనం చేశారని నిందలువేసి, కేసులు కట్టి వేధింపులకు గురిచేసి చివరికి ఆత్మహత్య చేసుకునేలా చేసిన జగన్మోహనరెడ్డి ఇప్పుడు కోట్లాది రూపాయల విలువైన ఫర్నిచర్‌ను సిగ్గులేకుండా తనవద్దే ఉంచుకోవటం నీచాతినీచమని విమర్శించారు. జగన్ క్యాంపు నివాసానికి సెక్యూరిటీ, ఫర్నిచర్ రూపేణా రూ.15.65 కోట్ల ప్రజాధనాన్ని వ్యయంచేసి లూటీచేశారని అన్నారు. చేసిన తప్పును ఒప్పుకుని ఫర్నిచర్‌ను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని ఆయన డిమాండ్‌చేశారు.

# పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారధి మీరే

**- మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షునిగా కీలక బాధ్యతలిచ్చాం**
**- సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి**
**- రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుతో అధినేత చంద్రబాబు**



టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన పల్లా శ్రీనివాసరావు యాదవ్

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాసరావు నుద్దేశించి సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లిలోని సిఎం చంద్రబాబును రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడారు. నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించామని, సమర్ధంగా నిర్వహించాలన్నారు. అధికారంలో ఉన్నపుడు ప్రతికార్యకర్తను దగ్గర చేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలన్నారు. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలని అన్నారు. బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ వర్గాలనుంచి యువతను [illegible] యాల్లోకి స్వాగతించాలన్నారు. జాతీయ అధ్యక్షునిగా పార్టీ పరంగా, ముఖ్య మంత్రిగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని అన్నారు. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి, ప్రభుత్వానరికి మధ్య వారధిగా నిలవాలన్నారు. పార్టీపరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తానని చంద్రబాబు తెలిపారు. సీనియర్ల సూచనలు, జూనియర్ల, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. వచ్చే నెల నుంచి పార్టీమెంబర్‌షిప్ డ్రైవ్‌కూడా పున: ప్రారంభించాలని అన్నారు. వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పనిచేసి కార్యకర్తల్ని నియమించి గౌరవించాలన్నారు.

అదే సమయంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు ఇవ్వాలని సిఎం చంద్రబాబు సూచించారు.

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్యే నారాలోకేష్‌ను టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని, మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలని పేర్కొన్నారు.

# విజయవాడలో యువ రచయితల సమ్మేళనం

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** ఈఏడాది చివరల్లో విజయవాడలో యువరచయితల సమ్మేళనం నిర్వహించనున్నట్లు కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధానకార్యదర్శి డాక్టర్ జివి.పూర్ణచందులు ఒక్రపకటనలో తెలిపారు. యువతీ యువకుల్లో సాహిత్యాభిమాన్ని, భాషాభిమానాన్ని పెంపొందించే లక్ష్యంతో డిసెంబర్ 28, 29తేదీల్లో జరిగే ఈసభల్లో 40ఏళ్ళలోపు వయసున్న యువరచయితలకు కార్యశాల నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యశాలలో యువరచయితలకు పద్యరచన, వచన కవిత, కథా, నవలా రచన, గేయాలు, గజల్స్, నాటకరచన, వ్యాసరచన, పరిశోధన తదితర అంశాలపై శిక్షణనిస్తామన్నారు. యువరచయితల సమ్మేళనంలో అన్ని వయసుల వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఇందులో పాల్గోనేవారు రూ.500రుసుముగా చెల్లించాలన్నారు. ఈసమ్మేళనంలో పాల్గొనే వారికి రెండురోజులపాటు అల్పాహారం, భోజనం అందిస్తామన్నారు. విద్యార్థులకు ప్రవేశం ఉచితమని చెప్పారు. ఆసక్తికల రచయితలు 9391238390లో సంప్రదించాలని సూచించారు.

# దుర్గమ్మ ఆలయంలో నిత్యాన్నదానానికి విరాళం



రాత్రిపూట అన్నప్రసాద పంపిణీలో భక్తులతో ముచ్చటిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, జూన్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్న దాన పథకానికి విశాఖ పట్నానికి చెందిన సాధనాల హిమవర్షిణి, మరియు కుటుంబసభ్యులు రు. 1,00,000ల విరాళాన్ని మంగళ వారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు.

**- గానామృతంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా మంగళవారం నెల్లూరుకు చెందిన గానం అకాడమి కి చెందిన మల్లాది అనూష బృందం గానామృతంతో దుర్గమ్మకు నీరాజనం పలికారు. వర్ణం వసంత, శివానంద కామవర్ధిని, సరసీరుహాసన, సుధామయి, భోశంభో వంటి కీర్తనలను వీనుల విందుగా గాత్రకచేరి సాగింది. రాయప్రోలు సుబ్రహ్మణ్యం వయోలిన్, రామాలయం ఈశ్వర్‌పాయ్ మృదంగం, సురభి సంగీత్ సౌరభ్ కీబోర్డుతోనూ సహకరించారు.

**- అన్నప్రసాద పంపిణీపై భక్తులతో ముచ్చటించిన ఇఓ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యం రాత్రిపూట కూడా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు మంగళవారం పాల్గొని భక్తులతో ముచ్చటించారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

# గృహనిర్మాణాలను సత్వరమే పూర్తిచేయాలి: మంత్రి సారధి



**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిర్మాణదశలో ఉన్న గృహాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబందాలశాఖ మంత్రి కె.పి.సారధి అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడలోని గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణదశలో ఉన్న గృహాలను పరిశీలించి, వాటి స్థితిగతులను తెలుసుకోవాలని సూచించారు. ఈగృహాలను సత్వరమే పూర్తిచేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్దిదారులు ఇబ్బందులు తెలుసుకుని వాటిని సరిచేయాలన్నారు. గృహనిర్మాణాలను పూర్తి చేసేందుకు తగిన సిబ్బందిని నియమించుకోవాల్సి ఉందన్నారు. ఇతర శాఖలో పనిచేస్తున్న సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకురావటంతోపాటు, రిటైర్ అయిన సిబ్బందిని, తాత్కాలిక పద్దతిలో కొత్తవారిని నియమించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది నియామకంపై నివేదిక రూపొందిస్తే ముఖ్యమంత్రితో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆప్షన్-3 కింద నిర్మాణలు చేపడుతున్న గుత్తేదారులతో సమావేశం నిర్వహించి సత్వరమే గృహనిర్మాణాలు పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్‌జైన్, ప్రత్యేక కార్యదర్శి మహమద్ దివాన్ మైదెన్, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా, తదితరులు పాల్గొన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి కార్యాలయానికి వచ్చిన సారధికి అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

# కేజీహెచ్‌లో అగ్నిప్రమాదం తప్పిన ప్రాణాపాయం

**విశాఖ క్రైం- ప్రభాతవార్త** ప్రముఖ కింగ్ జార్జి ఆసుపత్రిలో సోమవారం అర్థరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. సీఎస్‌ఆర్ బాక్ మూడో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. అయితే దట్టంగా పొగ అలము కోవడంతో వెంటనే సిబ్బంది అప్రమత్త మయ్యారు. సిబ్బంది రోగులను హుటాహుటిన పక్క వార్డుకు తరలించారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. సీఎస్సార్ బ్లాక్ ఐసియూ వార్డులోని వెంటిలేటర్ బ్యాటరీ పేలడంతోనే ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారు. రాత్రి విధుల్లో ఉన్న వైద్యులు హుటాహుటిన అక్కడికి చేరుకుని వార్డులో ఉన్న ఏడుగురు రోగులను పిల్లలు, సర్జికల్ ఐసియూకి తరలించారు. తర్వాత వెంటిలేటర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. అగ్ని మాపక శాఖ అధికారులు వచ్చే సరికి మంటలు అదుపులోకి వచ్చాయి. కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డా.శివానంద ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ రోగులందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

# అక్రమంగా తరలిస్తున్న బాలురను రక్షించిన బాలల సంరక్షణాధికారి



**నెల్లూరు టౌన్, జూన్ 18, ప్రభాతవార్త** నెల్లూరు రైల్వేలైన్ మార్గం గుండా వెస్ట్ బెంగాల్ నుంచి కాట్పాడికు వెట్టిచాకిరి చేయించేందుకు అక్రమంగా ఐదు మంది బాలలను రైలులో తరలిస్తుండగా నెల్లూరు స్టేషన్‌లో రైలు ఆపి ఐదు మంది బాలలను జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ స్వాధీన పరుచుకున్నారు. సేకరించిన సమాచారం మేరకు మంగళవారం ఈ సమాచారం జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్‌కు చైల్డ్ లైన్ ద్వారా సమాచారం అందింది. వేణు వెంటనే ఆయన తన సిబ్బందితో కలిసి నెల్లూరు రైల్వే అధికారులు సహాయంతో ఐదు మంది బాలలను గుర్తించి స్వాధీనపరుచుకున్నారు. మంగళవారం వెస్ట్ బెంగాల్ నుండి తమిళనాడు రాష్ట్రం కాట్పాడికు వెళ్లే రైలులో 5 మంది బాలల్లో ఇద్దరు వెస్ట్ బెంగాల్‌కి చెందిన వారు కాగా ముగ్గురు ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారు. నెల్లూరు ఆర్పిఎఫ్ సహకారంతో నెల్లూరు రైల్వే స్టేషన్‌లో రైలును ఆపి అక్రమంగా తరలిస్తున్న ఐదు మంది బాలలను గుర్తించి పట్టుకోవడం జరిగింది. సంజర్, బెరా, శిబ్బు ప్రసాద్ బేర, పుబ్బి ఆసుకర్‌దాస్, ముఖోష్ హోసాద, శిల్ అసాద్‌లు గుర్తించారు. ఈ ఐదు మంది సొంత ప్రాంతాలు వెస్ట్ బెంగాల్ మరియు ఒరిస్సా రాష్ట్రాలు, సుబేదేద్ సింగ్, జి.పెరుమాళ్ ముఠా రోజు కూలి నిమిత్తం ఈ ఐదు మంది బాలలను తీసుకొని బేల్దారు పనిలో పెట్టుకొని రోజుకు కూలి రూ.300లు చొప్పున మాట్లాడి తీసుకొని వెళ్లి కాట్పాడిలో పని చేపించుకుంటున్నారు. బాలలు అక్కడికి వెళ్లి సెంట్రింగ్ పనులు చేస్తామని తెలిపారు. నెల్లూరు ఆర్‌పీఎఫ్ ఈ మేరకు కేసు నమోదు చేసి ఐదు మంది బాలలను నెల్లూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి చైల్డ్, పోలీసు హోమ్(క్యాప్)లో చేర్పించారు.

## స్వరూపానంద సెక్యూరిటికి మంగళం

**స్వామి భద్రతకు నెలకు రూ.20 లక్షల ప్రభుత్వ ధనమా? రాష్ట్రంలో పేరున్న, ఆదరణ ఉన్న స్వాములకు లేని భద్రత ఈయనకెందుకు?**
**పోలీసు పికెట్ తొలగింపునకు ఆదేశాలు**

**విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త** ఆధ్యాత్మిక స్వామిగా గాక రాజకీయ స్వామిగా పేరుగాంచిన చినముషిడివాడ శారదాపీఠం స్వరూపానందకు వైసీపీ ప్రభుత్వం కల్పించిన కేటగిరి స్థాయి భద్రత తొలగిపోనుంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆస్థాన గురువుగా పేరుపడిన స్వరూపానంద వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ రేంజ్లో రెచ్చిపోయారు. ఆయన అక్రమాలు అన్యాయాలపై విచారణకు సిద్ధమవుతున్న కూటమి ప్రభుత్వం అందులో భాగంగా ముందుగా భద్రతను తొలగించనుంది. నలుగురు గన్‌మేన్లు, ఆరుగురు సిబ్బందితో పికెట్ రాజు తలచుకుంటే.. అన్నట్టుగా జగన్ ప్రభుత్వంలో ఎచ్చులకు పోయి నలుగురు గన్‌మేన్లు, ఆరుగురు సిబ్బందితో స్వరూపా గానంద పెందుర్తి పీఠం వద్ద పికెట్ పెట్టించుకున్నారు. 24గం.లు వీరు ఇక్కడ కాపలా చేయాల్సిందే. ఒక ఎస్ఐ ఈ పికెట్టుకు ఇన్‌చార్జిగా ఉండి పర్యవేక్షిస్తారు. దీనికి అదనంగా ప్రోటోకాల్ కారు (బుగ్గకారు) ఉంటుంది.

## రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ కార్యనిర్వాహక చైర్మన్‌గా న్యాయమూర్తి దుర్గాప్రసాద్



**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు నియమితులయ్యారు. దుర్గాప్రసాదరావును నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు మంగళవారం న్యాయసేవాధికారసంస్థ సభ్య కార్యదర్శి యం.బబిత ఒక్రపకటనలో తెలిపారు.

# పోలవరం ఆలస్యానికి చంద్రబాబే కారణం



**విజయ వాడ, జూలై 18, ప్రభాత వార్తప్రతినిధి:** అబద్దాలను, విష్ప చారాన్ని చేయడంలో చంద్రబాబు దిట్టని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.పోలవరం వెళ్ళి వచ్చిన ఆయన కాలంలో జరిగిన పనులు,సీఎం జగన్ హయంలో జరిగిన పనులు గమనించి చంద్రబాబు నివ్వేర పోయారన్నారు.జగన్ హయంలో ప్రాజెక్ట్ ఎంత పకడ్బందిగా ఒక క్రమ పద్దతి నిర్మాణం జరిగిందో గుర్తించి ఆశ్చర్యపోయాడన్నారు.అతని ప్రభుత్వంలో ఎటువంటి నిర్వాకాలు జరిగాయో గుర్తించాడన్నారు.దాంతో నిజాలు చెప్పలేక మళ్ళీ అబద్దాలు చెబుతున్నాడన్నారు.బాబు హయంలో కట్టిన డయాఫ్రమ్ వాల్ కూలిన పోవడానికి జగన్ ప్రభుత్వం అన్నట్లుపైకి బాబు చెబుతున్నారన్నారు.పోలవరం ద్రోహి చంద్రబాబేనన్నారు.2018లోపే పోలవరం పూర్తి చేస్తామని,75శాతం ప్రాజెక్టు పూర్తయిందని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు మరో నాలుగేళ్ళ ప్రాజెక్టు పూర్తి చేస్తామంటున్నారు.చంద్రబాబు నాసిరకంగా డయా ఫ్రమ్‌వాల్ నిర్మించి,ఆ తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసారన్నారు.తమ ప్రభుత్వ పాలనలో కాఫర్ డ్యామ్‌లు,స్పిల్‌వేల నిర్మాణాలు జరిపామని వివరించారు.,పోలవరం ఆలస్యానికి కారణం చంద్రబాబు కారణమన్నారు.

## కవితను పరామర్శించిన మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 18:** ఢిల్లీ మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయి మూడు నెలలు కావస్తోంది. తిహార్ జైలులోని 6 క్లాంప్లెక్స్‌లో కవిత 80 రోజులుగా ఉంటున్నారు. మంగళ వారం ఉదయం 9 గంటలకు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ తీహార్ జైలులో ఎమ్మెల్సీ కవితతో ములాఖత్ అయ్యారు. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ మద్యం కేసులో కవితను ఈడీ అరెస్ట్ చేయగా ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. బిఆర్ఎస్ నేతలు అప్పుడప్పుడు తిహార్ జైలుకు వెళ్లి ఆమెను పరా మర్శించి ధైర్యం చెప్పి వస్తు న్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం సబితా ఇంద్రారెడ్డి,సత్యవతి రాథోడ్ వెళ్లారు. గతంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బాల్క సుమన్ కూడా కవితను కలిసిన విషయం తెలిసిందే. కాగా,రెండు రోజుల క్రితం కవితను ఆమె సోదరుడు,మాజీ మంత్రి కెటిఆర్ కలిశారు. అంతేగాక, కవితతో కెసిఆర్, కుటుంబ సభ్యులు ఫోన్‌లో మాట్లాడుతున్నారు. కవిత యోగ క్షేమాలపై ఆరా తీస్తున్నారు. కాగా. లిక్కర్ పాలసీ,ఈడీ,సిబిఐ కేసుల్లో అరెస్టయిన కవిత తీహార్ జైలులో ఉంటున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో కవితను మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. 10 రోజుల ఈడీ కస్టడీ తర్వాత,మార్చి 26న,ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు కవితను జ్యుడీషియల్ కస్టడీకి ఆదేశించింది. కవిత జ్యుడీషియల్ కస్టడీని కోర్టు 14 రోజులకు ఒకసారి పొడిగించింది. తీహార్ జైలులో జ్యుడీషి యల్ కస్టడీలో ఉన్న కవితను సిబిఐ అధికారులు ఏప్రల్ 11న అరెస్ట్ చేశారు.

## రాష్ట్రపట్టణ మౌలిక వసతుల నిర్వహణాసంస్థ విభాగాధిపతి రాజీనామా

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రపట్టణ మౌలిక వసతుల నిర్వహణాసంస్థ విభాగాధిపతి రాహుల్‌రెడ్డి రాజీనామా చేసారు. రాహుల్‌రెడ్డి మంగళవారం తన రాజీనామా పత్రాన్ని సంబందిత అధికారులకు పంపించారు. కాగా గత ప్రభుత్వ హాయాంలో కీలకంగా వ్యవహరించిన రాహుల్‌రెడ్డిపై పలు ఆరోపణలు రావటంతో ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపేందుకు సన్నద్ధం అవుతుండగా, రాహుల్‌రెడ్డి రాజీనామా చేయటం గమనార్హం.

# రెండు రియల్ ఎస్టేట్ కంపెనీలకు 'రెరా' షోకాజ్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 18:** సొనెస్టా ఇన్ఫినిటి,హస్తిన రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులపై షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు 'రెరా' అథారిటీ అధికా రులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోనెస్టా ఇన్ఫినిటీ ప్రమోటర్ గచ్చిబౌలి కేర్ హాస్పిటల్ వెనుక ఉన్న జయభేరి ఫైన్ కాలనీలో స్కై విల్లాస్ నిర్మాణాలకు 'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండా సోషల్ మీడియా ద్వారా బ్రోచర్ విడుదల చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి నట్లు గుర్తించామని పేర్కొన్నారు. అదే విధంగా హస్తిన రియాల్టీ ప్రైవేటు లిమిటెట్ ప్రమోటర్స్ 'బ్రిస్సా' ప్రాజెక్టు పేరుతో బ్రోచర్ విడుదల చేసి వెబ్‌సైట్, సోషల్ మీడియా ద్వారా ప్రజలను, కొనుగోలుదారులను ఆకర్శించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించిందని చెప్పారు.

# హిందువులకో నీతి.. ముస్లింలకో నీతా?

**టెలిఫోన్ ట్యాపింగ్‌లో పట్టినగతే మెదక్ పోలీసులకు తప్పదు**
**చేతనైతే డ్యూటీ సరిగ్గా చేయండి.. లేకుంటే సెలవు పెట్టి వెళ్లండి**
**నిజాం నవాబు సైన్యాన్ని కారంపొడితో ఉరికించిన గడ్డ ఇది**
**ఆరిఫ్‌ను డిశ్చార్జ్‌చేసి అదుపులోకి తీసుకోవాలి: మెదక్ ఎంపి రఘునందన్‌రావు**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 18, ప్రభాతవార్త:** టెలిఫోన్ ట్యాపింగ్‌లో పింక్ యూనిఫామ్ వేసుకుని ఎగిరిన పోలీసులకు పట్టిన గతే మెదక్ పోలీసులకు పడుతుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని సబ్‌జైల్‌లో ఉన్న బిజెపి నాయకులను కలిశారు. అనంతరం మెదక్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన 14 మందిని విడుదల చేయాలని ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ బాలస్వామి దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు కోర్టు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ అల్లర్ల విషయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలో ఉదయం 11.30 గంటలనుండి స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదన్నారు. ఓవర్గం సభ్యులు మహిళా ఏఎస్ఐని బూతులు తిడితే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోలేని అచేతన పరిస్థితుల్లో పోలీసు వ్యవస్థ ఉందని, ఇంతకంటే దుర్మార్గమైన పరిస్థితి ఉండదన్నారు. మహిళా ఏఎస్ఐని తిట్టిన వారిని పట్టుకుని ఉంటే మీ ఒంటిమీద ఉన్న యూనిఫాంకు విలువ ఉండేదని మెదక్ సిఐకి వార్నింగ్ ఇచ్చారు. చట్టం ముందు అందరూ సమానం అనే మాటను మేం గౌరవిస్తున్నామని, కానీ పోలీసులు మాత్రం గౌరవించడం లేదని విమర్శించారు. ఎవరి మెహర్బానీ కోసమో, ఎవరి ప్రమోషన్ల కోసమో, ఎవరిని కాపాడుకోవడం కోసమో పోలీసులు చేస్తున్న కుట్రను ప్రజల ముందు చర్చకు ఉంచాలనే ఉద్దేశంలోనే కోర్టు ప్రాంగణంలో మాట్లాడడం జరుగుతుందన్నారు.

సభ్య సమాజం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, హిందువులకో నీతి, ముస్లింలకో నీతి అన్నట్లుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అల్లర్లలో ముస్లింలను పట్టుకోకుండా హిందువులను పట్టుకుంటున్నారని, తాజాగా మరో 14 మందిన పట్టణ పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. గాయపడిన ఆరిఫ్ అనే వ్యక్తి ఏ ఆసుపత్రిలో ఉన్నాడని ప్రశ్నించారు. మెదక్ లో ప్రభుత్వ దవాఖానలో ఉండాల్సిన ఆరిఫ్ ఎక్కడో ఉన్నట్లు చెప్పడం సరికాదన్నారు. వెంటనే ఆరిఫ్‌ను డిశ్చార్జి చేసి అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న పిల్లలను ఆధార్ కార్డులు, ఫోటోలు ఈరోజు ఎక్కడున్నారని, మెదక్‌లో ఉన్న ఇద్దరు సీఐలకు అదే పరిస్థితి వస్తుందని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్‌లో పింక్ యూనిఫామ్ వేసుకున్న పోలీసులు చాలా ఎగరారని ఈరోజు వాళ్లు శ్రీకృష్ణ జన్మస్థానంలో ఉన్నారనేది ఆలోచించాలన్నారు. తొందరపడి తప్పులు చేస్తే తీసుకొని రావాలని బెదిరింపులకు పాల్పడితే భయపడేది ఎవరు లేరని తెలిపారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ గడ్డ చాలా చూసి ఇక్కడి వరకు వచ్చిందని గుర్తుచేశారు. ఏమీ లేనప్పుడే నిజాం నవాబు సైన్యాన్ని కారంపొడితో ఉరికిచ్చిన చరిత్ర ఈ గడ్డకు ఉందని గుర్తుచేశారు. పోలీసులు డ్యూటీ చేస్తే సరిగ్గా చేయాలని, చేతకాకుంటే లీవ్ పెట్టి వెళ్లాలని హెచ్చరించారు. మెదక్ పోలీసులు అత్యుత్సాహ పడుతున్నారని, టెలిఫోన్ ట్యాపింగ్‌లో ఉత్సాహపడ్డ పోలీసులు మెదక్ పోలీసులు కూడా శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్తారన్నారు. మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న 14 మందిని విడిచిపెడితే ఎస్పి ఆఫీస్‌నుంచి ఇంటికి వెళ్తామని, లేకుంటే టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న 14 మందిని బరాబర్ విడిపించుకు పోతామన్నారు. చట్టాలు తెలుసని, దేనికి భయపడేది లేదన్నారు. కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో బిజెపి చేతుల్లో ఐజి రంగనాథ్ భంగపాలయ్యారని తెలిపారు. తప్పుచేసిన వాళ్లను శిక్షించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

# రేవంత్‌రెడ్డి, కెసిఆర్, బండి సంజయ్‌పై ఉన్న పెట్టీ కేసులు ఎత్తేయండి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి లేఖ

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** రాజకీయ నాయకులపై ఉన్న పెట్టీ కేసులను ఎత్తివేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మ నాభరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి పద్మనాభరెడ్డి మంగళవారం సుదీర్ఘ లేఖను రాస్తూ ప్రజాస్వామ్యం మనుగడ చెందాలంటే సచ్చీలురు, విద్యావంతులు ఎన్నికై చట్టసభల్లో శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం కొంత మంది నేర చరిత కలిగినవారు రాజకీయాల్లోకి వచ్చి శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికవు తున్నారని దీనితో చాలామంది మేధావులు సంఘ సేవకులు రాజకీయాల్లోకి రావడానికి వెనుకాడు తున్నారని ఆయన సిఎంకు రాసిన లేఖలో ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయాలు అంటే నేరాలు, రాజకీయనాయకలు అంటే నేరస్తులు అనే భావన క్రమంగా కలుగుతోన్న దని కానీ కొద్ది మంది నేరచరిత్ర కలిగి వుండవచ్చుకానీ అనేక మంది సచ్చీలురు, విద్యావంతులు రాజకీయాల్లో వున్నారని అయితే వారు ప్రజల కోసం చేసిన ఉద్యమాల సందర్భంగా పెటికేసులు పెట్టి వాటిని చాలా రోజులు అలాగే కొనసాగిస్తుండటతో స్వభావరీత్యా ప్రజాసేవ చేసే రాజకీయ నాయకులను, నేరపూరిత ఆశయాలతో రాజకీయాల్లో చొచ్చు కొచ్చిన నాయకులను ఒకే గాటన కట్టాల్సి వస్తున్నదని ఆయన ముఖ్యమంత్రికి లేఖలో వివరించారు. పట్టణ ప్రాంతాల్లో రాజకీయ నాయకులపై కేసులు చూసి ఓటర్లు ఓటు వేయడానికి కూడా సాహసించడం లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయ నాయకులపై ఉన్న కేసులు పరిశీలిస్తే ఉద్యమాలకు సంబంధించినవి, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించినవి, ప్రభుత్వం ప్రతిపక్షనేతలపై పోలీసులతో పెట్టించిన పెటికేసులు మాత్రమే ఉన్నాయని ఇతర ప్రాంతంలోనిరాజకీయ నాయకులవలే ఏలాంటి దొమ్మిలు హత్యలు అత్యాచారాలు చేసిన చరిత్ర మన రాజకీయ నాయకులకు లేదని అయినా వారిపై పెటికేసులు పెండింగ్‌లో ఉండటతో రాజకీయాలు అంటే నేరపూరితమైనవి అనే అభిప్రాయంతో ప్రజలు ఉండేలా చేస్తున్నదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా మేం ఉదహరించినకేసులు చూసి ఇలాంటి పెట్టి కేసుల నుంచి రాజకీయనాయకులను పూర్తిగా విముక్తి చేయాలని పద్మనాభరెడ్డి సూచించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై తొమ్మిది కేసులు ఉన్నాయని అన్ని కూడా ఉద్యమానికి సంబంధించినవే అని ఆయన తెలిపారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా పెట్టిన కేసులు, 2009నవంబర్ 29న పెట్టి కేసలుగత 12 సంవత్సరాలుగా విచారణకు నోచుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్‌పై 42కేసులు ఉన్నాయని ఆయన తెలిపారు. యాదగిరిగుట్ట దేవాలయంకు ఏలాంటి అనుమతి లేకుండా వెళ్ళాడని కేసు పెట్టారని, మాస్క్ ధరించలేదని కరీంనగర్ టుటౌన్ స్టేషన్‌లో కేసు పెట్టారని కవితపై విమర్శలు చేశారని ఇలాంటి కేసులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆనాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఒత్తిడిమేరకు చిన్నచిన్న కేసులు 89వరకు పెట్టారని ఇందులో పోలీసుశాఖ అధికారపక్షం వైపు పనిచేస్తున్నారని ఆరోపించి నందుకు 35కేసులు పోలీసుశాఖ పెట్టిందని గుర్తు చేశారు.

మాస్క్ ధరించలేదని ఒక కేసు, అనుమతి లేకుండా ప్రజలతో సమావేశాలు నిర్వహించారని కేసులు మాత్రమే ఉన్నాయని వాటిని తొలగించాలని సూచించారు. ఖానాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జ 2017లో 52కేసులు పెట్టారని గోండుల హక్కుల కోసం పోరాడి నందుకు ఈ కేసులు పెట్టారని పద్మనాభరెడ్డి తెలిపారు. అధికార పార్టీ ఆదేశాలమేరకు చిన్న చిన్న కారణాలతో పెట్టిన కేసులు ఉపసంహ రించుకుంటే రాజకీయ నాయకులు ఎలాంటి కేసులు లేకుండా ఉంటారని వారు నేరస్తులు కారనే సంకేతం కూడా ప్రజల్లోకి వెళ్ళుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులపై చులకనభావం లేకుండా రాజకీ యాలు ఒక పవిత్ర ఆశయం కోసం చేసే క్రతవు అని ప్రజల్లో నమ్మకం ఏర్పడటానికి ఇలాంటి చిలిపి కేసులు వెంటనే ఎత్తి వేసి రాజకీయాలకు ఒక సమున్నతస్థానం ఆపాదిం చాలని ఆయన కోరారు.




# రాజ్‌భవన్ ముట్టడికి బిఆర్‌ఎస్‌వి యత్నం

## అడ్డుకున్న పోలీసులు.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** నీట్ ప్రశ్న పత్రం లీకేజ్‌కు నిరసనగా బిఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాజ్‌భవన్ ముట్టడింది. ఈసందర్భంగా కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై వెంటనే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ స్పందిచాలని లేకుంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతా మన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని లేకుంటే ఆయన కార్యాలయాన్ని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్‌వి నాయకులను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు.

# పెళ్లికి నిరాకరించడంతో ప్రియుడి ఇంటిముందు బైఠాయించిన ప్రియురాలు



ప్రియుడి ఇంటిముందు బైఠాయించిన ప్రియురాలు పల్లె కవిత

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జూన్ 18, ప్రభాతవార్త:** ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు తమ కుటుంబ, కులసభ్యులతో కలసి టెంటు వేసుకుని కూర్చున్న సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి గ్రామం లో మంగళవారం జరిగింది. సంఘటనకు సంబందించిన గ్రామ స్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన పల్లె కవిత పల్లె శ్రీకాంత్ ఇద్దరు ఒకే కులానికి చెం దిన వారు. గత 2016 నుండి 2019 వరకు ఒక్కరి ఒక్కరు ప్రాణంగా ప్రేమించుకున్నారు.

2019లో సిద్దిపేట పట్టణంలో కొమటి చెరువుపై రహస్యంగా పెళ్లి చేసుకోవడం జరిగింది. పెళ్లి అయిన తరువాత కొన్ని రోజులకి ఇరువురి కుటుంబ సభ్యులకు తెలిసింది. ఇరువురు పోలీస్ స్టేషన్‌కి వెల్లగా అబ్బాయి మైనార్ కావడంతో పెళ్లి చెల్లదని పోలీసులు తెలిపారు. ఇరువురికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఎవరి ఇంటికి వారిని పంపారు. ఇట్టి విషయంపై గతంలోనే కుల సభ్యుల సమక్షంలో పంచాయతీ జరిగింది. ఈ పంచాయతీలో అబ్బాయికి రెండు సంవత్సరాల తరువాత మేజర్ అయిన వెంటనే పెళ్లి చేసుకుంటనని పెద్దల సమక్షంలో ఒప్పుకోవాడం జరిగింది. అబ్బాయి మేజర్ కాగా పెళ్లి చేసుకుందామని ప్రియున్ని ప్రియురాలు అడగడంతో మా తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోవడం లేదని తెలుపగా దింతో ప్రియురాలు ఈ నెల 13న భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇట్టి విషయంపై ఇరు కుటుంబాలు, గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం మాట్లాతుండగా ఇరు కుటుంబాలు గోడవకు దిగగా పోలీసులో జ్యోకం చేసుకుని ఇరుకుంబాలను చెదర గొట్టారు. ప్రియురాలు తమ కుటుంబసభ్యులతో పాటుగా కుల సభ్యులతో కలసి ప్రియుడి ఇంటి మందు టెంటు వేసుకుని కూర్చుంది. ఇట్టి విషయం తెలుసుకున్న దుబ్బాక సిఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని సముదాయిస్తున్నాడు.

# పామాయిల్, మైక్రో ఇరిగేషన్‌కు రూ.156 కోట్ల విడుదల

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్, మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు పెండింగ్‌లో ఉన్న బకాయిల నిమిత్తం 156.12 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పామాయిల్ కంపెనీలకు 100.76 కోట్ల రూపాయలు, మైక్రో ఇరిగేషన్ కంపె నీలకు మరో 55.36 కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు చెల్లించినట్లు చెప్పారు. తద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన పామాయిల్ సాగు లక్ష్యాలను అధిగమించే అవకాశం ఉందన్నారు.

# జిఒ 46 బాధితులకు న్యాయం చేయాలి

## సిఎస్‌ను కలిసేందుకు సెక్రటేరియట్‌కు వచ్చిన రాకేశ్‌రెడ్డి

### లోనికి అనుమతించని పోలీసులు..

### గోడకు అంటించిన వినతిపత్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 18:** జిఒ 46 బాధితులకు న్యాయం చేయాలని బిఆర్‌ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. జీవో 46 బాధితులతో రేవంత్ చర్చలు జరపాలని రాకేశ్‌రెడ్డి కోరారు. జీవో 46 బాధితుల పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం ఇచ్చేం దుకు మంగళవారం సచివాలయానికి వెళ్లిన రాకేశ్‌రెడ్డిని పోలీసులు అనుమతించ లేదు. సచివాలయం గేటు బయటనే వినతిపత్రంతో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి పిఆర్ స్టంట్ మీద ఉన్న సోయి ప్రజా సమస్యలపై లేదు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, గురుకుల లీచర్లు ఆందోళనలు చేస్తుంటే పట్టింపు లేదు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు, దాడులు జరుగు తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 60 మార్కులు ఉన్నవారికి ఉద్యోగం వచ్చింది, కానీ 90 మార్కులు వచ్చిన వారికి రాలేదని, జీవో 46 బాధితులు కాళ్ల అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, బాధితుల పక్షాన సిఎస్‌ను కలిసేందుకు వస్తే అపాయింట్ మెంట్ ఇవ్వడంలేదన్నారు. 10రోజులుగా ఇదే వైఖరి... ఈ ప్రభుత్వానికి చెప్పినా... గోడకు చెప్పినా ఒక్కటే. అందుకే వినతిపత్రం సచివాలయం గోడకు అంటించి నిరసన తెలిపామన్నారు.

తాను చట్టసభల్లో లేకున్నా, జనసభల్లో ఉంటామని, బాధితుల పక్షాన నిలబడుతానని, జీవో 46 బాధితులకు బిఆర్‌ఎస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. వారి పక్షాన పోరాటం చేస్తామని, రేవంత్ ప్రభుత్వం జీవో 46ను వెనక్కి తీసుకోవాలి లేదా సవరించాలని రాకేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# జగదీశ్‌రెడ్డి డిమాండ్ మేరకే విద్యుత్ అవినీతిపై విచారణ

## కెసిఆర్‌కు నోటీసులు జారీచేయలేదు.. వివరణ కోరారు

## టిపిసిసి ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** అసెంబ్లీలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విద్యుత్ అవినీతిపై విచారణ కమీషన్ వేయాలనే డిమాండ్ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిందని టిపిసిసి ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ అవినీతి నిరూపణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆయన ప్రకటించారు. యాదాద్రి, భద్రాద్రి పవన్‌ప్లాంట్‌లో జరిగిన అవకతకలు ప్రజలకి తెలియాలని పవర్‌కమీషన్ ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. మార్వాపవర్‌ప్లాంట్ వర్క్ కంప్లీట్ కాకుండానే ఎందుకు ఎంవోయు కుదుర్చు కున్నారని ప్రశ్నించారు. 25మందికి పవర్ కొనుగోళ్ళపై సమాచారం ఇవ్వాలని కమీషన్ కోరిందని కేవంల కెసిఆర్‌కు మాత్రమే నోటిసులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. లీగల్ సెల్ జాతీయ కోఆర్డినేటర్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్‌కు నోటిసులు ఇవ్వలేదని కేవలం వివరణకోసం పిలిచారని అన్నారు. వివరణ ఇవ్వ కుండా ఎదురుదాడికి దిగడం తగదని ఆయన అన్నారు. తీవ్రమైన సంక్షోభం ఉందని ఛత్తీస్ గఢ్‌తో ఒప్పందం చేసుకున్నామని అనడం ఆయ న తప్పిదం నుంచి మాఫీ చేయదని అన్నారు. టెండర్ నోటిఫికేషన్ జారీ చేయ కుండా ఎలా ప్రజాధనం వెచ్చిస్తారని ఆయన ప్రశ్నించారు.

# నాలుగు విడతల కరవుభత్యం

## ఆరోగ్య పథకం పటిష్టత కోసం సిఎంకు జెఎసి వినతి

**హైదరాబాద్ జూన్ 18, ప్రభాతవార్త :** బకాయిపడ్డ నాలుగు విడతల కరువు భత్యం, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఆరోగ్య పథకం పటిష్టత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి సిఎం రేవంత్‌రెడ్డిని వినతిపత్రాన్ని అందజేసినట్లు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 2లక్షల 88 వేల ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు ఆగమ్యగోచర పరిస్థితికి నెట్టబడ్డాయని జేఏసీ నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకోసారి ఉద్యోగులకు, పెన్షనర్లకు కరువు భత్యం, ఉపశమనం ప్రకటించాలని కోరారు. డీఆర్‌ను కేంద్రప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేస్తూనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన నాలుగు విడతల డీఆర్ బకాయిలు అలాగే ఉండిపోయాయన్నారు. వీటిని వెంటనే విడుధల చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఉద్యోగుల ఆరోగ్య పథకం ఏమి ఎదుగుబొదులు లేకుండా ఎన్నో లోటుపాట్లతో కొనసాగు తుందన్నారు. నగదు రహిత చకిత్స సౌకర్యం పెన్షనర్లకు అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం బాగ్దానం ప్రకటనలకే పరిమిత మైందన్నారు.

కార్పస్ ఫండ్ ఏర్పాటుకు మేకు సిద్దమని ప్రభుత్వానికి తెలిపి కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయని పేర్కొన్నారు. మంత్రి మండలి సమావేశంలోనైనా సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య, కోచైర్మన్ ఎం.సూర్యనారాయణ, సెక్రటరీ జనరల్ టి.సుభాకర్, కోచైర్మన్ ఎ.రాజేంద్రబాబు, డిప్యూటీ సెక్రటరీ ఎం.వి నర్సింగరావు, వైస్ చైర్మన్ ఎస్.జ్ఞానేశ్వర్, సెక్రటరీ ఎస్ఎస్ రామారావు తధితరులు పాల్గొన్నారు.

# బెవరేజెస్ కార్పొరేషన్ తప్పుడు నిర్ణయాలతో చెడ్డపేరు

## కీలకబాధ్యులు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి

## స్వయంగా విధివిధానాలు ఎలా ఖరారు చేస్తారు?

## విచారణ జరిపి నివేదిక ఇవ్వండి

## ఎక్సైజ్ శాఖపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త :** తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖకు చెడ్డపేరు వస్తుందనీ, కీలకమైన బాధ్యతల్లో ఉన్న వారు ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. నాంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆబ్కారీ శాఖపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఇటీవల ఎక్సైజ్ శాఖలో చోటు చేసు కున్న పరిణామా లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికా రుల సొంత నిర్ణయాల వల్ల ఎక్సైజ్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిందనీ, దీనివల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పేర్కొన్నారు. మద్యం కంపెనీల అనుమతుల వ్యవహారంలో ప్రభుత్వ దృష్టికి తీసుకు రాకుండా బేవరేజెస్ కార్పొరేషన్ అధికారులు ఏ విధంగా విధివిధా నాలు ఖరారు చేస్తారని ప్రశ్నించారు. దీనిపై సంజాయిషీ ఇవ్వాలనీ, విచారణ జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్, ఎండి ఇ.శ్రీధర్, బ్రూవరీస్ కార్పొరేషన్ జీఎం అబ్రహంను ఆదేశించారు. ఈ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం సరఫరా, కల్తీ కల్లు, గుడుంబా, గంజాయి తదితర తయారీ సరఫరా, అమ్మకాలపై నిరంతర నిఘా ఉంచాలనీ, డ్రగ్స్ మాఫియాను ఉక్కుపాదంతో అణచివేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. తయారీదారులు, సరఫరాదారులు, విక్రేతలు, సప్లయర్స్ నెట్‌వర్క్ జాబితా తయారు చేయాలనీ, తరచుగా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు వాటి వల్ల కలిగే నష్టాలపై సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు.

# కమీషన్‌ల కక్కుర్తి కోసమే పవర్‌ప్లాంట్

## యువత జీవితాలతో చెలగాటమాడిన బిఆర్‌ఎస్

## రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టి లూటీ చేసింది హరీశ్‌రావే

## మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపణ




**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** కమీషన్‌ల కక్కుర్తి కోసం ఎక్కువ పైసలు పెట్టి బిఆర్‌ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యుత్ కొనుగోలు చేశాడని ఆయన అనాలోచిత నిర్ణయం వల్ల విద్యుత్ శాఖపై 40వేల కోట్ల ఆర్థిక భారం పడిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మీడి యాతో మాట్లాడుతూ యాదాద్రి పవర్‌ప్లాంట్ భారం అవుతుందని ప్రారంభంలోనే సూచిం చామని జీవన్ గుర్తుచేశారు. బొగ్గువున్న చోట థర్మల్ పవర్‌ప్లాంట్ పెట్టాలి కానీ దామరచెర్లలో ఎందుకు పెట్టారని నిలదీశారు. కెసిఆర్ మెడకు విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్‌ప్లాంట్ నిర్మాణాల అవి నీతి పడుతుందని హరీశ్‌రావు టాపిక్ డైవర్ట్ చేస్తు న్నారని ఆరోపించారు. టెండర్ ప్రక్రియ ఎందుకు చేపట్టలేదని హరీశ్‌రావును జీవన్‌రెడ్డి ప్రశ్నిం చారు. అవితీని పక్కదారి పట్టించకూడదని హరీశ్ రావు వల్లే ఈ రాష్ట్రం అప్పుల పాలైందని ఆయన మాత్రం అప్పుమొత్తం లూటీచేశారని దుయ్య బట్టారు. నువ్వు లూటీ చేసి ఇప్పుడు మీరు ఎట్లా చేస్తారో చేయండి అన్నట్లు విజ్ఞతలేకుండా మాట్లాడుతు న్నారని మండి పడ్డారు. ఆర్థిక స్థితిగతులు చక్క బెట్టే పనిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆయన తెలిపారు.

పదేళ్లు యువత జీవితాలతో బిఆర్‌ఎస్ పార్టీ చెలగాటం ఆడిందని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారంలోకి రాగానే 30వేల ఉద్యోగాలను వంద రోజుల్లోనే ఇచ్చామని గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ ఉద్యోగాలను భర్తీ చేయడం బిఆర్ ఎస్‌కు ఇష్టంలేదని ఆరోపించారు. బిఆర్‌ఎస్ పాలనలో ఒక్క గ్రూప్‌వన్ పరీక్ష కూడా నిర్వహించలేదని నోటిఫికేషన్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. ఇష్టానుసారంగా తేదిలు మార్చడం తగదని ఆయన వివరించారు. ఐదేళ్లలో మేం ఇచ్చి హామిలను నెరవేర్చడానికి సమయం ఉందని జీవన్‌రెడ్డి తెలిపారు.

# ఎన్నికల్లో పేపర్ బ్యాలట్‌నే ఉపయోగించాలి

## ఇవిఎంలపై అనుమానాలున్నాయి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఈవీఎంల వాడకంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పందించారు. రాబోయే ఎన్నికల్లో ఈవీఎంలను కాకుండా పేపర్ బ్యాలెట్‌ను ఉపయోగించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 122 దేశాల్లో ఈవీఎంలను వినియో గించడం లేదన్నారు. చాలా దేశాల్లో బ్యాలట్ పేపర్లనే వినియో గిస్తున్నా రని తెలిపారు. ప్రపంచ దేశాలకు ఈవీఎంలపై అనుమానాలు న్నాయ న్నారు. మన దేశంలో మాత్రం అనుమానా లను, ఆరోపణలను పట్టించుకోవడం లేదన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఈవీఎంలను ఉపయోగించకూడదని.. పేపర్ బ్యాలెట్స్ ద్వారానే ఎన్నికలను జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక సంఘాలు ఈవీఎంల వినియోగంపై ఉద్యమిం చాల్సిన అవసరం ఉంద న్నారు. ఈవీఎంలను హ్యాక్ చేయడానికి అవకాశం ఉంటుందని సాంకేతిక నిపు ణులు చెబుతున్నారని.. అందుకే ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాల్లో బ్యాలెట్ పేపర్‌తోనే ఎన్నికలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇండియాలో కూడా ఈవీఎంలను తొలగించి.. బ్యాలెట్ పేపర్‌తోనే ఎన్నికలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు.

# సింగరేణిలో సిబ్బంది విధులపై నిఘా

## క్రమశిక్షణ, సమయపాలన లేకుంటే కఠినచర్యలు

## హెచ్చరించిన సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో ఇప్పటి వరకూ బొగ్గు ఉత్పత్తిపై దృష్టిసారించిన యాజమాన్యం ఇప్పుడు పని సంస్కృని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుం టోంది. ఇందులోభాగంగా ప్రధానంగా ఉద్యో గులు, అధికారుల పనితీరుపై నిఘా పెట్టింది. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో కఠిన చర్యలు తీసుకోవడం తప్పడం లేదని సంస్థ సిఎండి ఎన్‌బలరామ్ స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో దీనిపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లా డుతూ కంపెనీ మనుగడ సాగాలంటే పని సం స్కృతిని పెంచాల్సి ఉందన్నారు. భూగర్భ గనులు, పనిప్రదేశాలను సం బంధిత అధికారులు నిత్యం తనిఖీ చేయాలని, అలా చేయని పక్షంలో వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగులు, అధికారులు ఇకపై రోజూ తప్పని సరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయా లని, దీనిపై సంబంధిత ఏరి యాల జిఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. కొందరు అటెండన్స్ వేసి బయటకు వెళుతున్నారని, మరికొందరు లంచ్ బ్రేక్‌లో మూడు గంటలపాటు విరామం తీసుకుంటు న్నా రని ఇది సరికాదన్నారు. బొగ్గు ఉత్పత్తి చేస్తు న్న కార్మికులు 8 గంటలు పనిచేస్తున్నారని, వారి పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు.

# దోస్త్-2024 రెండో విడతలో 41,533 మందికి సీట్లు

## 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

## రూ. 400తో జూలై 2 వరకు మూడో విడత దరఖాస్తుల స్వీకరణ

## జూలై 15 నుంచి క్లాసులు

## దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవ త్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)-2024 రెండో విడతలో 41,533 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్-2024లో మూడో విడతలో రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసు కోడానికి జూలై 2 వరకు అవ కాశం కల్పించారు. దోస్త్ రెండో విడత సీట్ల కేటాయింపును మంగళవారం చేపట్టారు. దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 29,707 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొదటి, రెండో విడతలో దరఖాస్తు చేసుకున్న వారితో కలిపి రెండో విడతలో 44,803 మంది వెబ్‌ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 41,533 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 3,270 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు.

మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 28,838 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 12,695 మందికి రెండో విడతలో సీట్ల కే టాయింపు చేశారు. మొదటి విడత సీట్ల కేటా యింపులో కామర్స్ విద్యార్థులు 14,012 మందికి కేటాయించారు. లైఫ్ సైన్సెస్ 8,791 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 9,727 మంది ఉన్నారు. ఆర్ట్స్‌లో 4,884 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు ఉన్నాయి. రెండో విడతలో సీటు పొందిన వారు రూ. 500.. రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 19 నుంచి 26లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. మూడో విడతలో రిజిస్ట్రేషన్లు ఈ నెల 19 నుంచి జూలై 2 వరకు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను ఈ నెల 19 నుంచి జూలై 3 వరకు కొనసాగనున్నాయి. జూలై 6న మూడో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడో విడతలో సీటు పొందిన వారు జూలై 7 నుంచి 11 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

ఇప్పటికే సీట్లు పొంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారు జూలై 8 నుంచి 12 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు. మొదటి సెమిస్టర్ క్లాసులు జూలై 15 నుంచి ప్రారంభించనున్నారు.

# ఫస్ట్ సింగిల్ 'భైరవ అంథమ్' విడుదల



మోస్ట్ ఎవైటెడ్ ఆఫ్ కమింగ్ ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' మేకర్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న ఫస్ట్ సింగిల్ 'భైరవ అంథమ్'ని రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఇండియన్స్ మోస్ట్ మ్యాసీవ్ టాలెంట్‌ని ఒకచోట చేర్చింది. అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాటలో గ్లోబల్ ఐకాన్‌లు ప్రభాస్ దిల్జిత్ దోసాంజ్ అదరగొట్టారు. 'కల్కి 2898 ఎడి' మూవీ ఒక డ్రీమ్‌గా పిలువ బడుతుంది. దేశంలోని బిగ్గెస్ట్ స్టార్స్‌ని ఒక్కచోటికి చేర్చింది, కామిక్ - కాన్ శాన్ డియాగోలో తనదైన ముద్ర వేసిన మొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించింది, యానిమేటెడ్ ప్రిల్యూడ్ ప్రజెంట్ చేసిన మొట్టమొదటి ఇండియన్ మూవీ కల్కి, 4 టన్నుల ఫ్యూచరిస్టిక్ వెహికల్ 'బుజ్జి' ప్రస్తుతం ఇండియాలో టూర్ చేస్తోంది. ఇప్పుడు, మేకర్స్ నార్త్, సౌత్ ఇండియా కల్చర్ రిచ్‌నెస్‌ని ఒక అంథమ్ బ్లెండ్ చేయడం ద్వారా అంచనాలు మరింతగా పెరిగాయి. మ్యూజిక్ వీడియో కాశీ డార్క్, ఫ్యూచరిస్టిక్ వరల్డ్‌లో సెట్ చేయబడిన ఒక విజువల్ మార్వెల్. దిల్జిత్ దోసాంజ్, విజయనారాయణ్ పాడిన పాటకు కుమార్ లిరిక్స్ అందించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించిన ఈ ట్రాక్ సినిమాలోని ప్రభాస్ భైరవ క్యారెక్టర్‌కు పర్ఫెక్ట్ డిస్క్రిప్షన్. పోనీ వర్మ కొరియోగ్రాఫ్ చేసిన ఈ వీడియోలో బ్లాక్ లుంగీలు, తలపాగాలు ధరించి దిల్జిత్, ప్రభాస్ యూనిక్ స్టైల్‌లో అలరించారు. ప్రభాస్ తన లుంగీని ఎత్తుకుని, తన సిగ్నేచర్ స్వాగ్‌తో వెళ్లిపోయినప్పుడు, దిల్జిత్‌ను ప్రశంసలతో చేతులు కలపడం వీడియోలో హైలెట్‌గా నిలిచింది. ఇది ట్రూలీ మైక్ డ్రాప్ మూమెంట్. 'కల్కి 2898 ఎడి'లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. మల్టీలింగ్వెల్, మైథాలజీ - ఇన్స్‌స్పైర్డ్ సైన్స్‌ఫిక్షన్ విజువల్ వండర్ ఫ్యూచర్‌లో సెట్ చేయబడింది. ఈ చిత్రం 2024 జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.


## 'మహారాజ'కి సూపర్ రెస్పాన్స్

మహారాజా మాస్టార్ పీస్ సినిమా. ఫ్యామిలీస్‌తో కలిసి వెళ్లి సినిమా చూడండి. చాలా సర్‌ప్రైజ్ అవుతారు డైరెక్టర్ మారుతి. ఈ మధ్యకాలంలో నేను చూసిన మంచి సినిమా మహారాజ. మంచి కల్ట్ ఫిలిం చూసిన ఫీలింగ్ వచ్చింది: డైరెక్టర్ గోపీచంద్ మలినేని. మహారాజ చాలా పెద్ద హిట్టు. ఏ రేంజ్‌కి వెళ్లి ఆగుతుందో చెప్పలేం: డైరెక్టర్ బుచ్చిబాబు సాన. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లేటెస్ట్ మాస్టర్ పీస్ 'మహారాజ' నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ఫ్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్‌పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలో మ్యాసీవ్‌గా రిలీజ్ చేసింది. విజయ్‌సేతుపతి 50వ సినిమా జూన్ 14న విడుదలైన ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి విమర్శకులు ప్రశంసలు అందుకొని మాస్టర్ సక్సెస్ సాధించి, సక్సెస్‌ఫుల్‌గా అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్రం యూనిట్ థాంక్‌యూ మీట్ నిర్వహించింది. థాంక్‌యూ మీట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రిలీజ్ ముందు ప్రెస్ మీట్‌కి వచ్చినపుడు రావడం చాలా ఆనందంగా ఉంది. మహారాజ గురించి అందరూ చాలా హార్ట్‌ఫుల్‌గా మాట్లాడుతున్నారు. ఇలాంటి సినిమా ప్రేక్షకులకి అందించిన టీం అందరికి థాంక్స్. డైరెక్టర్ గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, మహారాజ లాంటి సినిమా ఇచ్చిన విజయ్‌సేతుపతికి, డైరెక్టర్‌కి థాంక్‌యూ. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, ఈ సినిమా గురించి ఏం చెప్పినా ఎక్స్‌పీరియన్స్ పాడైపోతుంది. ఇందులో ప్రతీ సీన్ అద్భుతం, ఈ సినిమా చాలా హిట్టు, ఏ రేంజ్‌కి వెళ్లి ఆగుతుందో చెప్పలేం అన్నారు. డైరెక్టర్ అనీల్ కన్నెగంటి మాట్లాడుతూ, మాస్టర్ పీస్ అంటే మాటకు సరిగ్గా సరిపోయే సినిమా మహారాజ. ఇది అద్భుతమైన సినిమా.



మీ అందరూ చాలాప్రేమ, అభిమానం చూపించారు. మీ ప్రేమ చూసి కొంచెం భయం వచ్చింది. సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకున్నారు. మహారాజాకి వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది చూపించారు. మీరు చూపిన ప్రేమ చూస్తుంటే ఇది నా హోంటౌన్ లానే అనిపిస్తోంది. ఇంతకంఫర్ట్ ఇచ్చినఆడియన్స్‌కి, మీడియాకి అందరికీ థాంక్‌యూ సోమచ్. మహారాజకి వస్తున్న రెస్పాన్స్ చూస్తూంటే చాలా హ్యాపీగా వుంది. అందరికీ థాంక్స్. లవ్‌యూ ఆల్'అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. ఈ ఈవెంట్‌కి

## 'మిస్టర్ బచ్చన్' ప్యాక్డ్ షోరీల్ రీలీజ్



మాస్ మహారాజా రవితేజ మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ మరోసారి కిక్కాస్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ బచ్చన్' కోసం కలిశారు. మాస్ మహారాజా, మాస్‌మేకర్ మాస్ రీయూనియన్ మునుపెన్నడూ లేని ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తుంది. షోరీల్ వీడియోని రిలీజ్ చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ షోరీల్‌లోని యూనిక్ నెస్ ఏమిటంటే ఇందులో ఎలాంటి డైలాగ్‌లు లేవు. షోరీల్‌ని కంప్లీట్ యంగేజింగ్‌గా కట్ చేశారు. హరీష్ శంకర్. రవితేజ స్టైలిష్, మాస్ క్యారెక్టర్‌లో పరిచయం కాగా, జగపతిబాబు ఓల్డ్ ఫెరోషియస్ మ్యాన్‌గా కనిపించారు. రవితేజ గెటప్ క్లాస్‌గా వుంది. అతని యాక్షన్స్ ఎక్కువగా మాస్‌ను ఆకుట్టుకునేలా వున్నాయి. రవితేజ అమితాబ్ బచ్చన్ ఇమిటేట్ చేసే చివరి సీన్ కన్నుల పండువలా వుంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ నటిస్తుండగా, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇద్దరూ షోరీల్‌లో కనిపించారు. టెక్నికల్‌గా.. అయనంక బోస్ అందించిన ఎక్స్‌ట్రార్డినరీ కెమెరావర్క్, మిక్కీ జె మేయిర్ అందించిన అప్ లిఫ్టింగ్ స్కోర్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా వున్నాయి. షోరీల్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ టీజీ విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. నామ్‌తో సునా హోగా అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి. ప్రొడక్షన్స్ సునా హోగా అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి. ఎడిటర్ కులకర్ణి.

## తెలుగులో 'ధూమ్రపాన్'..




'మిస్‌మ్యాచ్డ్, 'ది బ్రోకెన్ న్యూస్', 'జిగాడిస్తాన్' వంటి ఒటిటి షోలలో, సంగీత ప్రధానమైన 'అల్లాడిన్'లో టైటిల్ రోల్‌లో పనిచేసిన నటుడు, సంగీతకారుడు తారక్‌రైనా ఎప్పుడు కొత్త సృజనాత్మక సవాళ్ల కొరకు వెతుకుతుంటారు. జీ థియేటర్ యొక్క టెలీప్లే 'ధూమ్రపాన్'లో పనిచేయడం అతనికి ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని ఇచ్చింది. దీని గురించి ఆయన ఇలా చెప్పారు, 'ఈ నాటకము వివిధ జీవన దారులలో ఉన్న అయిదు మంది డైనమిక్స్, వారిలో ప్రతి ఒక్కరు ఒకే రకమైన పరిణామాన్ని, భిన్నంగా ఎదుర్కొంటారు అనేది చూపుతుంది. ఈ కథ ఒక కార్పొరేట్ కార్యాలయములోని ధూమ్రపాన ప్రదేశములో మొదలు అవుతుంది. ఇక్కడ ఉద్యోగులు అందరూ తమ మనోవేదనలను చెప్పుకోవడానికి, అంచనాలను చర్చించడానికి, రాజకీయాలు, వారికి ఒత్తిడిని కలిగించే సమస్యల గురించి చెప్పుకోవడానికి కలుస్తారు. ధూమ్రపాన ప్రదేశము ఒకరకమైన రూపకమని చెప్తూ తారక్ ఇలా అన్నారు. 'ధూమ్రపాన ప్రదేశము అనేది కార్పొరేట్ ఉద్యోగులు తాత్కాలికంగా వాస్తవం నుండి తప్పించుకోగలిగే సురక్షితమైన స్వర్గం వంటిది. కొంత మంది విపరీతమైన పోటీ ఉన్న కార్పొరేట్ ఒత్తిడుల నుండి తప్పించుకోవడానికి వారికి ఇష్టం లేకపోవడం ప్రారంభిస్తారు.' ఈ టెలీప్లేను తెలుగులోకి అనువదించడం అనేది ఒక మంచి ఆలోచన అని తారక్ విశ్వసిస్తున్నారు. ఇలా చెప్పుకొచ్చారు, 'హైదరాబాద్ దేశములోనే అత్యంత సాంకేతిక - శక్తి కలిగిన నగరం, ఇది స్థానిక టెక్నాలాజికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ యొక్క వెన్నెముక. పెద్ద పెద్ద కార్పొరేట్ కార్యాలయాలలోని వారు ఈ నాటకం యొక్క ముఖ్యమైన ప్రేక్షకులు, ఎందు కంటే ప్రతిరోజు వారు అత్యధిక ఒత్తిడితో పని చేస్తూ ఉంటారు.' 'ధూమ్రపాన్'కు ఆకర్ష్ ఖురానా దర్శకత్వంవహించారు. ఇందులో శుభ్రజ్యోతిభరత్,ఆకర్ష్, సార్థక్ కక్కర్, సిద్దార్థకుమార్, లిషా బజాజ్, ఘనశ్యాం లాల్సా నటించారు.

## 'రేచెల్' తెలుగు టీజర్



హనీ రోజ్ లీడ్ రోల్‌లో నటిస్తున్న 'రేచెల్' టీజర్ విడుదలైంది. వైలెన్స్, బ్లడ్‌షెడ్‌తో కూడిన కథగా ఈ చిత్రం ఉంటుందని టీజర్ హింట్‌ఇస్తోంది. ప్రముఖ దర్శకుడు అబ్రిడ్ షైన్ సహ నిర్మాతగా, సహ రచయితగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి నూతన దర్శకురాలు ఆనందిని బాలా దర్శకత్వం వహించారు. యాక్టింగ్ ఫీల్డ్‌లో హానీ రోజ్‌కి ఉన్న నైపుణాన్ని, అనుభవాన్ని ఈ సినిమా ఉపయోగించుకోనుందని ఈ టీజర్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్రంలో బాబురాజ్, కళాభవన్ షాజోన్, రోషన్ బషీర్, చందుసలీంకుమార్, రాధిక రాధాకృష్ణన్, జాఫర్ ఇడుక్కి, వినీత్ తట్టిల్, జోజి, దినేష్ ప్రభాకర్, పాలీ వల్సన్, వందిత మనోహరన్ వంటి నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని బాదుషా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బాదుషా ఎన్ఎమ్, రాజన్ చిరాయిల్, అబ్రిడ్ షైన్ నిర్మించారు. రాహుల్ మణప్పట్టు కథను అందించగా, స్క్రీన్‌ప్లే రాహుల్ మణప్పట్టు, అబ్రిడ్ షైన్ అందించారు. తారాగణం: హనీరోజ్, బాబు రాజ్, కళాభవన్, షాజోన్, రోషన్ బషీర్, చందు సలీంకుమార్, రాధిక రాధాకృష్ణన్, జాఫర్ ఇడుక్కి, వినీత్ తట్టి, జోజీ, దినేష్ ప్రభాకర్, పాలీ వల్సన్, వందిత మనోహరన్. దర్శకత్వం: ఆనందిని బాల, నిర్మాతలు: బాదుషా ఎన్ ఎం, రాజన్ చిరాయిల్, బ్రిడ్ షైన్, సహ నిర్మాత: హన్నన్ మరముత్తుం, కథ: రాహుల్ మనప్పట్టు, స్క్రిప్ట్: రాహుల్ మనప్పట్టు, అబ్రిడ్ షైన్.




## 'పరదా' నుంచి 'అమిష్ట'గా దర్శన రాజేంద్రన్ పరిచయం

'సినిమా బండి' సినిమాతో ప్రశంసలు అందుకుంటున్న దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తన రెండవ చిత్రం 'పరదా'తో మరో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, ప్రముఖ నటి సంగీత లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలుగా ఆనంద మీడియా తన తొలి ప్రొడక్షన్‌తో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ ఫస్ట్‌లుక్, కాన్సెప్ట్ వీడియో ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'హృదయం' 'జయ జయ జయ జయ హే' చిత్రాలతో పాపులరైన సూపర్ ట్యాలెంటెడ్ దర్శన్ రాజేంద్రన్ పరదా చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తోంది. దర్శన్ రాజేంద్రన్ బర్త్ డే సందర్భంగా విషెస్ అందించిన మేకర్స్ ఈ సినిమాలో ఆమె క్యారెక్టర్ 'అమిష్ట'గా పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ ని రిలీజ్ చేశారు. దర్శనను సివిల్ ఇంజినీర్ ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. మేకర్స్ షేర్ చేసిన స్పెషల్ వీడియోలో దర్శన్ రాజేంద్రన్‌ను 'అమిష్ట' క్యారెక్టర్‌లో చాలా బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేశారు. వీడియో చివర్లో 'అబ్బాయిలు చేయలేనిది, అమ్మాయిలు చేయగలిగేది పిల్లల్ని కనడం' అంటూ దర్శన్ చెప్పిన డైలాగ్ కథ, క్యారెక్టర్‌పై చాలా క్యూరియాసిటీని పెంచింది. విజువల్స్, మ్యూజిక్,ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. దర్శన రాజేంద్రన్ అద్భుతమైన పెర్ఫార్మర్. ఇందులో పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ వుండే ఎక్సట్రార్డినరీ క్యారెక్టర్ చేస్తోంది. దర్శన రాజేంద్ర ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ 'మేము సక్సెస్ఫుల్‌గా షూటింగ్ పూర్తి చేసినందుకు నేను థ్రిల్‌గా వున్నాం. కష్టానికి ప్రాణం పోసే క్షణం కోసం నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అన్నారు.చాలా ఫ్యాషన్‌తో ఈ సినిమా చేశాం. పరదా ఆడియన్స్ శాశ్వత ముద్ర వేసుకుంటుందని నమ్మకంగా వున్నాం అన్నారు. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కొన్ని గ్రామాలలోని అద్భుతమైన ప్రదేశాలలో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. గోపీ సుందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మృదుల్ సుజిత్‌సేన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ధరేంద్ర కాకరాల ఎడిటర్. సినిమా విడుదలకు రెడీ అవ్వడంతో మేకర్స్ ఎక్సయిటింగ్ ఆప్డేట్స్‌తో రాబోతున్నారు.



తారాగణం: అనుపమ పరమేశ్వర్, దర్శన రాజేంద్రన్, సంగీత. సాంకేతిక విభాగం: బ్యానర్: ఆనంద మీడియా, దర్శకత్వం: ప్రవీణ్ కాండ్రేగుల, నిర్మాతలు: విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కొప్పు, సంగీతం: గోపీ సుందర్, సాహిత్యం: వనమాలి, రచయితలు: పూజిత శ్రీకాంతి, ప్రహాస్ బొప్పూడి, స్క్రిప్ట్ డాక్టర్: కృష్ణ ప్రత్యూష, డీవోపీ: మృదుల్ సుజిత్‌సేన్, ఎడిటర్: ధరేంద్ర కాకరాల, సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, ఆర్ట్‌డైరెక్టర్: శ్రీనివాస్ కళింగ, కాస్ట్యూమ్ డిజైనర్:పూజిత తాడికొండ, పీఆర్వో: వంశీ శేఖర్, పబ్లిసిటీ డిజైన్స్: అనిల్ అండ్ భాను తదితరులు.

## 'పుష్ప 2' ది రూల్ విడుదల..

'పుష్ప.. పుష్పరాజ్.. నీయవ్వ తగ్గేదేలే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యిపెట్టి అడ్డం గా తిప్పితే.. వరల్డే షేకయింది. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు. ఇలా ఒక్కటే మిటి పుష్పరాజ్‌గా అల్లు అర్జున్, ఆ పుష్పరాజ్‌ని క్రియేట్ చేసిన క్రియేటర్‌గా సుకుమార్ ఒక హిస్టరీనే క్రియేట్ చేశారు. ఇప్పుడు 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2 : ది రూల్' పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. పుష్ప -2 చిత్రం నుంచి ఏ అప్‌డేట్ వచ్చినా, ఎలాంటి ప్రమోషన్‌కంటెంట్ విడుదలైన రికార్డు వ్యూస్‌తో దూసుకెళ్లింది. టీజర్‌తోపాటు ఇటీవల విడుదలైన పుష్ప పుష్ప పుష్పరాజ్, టైటిల్ సాంగ్, కపుల్ సాంగ్‌గా విడుదలైన రెండో లిరికల్ సాంగ్ సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ .. ఎంతటి రికార్డులు క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే మొదట ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నామని ప్రకటించిన ఈ చిత్రాన్ని డిసెంబర్ 6, 2024న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. షూటిర్ పార్ట్‌తోపాటు, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఇంకా పూర్తి కాకపోవడం, క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా, టెక్నికల్‌గా మరింత అత్యున్నత విలువలతో, సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే వుద్దేశంతో సినిమా విడుదల తేదీని మార్చినట్లు తెలిపారు మేకర్స్. ఇక 'పుష్ప ది రైజ్ ' చిత్రంలో తన నటనతో మొట్ట మొదటిసారిగా తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకోవడం, అలాగే మొట్టమొదటిసారిగా దుబాయ్ మ్యాడమ్ టుసార్ట్స్‌లో దక్షిణ భారతదేశ నటుడి స్టాట్యూని, గ్యాలరీని ఏర్పాటు చేయడం తెలుగువారందరికీ గర్వకారణం. ఇలాంటి ప్రత్యేకతలు 'పుష్ప' చిత్రంతోనే సంతరించుకున్నాయి. ఇక త్వరలో 'పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపాన్ని చూడబోతున్నారు. 90 సంవత్సరాల తెలుగు సినిమా చరిత్రలో మొదటిసారి తెలుగు నటుడి నటన చూసేందుకు ప్రపంచ దేశాలన్నీ ఎదురుచూస్తున్నాయంటే, 'పుష్ప' ఇంపాక్ట్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. అల్లు అర్జున్, రష్మికమందన్న, ఫహాద్‌ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటించారు.





# జుట్టు రకాన్ని బట్టే తలస్నానం

పిల్కీ హెయిర్ అయినా, ఉంగరాల జుట్టైనా, అలల్లాంటి ముంగురులైనా.. ఇలా ఎలాంటి జుట్టున్న వారైనా సరే.. తలస్నానం చేసే విషయంలో అందరూ ఒకే పద్ధతిని అనుసరిస్తుంటారు. ఈ క్రమంలో కొందరు రెండు, మూడు రోజులకోసారి తలస్నానం చేస్తే.. మరికొందరు వారానికోసారి మాత్రమే తలస్నానం చేస్తుంటారు. కానీ.. జుట్టు రకాన్ని బట్టి తలస్నానం చేసే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. ఫలితంగా కుదుళ్ల బలహీనపడడం, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం.. వంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని వారు సూచిస్తున్నారు. మరి, జుట్టు రకాన్ని బట్టి తలస్నానం చేసే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుసుకుందాం. ..



**సెమీ కర్లీ హెయిర్ ..** సెమీ కర్లీ హెయిర్ ఉన్న వారు వారంలో రెండు లేదా మూడుసార్లు తలస్నానంచేయాలంటున్నారు సౌందర్య నిపుణులు. ఒక వేళ మీ జుట్టు బాగా ఒత్తుగా ఉన్నట్లయితే వారానికి రెండుసార్లు చేసినా సరిపోతుంది. అయితే ఈ క్రమంలో నూనె ఆధారిత షాంపూలను ఎంచుకోకపోవడమే మంచిది. ఎందుకంటే వీటివల్ల జుట్టు సహజమైన కర్లీనెస్‌ని కోల్పోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.కాబట్టి గాఢత తక్కువగా ఉండే షాంపూలను ఎంచుకుంటే జుట్టుకు ఎలాంటి డ్యామేజ్ జరగదు.

**కర్లీ హెయిర్...** కర్లీ ఎయిర్.. ఇలాంటి జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయీ కోరుకుంటుంది. అందుకు కారణాలూ లేకపోలేదు. కర్లీ హెయిర్ ఉంటే జుట్టు కాస్త పలుచగా ఉన్నప్పటికీ.. ఒత్తుగా ఉన్నట్లు కనిపిస్తుంది. అంతేకాదు.. ఇలాంటి కురులు అలల్లా ఎగురుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదంతా బాగానే ఉంది కానీ ఉంగరాల జుట్టున్న వారికి ఎదురయ్యే సమస్యల్లా.. జుట్టు త్వరగా పొడిబారిపోవడమే..కాబట్టి గాఢత తక్కువగా ఉండే షాంపూతో వారానికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే తలస్నానం చేయడం మంచిది. అలాగే కురులు తేమను కోల్పోకుండా పట్టులా ఉండాలంటే తలస్నానం చేసే గంట లేదా రెండుగంటల ముందు జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు నూనెతో మసాజ్ చేసుకోవాలి.

**పొడి జుట్టా? ..** పొడిబారిన జుట్టు ఉన్న వారి సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఇలాంటి జుట్టున్న వారు తమ కేశాలకు రంగు వేసుకున్నా, హెయిర్ డ్రయర్స్ వాడినా జుట్టు గడ్డిలా మారడం, కుదుళ్లలో దురద, అలర్జీలు రావడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేనా.. జుట్టు చివర్లు చిట్లడం, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జుట్టు నిర్జీవమైపోవడం.. వంటి సమస్యలూ ఎదురవుతుంటాయి. అయితే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టాలంటే సహజమైన షాంపూలను ఎంచుకోక తప్పదు. వీటిలో హానికారక రసాయనాలు ఉండవు కాబట్టి జుట్టుకు ఎలాంటి డ్యామేజ్ అయ్యే అవకాశమే ఉండదు. అలాగే పొడి జుట్టు ఉన్న వారు వారానికి రెండు సార్లు తలస్నానం చేయడం, ఈ క్రమంలో బాగా వేడిగా ఉండే నీళ్ల కాకుండా గోరువెచ్చటి నీల్లను ఎంచుకోవడం మంచిది.

**ఆయిలీ హెయిర్...** కుదుళ్లలో ఉండే నూనె గ్రంథులు అధికంగా నూనెలను ఉత్పత్తి చేయడం వల్ల కుదుళ్లు, జుట్టు జిడ్డుగా మారతాయి. ఫలితంగా చుండ్రు, దురద సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఆయిలీ హెయిర్ ఉన్న వారు రోజు విడిచి రోజు తలస్నానం చేయక తప్పదు. అలాగే నూనె ఆధారిత షాంపూలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. కండిషనర్‌ను కూడా జుట్టు చివర్లకు మాత్రమే రాసుకోవాలి. తద్వారా కుదుల్లలో అధిక నూనె ఉత్పత్తి కాకుండా నియంత్రించవచ్చు. ❑

# ఐరాస శాంతి పరిరక్షకురాలిగా సేవలు..



డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో.. అపారమైన ఖనిజ సంపద ఈ దేశం సొంతం. అయినా భయంకరమైన పేదరికాన్ని ఎదుర్కొంటోంది. అక్కడ నిరంతరం జరిగే రాజకీయ అవినీతి, పరిమితమైన ఆర్థిక అవకాశాలు, నిత్యం అల్లర్లతో అట్టుడికిపోవడం.. వంటివి ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పచ్చు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్ని దూరం చేసి.. ఆ దేశంలో శాంతిభద్రతల్ని పెంపొందించే బాధ్యతను గతేడాది మార్చిలో భుజాలకెత్తుకున్నారు ఇండియన్ ఆర్మీకి చెందిన మేజర్ రాధికా సేన్. సుమారు 13 నెలల పాటు ఆ దేశంలో విధులు నిర్వర్తించి.. అక్కడ శాంతి భద్రతల్ని పరిరక్షించేందుకు తన వంతుగా కృషి చేసిన ఆమె.. తాజాగా 'ఐక్యరాజ్య సమితి మిలిటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ 2023 పురస్కారాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ శాంతి దూత గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం..



**ప్రత్యేక మిషన్‌లో భాగమై...** ప్రపంచ వ్యాప్తంగా శాంతి భద్రతలు, దేశాల మధ్య పరస్పర చెలిమిని పెంపొందించాలన్న ప్రధాన లక్ష్యంతో పనిచేస్తోంది. ఐక్యరాజ్య సమితి. ఈ క్రమంలోనే వివిధ కారణాల రీత్యా శాంతి కరువైన దేశాల్లో.. తిరిగి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ఆయా దేశాల్లో శాంతిని పరిరక్షించేందుకు ప్రత్యేకమైన మిషన్లు/ఆపరేషన్లు నిర్వహిస్తుంటుంది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో గతేడాది ప్రారంభించిన ఈ తరహా ప్రత్యేకమైన శాంతి పరిరక్షణ మిషన్‌లో భారత ఆర్మీకి చెందిన మేజర్ రాధికా సేన్ కూడా భాగమయ్యారు. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ స్టెబిలైజేషన్ మిషన్‌తో కలిసి పనిచేస్తూ ఆ దేశంలో శాంతిని పరిరక్షించేందుకు తన శాయశక్తులూ ఒడ్డారు. ముఖ్యంగా అక్కడి రాజకీయ అవినీతి, అల్లర్లకు చరమగీతం పాడి. ప్రజలకు ఆర్థిక అవకాశాల్ని పెంపొందించేందుకు తన బృందంతో కలిసి కృషి చేశారామె. గతేడాది మార్చి నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు ఆ దేశ ఉత్తర కివు ప్రావిన్స్‌లో 'ఎంగేజ్‌మెంట్ ప్లాటూన్ కమాండర్‌గా విధులు నిర్వర్తించారు రాధిక.

**ఓ వైపు భద్రత, మరోవైపు అవగాహన ! ...**
ఈ 13 నెలల కాలంలో.. ఉత్తర కివులోని మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ఇతర భద్రతా చర్యలు తీసుకున్నారు రాధిక. అంతేకాకుండా.. కమ్యూనిటీ అలర్ట్ నెట్‌వర్క్స్ ఏర్పాటుచేసి.. అక్కడి కమ్యూనిటీ నాయకులు, మహిళలు, యువత.. తమ భద్రత, మానవ హక్కుల సమస్యలపై ధైర్యంగా గళమెత్తే అవకాశాన్ని వారికి కల్పించారామె. ఇలా భద్రత, మానవ హక్కుల సమస్యలపై ధైర్యంగా గళమెత్తే అవకాశాన్ని వారికి కల్పించారామె. ఇలా భద్రత పరంగానే కాకుండా.. అక్కడి చిన్నారులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటుచేసి ఆంగ్ల విద్య బోధించడం, యువతకు వృత్తినైపుణ్యాల్లో శిక్షణ అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం.. వంటివీ చేశారు రాధిక. ఒక అధికారిగా కాకుండా.. ఒక స్నేహితురాలిగా, కుటుంబంలోని వ్యక్తిగా అక్కడి వారితో కలిసిపోయిన ఈ మేజర్. వాళ్ల సమస్యల్ని వినడంతో పాటు వారికి తమ హక్కులపై అవగాహన కూడా కల్పించారు.

**ఇదెంతో ప్రత్యేకం....** ఇలా ఆ దేశంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు తన వంతుగా కృషి చేసిన మేజర్ రాధికకు ఐక్యరాజ్య సమితి మిలిటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ 2023 పురస్కారాన్ని ఇటీవలే ప్రదానం చేసింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న రెండో భారతీయ మేజర్‌గా రాధిక నిలిచారు. 2019లో సౌత్ సూడాన్‌లో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేసిన మేజర్ సుమన్ గవానీకి తొలిసారి ఈ పురస్కారం దక్కింది. ఐరాస జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెరస్ చేతుల మీదుగా రాధిక ఈ అవార్డు అందుకున్నారు. ఈ క్రమంలో రాధిక అసలు సిసలైన నాయకురాలు అంటూ ఆయన ఈ మేజర్ సేవల్ని కొనియాడారు. ఈ అవార్డు నా కేరీర్‌లో ప్రత్యేకమైంది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో వంటి అనునిత్యం సవాళ్లతో కూడుకున్న ప్రాంతాల్లో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు శాంతి పరిరక్షకులు పడే కష్టానికి ఈ అవార్డు ప్రతిఫలంగా గుర్తింపుగా నిలుస్తుంది. శాంతి పరిరక్షణ మనందరి బాధ్యత! కాబట్టి ప్రతి ఒక్కరూ ఎవరికి వారు శాంతియుతంగా మెలిగినప్పుడే ఈ ప్రపంచం అందమైన ప్రదేశంగా మారుతుంది. అంటూ తన మనసులోని మాటల్ని పంచుకున్నారు రాధిక. ప్రస్తుతం భారత సైన్యం తరపున ఐక్యరాజ్యసమితిలో 124 మంది మహిళలు శాంతి పరిరక్షకులుగా ఉన్నారు. ఫలితంగా అత్యధిక సంఖ్యలో శాంతిదూతల్ని అందించిన దేశాల్లో భారత్ పదకొండో స్థానంలో కొనసాగుతోంది.

**ఐఐటిలో చదువుకొని....** హిమాచల్‌ప్రదేశ్‌లో 1993లో జన్మించారు రాధిక. బయోటెక్నాలజీ ఇంజినీరింగ్ పూర్తిచేశాక. ఐఐటి బాంబేలో మాస్టర్స్ డిగ్రీ చదివారు. దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో తన కెరీర్ దిశను మార్చుకున్న ఆమె. 2016లో భారత రక్షణ రంగంలో చేరారు. ఇండియన్ ఆర్మీలో విశేష సేవలందించిన రాధిక.. గతేడాది మార్చి నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు ఐరాస శాంతి పరిరక్షకురాలిగా కాంగోలో సేవలందించారు. ❑

# కొలెస్ట్రాల్ తగ్గేదెలా ?



కొందరికి హార్మోనుల్లో అసమతుల్యత, థైరాయిడ్ వంటివి కారణం కావచ్చు. అంతేకాదు, జన్యు పరంగా కూడా, ఈ కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా మన దేశంలో స్త్రీలకు నడుము చుట్టుకొలత 80 సెంటీమీటర్లకు మించకూడదు. ఒకవేళ ఉందంటే మీ శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా మన దేశంలో స్త్రీలకు నడుము చుట్టుకొలత 80 సెంటీమీటర్లకు మించకూడదు. ఒకవేళ ఉందంటే మీ శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుతున్నట్లు గుర్తించాలి. దీనివల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశమూ ఉంది. అలాగే తీసుకునే ఆహారంలో చక్కెర తగ్గించాలి. బయట ఆహారానికీ, బేకరీ ఫుడ్స్‌కీ వీలైనంత దూరంగా ఉండాలి. చాక్లెట్స్, కూల్‌డ్రింక్స్ పూర్తిగా మానేయాలి. రోజూ తీసుకునే ఆహారంలో పీచు ఎక్కువ ఉండేటట్లు చూసుకోవాలి. ఇందుకు పాలిష్‌పట్టని గింజధాన్యాలు, తృణధాన్యాలను మాత్రమే వినియోగించాలి. ఒకపూట భోజనంలో రైస్ తీసుకున్నా రాత్రికి మల్టీ గ్రెయిన్ రోటీ, జొన్నరొట్టె వంటివి తీసుకుంటే మంచిది. మీ బరువుని బట్టి మీ శరీరానికి ఎన్ని కెలోరీలు అవసరమో పోషకాహార నిపుణులను సంప్రదించి తీసుకోవాలి. వీటితో పాటూ 150 గ్రా. పండ్లు ఏదో ఒక సమయంలో తినాలి. పెసలు, అలసందలు, బొబ్బర్లు, సెనగలను ఉడికించి సలాడ్ రూపేణా సాయంత్రం చిరుతిండిగా తింటే కడుపు నిండుగా ఉండి ఆకలి నియంత్రణలో ఉంటుంది. బీన్స్, క్యారెట్, బెండకాయ, ఆకుకూరల ద్వారా పీచుపదార్థం ఎక్కువగా లభిస్తుంది. మాంసాహారులైతే 150గ్రా. చేపలు, 100నరగా. చొప్పున చికెన్, రెడ్‌మీట్‌ను తక్కువ నూనెతో వండి, గ్రేవీ లేకుండా తినాలి. ప్రతి మూడునెలలకోసారి వంట నూనెను మారుస్తూ ఉండాలి. వీటితోపాటు శారీరక వ్యాయామాలు చేసేనత కొలెస్ట్రాల్ నియంత్రణలోకి వస్తుంది. ❑

# భార్య పుట్టినరోజు మర్చిపోతే జైలుకే..


**పుట్టినరోజుకు భర్త ప్రేమతో ఇచ్చే చిరు కానుక కూడా ఎంతో సంతోషాన్నిస్తుంది కదా!** ఏమీ ఇవ్వకున్నా ఆ రోజును గుర్తుంచుకుని శుభాకాంక్షలు చెప్పినా చాలనుకునే అల్ప సంతోషులం మనం. కానీ, మగవాళ్లు మాత్రం గుర్తులేదు. పనిలో పడి మర్చిపోయా.. అంటూ రకరకాల కారణాలు చెప్పేస్తుంటారు. మనమూ దాన్ని మర్చిపోయి.. సర్దుకుపోతుంటాం. అయితే, ఈ విషయాన్ని అంత తేలిగ్గా తీసుకోని దేశం ఒకటి ఉందని మీకు తెలుసా? ఇక్కడ భార్య పుట్టినరోజును మర్చిపోతే ఇక వాళ్ల పని అంతే.



'సమోవా' అనే దేశంలో దీన్ని నేరంగా భావిస్తారట. అమెరికా సమీపంలో ఉండే పాలీనేసియన్ ఐల్యాండ్ దేశం ఇది. అందుకోసం ఇక్కడి ప్రభుత్వం ఏకంగా ఓ చట్టమే చేసింది. పైగా ఆ చట్టం సరిగా అమలవుతుందా? లేదా అనేది చూడడానికి ప్రత్యేకంగా పోలీసు బృందాలను కూడా ఏర్పాటు చేశారట. భార్య పుట్టిన రోజును మొదటిసారి మర్చిపోతే పోలీసులు భర్తకు వార్నింగ్ ఇచ్చి వదిలేస్తారట. అదే పొరపాటు రెండోసారి చేస్తే వాళ్లకు జరిమానా లేదా గరిష్టంగా ఐదేళ్లపాటు జైలు శిక్ష కూడా వేస్తారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేస్తారు. అంతేకాదు, భార్యకు తన హక్కుల గురించి, ఈ చట్టం గురించి అవగాహన కల్పించడానికి దేశమంతా క్యాంపులనూ నిర్వహిస్తారట. ఏదిఏమైనా ఇలాంటి చట్టం మన దేశంలో కనుక ఉండి జైళ్లన్నీ నిండిపోతాయేమో. ❑

# తరచూ సమస్యా?

తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందా.. కారణం ఎక్కువసేపు మూత్రాన్ని నిలిపి ఉంచడం వల్ల మూత్రనాళంలో బ్యాక్టీరియా చేరి ఇన్ఫెక్షన్‌కు కారణం కావచ్చు. కొన్ని రకాల ఆహార నియమాలు పాటిస్తే అధిగమించవచ్చు.



**దానిమ్మ :** పదే పదే మంటలతో కూడిన మూత్ర విసర్జన అవుతుంటే.. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సి పుష్కలంగా ఉండే దానిమ్మరసం తీసుకోవాలి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరిగి బ్యాక్టీరియా దాడిచేయకుండా కాపాడుతుంది.

**ఉలవలు..** కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉండి ట్యాక్సిన్లను తొలగిస్తాయి. వేయించిన ఉలవలను పొడి చేసి నేరుగా తీసుకున్నా, నీటిలో కలిపి తాగినా మేలే. ఇలా రెండు వారాలు చేస్తే ఫలితం ఉంటుంది.

**మెంతులు...** ఇందులోని యాంటీ ఆక్సి డెంట్లు మూత్రపిండాలకు ఎంతో మేలు చేస్తాయి. చెంచా మెంతిపొడిని గ్లాసు గోరువెచ్చని నీటిలో వేసి, దంచిన చిన్న అల్లం ముక్క చెంచా తేనె కలిపి రోజు రెండుసార్లు తీసుకుంటే ఉపశమనం ఉంటుంది.

**బచ్చలికూర..** ఎక్కువ పోషకాలుండే ఈ కూర మూత్రాశయ సమస్యతో బాధపడుతున్న వారికీ, మూత్రపిండాల ఆరోగ్యానికీ ఎంతో మేలు. ప్రొటీన్లు, ఐరన్, విటమిన్-ఎ మెండుగా ఉండే దీన్ని పావుకప్పు నీటిలో ఐదునిమిషాలు ఉడికించాలి. ఆపై ఆ నీళ్లను వడకట్టి గోరువెచ్చగా తాగితే మంచిది. ❑

# పిల్లల్లో డిప్రెషన్

దశాబ్దం కిందటి దాకా పన్నెండేళ్లలోపు పిల్లల్లో మానసిక కుంగుబాటూ, ఆందోళన ల్లాంటివి ఉంటాయంటే వైద్యులు కూడా కొట్టిపారేసేవారు! ఇప్పుడు పరిస్థితి మారింది. తాజాగా కెనడాకి చెందిన క్యాల్గరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు..దీనిపైన ఓ పరిశోధన నిర్వహించారు. 2020-21 మధ్య వివిధ పరిశోధనా సంస్థలు 80 వేల మంది పిల్లలపైన నిర్వహించిన 29 అధ్యయనాలని విశ్లేషణకు తీసుకున్నారు.



ఈ తాజా విశ్లేషణ ద్వారా పిల్లల్లో మానసిక కుంగుబాటు (డిప్రెషన్) 25 శాతం, ఆందోళన (యాంగ్జైటీ) 20 శాతం వరకూ పెరిగాయని తేల్చారు. చీటికీ మాటికీ కోపం తెచ్చుకోవడం, చిన్న సమస్యలకే ఏడ్చేయడం, ఏకాగ్రతా లోపం, నిద్రలేమి.. ఇవన్నీ ఈ సమస్య లక్షణాలు. కుటుంబంలో ఆర్థికంగానూ, అనుబంధాల పరంగానూ ఏర్పడుతున్న సమస్యలు ఆందోళన పెరుగుదలకి కారణం కావొచ్చంటున్నారు శాస్త్రవేత్తలు. సామాజిక మాధ్యమాలు కూడా దీనికి కారణమై ఉండొచ్చనీ చెబుతున్నారు. ఈ రెండింటితోపాటూ బడిలో చదువుపరంగా పెరుగుతున్న ఒత్తిడీ ఈ సమస్యకి దారితీయొచ్చని భావిస్తున్నారు. ❑

# వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు

**వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలుపోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం..**

◆ రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచి సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురి కాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు,జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.



◆ మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.

◆. ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.


◆ వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కేన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్‌ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కేన్సర్‌ను నిరోధిస్తాయి.

◆ ఈ కాడల్లోని యాంటీఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని, తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు.

◆. వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు. ❑

# భగవద్గీత

ఆధ్యాత్మికం



ఒకచోట హత్య జరిగింది. హంతకుడిని పట్టుకొని వచ్చి న్యాయస్థానంలో హాజరు పరిచారు. భగవద్గీతపై ప్రమాణం చేసిరంతా నిజమే చెబుతానని ప్రమాణం చేయమన్నారు. ఆ హంతకుడు అలాగే ప్రమాణం చేశాడు. వాడు భగవద్గీతనంతటిని కంఠస్థం చేసినవాడు. అతడు న్యాయమూర్తి పట్ల గౌరవాన్ని ప్రదర్శించి, అతి వినయంగా అన్నాడు- 'అయ్యా! ముందు నాదొక చిన్న ప్రశ్న. దానికి సమాధానమివ్వండి. చిరిగిన వస్త్రాలను ధరించిన ఒక పేద వానిని ఒక ధనికుడు చూసి, జాలితో ఆ చిరిగిన వస్త్రాలను తీసేసి నూతన వస్త్రాలను అతనికి ఇచ్చాడు. అతడు చేసిన ఆ పని మంచిదా? చెడ్డదా? అలా చేసినందుకు అతడు నేరస్థుడవుతాడా? అని చెప్పాడు. మరి అదే మంచిదే, అతడు నేరస్థుడు కాదు అని న్యాయమూర్తి చెప్పాడు. మరి అదే పనిని నేను చేస్తే నన్ను నేరస్థునిగా పరిగణిస్తున్నారు, చూడండి, నన్ను భగవద్గీత మీద ప్రమాణం చేయమన్నారు, అదే భగవద్గీతలో 2వ అధ్యాయం 22వ శ్లోకంలో శ్రీ కృష్ణ పరమాత్ముడు 'వాసాంసి జీర్ణాని యథావిహాయ, నవాని గృహ్ణాతి నరోపరాణి తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతినవాని దేహీ', అని అన్నాడు. దాని అర్థము చినిగిపోయిన పాత బట్టలను విడిచి మనుజుడు ఇతరములగు కొత్త బట్టలను ఎట్లు ధరించుచున్నాడో, అట్టే దేహియగు ఆత్మయు శిథిలములైన పాత శరీరములను వదలి ఇతరములగు క్రొత్త శరీరములు ధరించుచున్నాడు (పుట 260 గీతామకరందము), అని ఉంది నేను అతనిని చంపినానని మీరనుకొంటున్నారు గానీ ఆ జీవుడు కొత్త శరీరాన్ని ఈ పాటికి ధరించి ఆనందంగా ఆడుకొంటుంటాడు. కాబట్టి నేను నేరస్థుణ్ణికాను, అతని శ్రేయోభిలాసిని. మీకు నిజంగా భగవద్గీతపై, శ్రీకృష్ణ భగవానునిపై భక్తి, విశ్వసాలుంటే నేను చేసిన సత్కార్యానికి నన్ను అభినందించి పంపివేయండి అనానడు. దెయ్యాలు వేదాలను వల్లించటమంటే ఏమిటో దీన్ని బట్టి అర్థమవుతుంది. భగవద్గీత లాంటి ఉత్తమ గ్రంథాలను కూడా తప్పుడు పనులను సమర్థించుకోవటానికి వక్ర భాష్యం కొందరు చేసినట్టు స్వామి వివేకానంత అంటారు. చాలా వివేకంతో భగవద్గీతను అధ్యయనం చేయాల్సి ఉంది.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

# క్రిస్పీ పనీర్ ఫింగర్స్

**కావలసినవి :** పనీర్-200 గ్రాములు, మైదాపిండి-రెండు టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి-టేబుల్ స్పూన్ ఉప్పు-తగినంత, పసుపు-చిటికెడు, కారం, మిరియాలపొడి, గరం మసాలా, అల్లం వెల్లుల్లి ముద్ద-అర చెంచా చొప్పున, మిక్స్‌డ్ హెర్బ్స్-పావు చెంచా, బ్రెడ్ పొడి-పావు కప్పు, నూనె-వేయించడానికి సరిపడా. వెల్లుల్లి ముద్ద,



**తయారీ :** పనీర్‌ను పొడుగ్గా ముక్కలు కోసుకోవాలి. వాటి మీద కారం, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, పసుపు, అల్లం మిక్స్‌డ్ హెర్బ్స్ వేసి.. ముక్కలు తునగకుండా కలియ తిప్పా.లి ఇలా పొడులన్నీ పట్టించిన తర్వాత ఒక పావు గంట పక్కనుంచాలి. మరో పాత్రలో మైదాపిండి, మొక్కజొన్న పిండి, తగినంత ఉప్పు, మిరియాల పొడి వేసి, కొన్ని నీళ్లతో ఉండలు కట్టకుండా చిక్కగా కలపాలి. మసాలా పట్టించిన పనీర్ ముక్కలను మొదట ఈ మిశ్రమంలో, తర్వాత బ్రెడ్ పొడిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే బంగారురంగులో కరకరలాడే పనీర్ ఫింగర్స్ సిద్ధం. ❑




## జాతీయ యూత్ అథ్లెటిక్స్‌లో
# కిరణ్‌కు స్వర్ణం
### సత్తా చాటిన తెలంగాణ అథ్లెటిక్స్

**ఢిల్లీ:** జాతీయయూత్‌అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌పోటీలో తెలంగాణ అథ్లెట్లు సత్తా చాటారు. చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ వేదికగా జరిగిన 19వ జాతీయ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన యువ అథ్లెట్ సాయి కిరణ్ షాట్‌పుట్‌లో స్వర్ణం సాధించాడు. అలాగే హెప్టథ్లాన్‌లో తెలంగాణకు చెందిన అమ్మాయి శ్రీతేజ మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. పురుషుల షాట్‌పుట్ ఈవెంట్‌లో సాయి కిరణ్ ఇనుప గుండును 18.36 మీటర్లు విసిరి పడిసి దక్కించుకుని రాష్ట్రానికి తొలి పతకాన్ని అందించాడు. ఇక శ్రీ తేజ 4,136 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన రిని ఖటూన్ 4,357 పాయింట్లతో ప్రథమ స్థానంలోన, తమిళనాడుకు చెందిన దుర్గాశ్రీ దినేశ్ 4,158 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచారు. వీరితో పాటు, తెలంగాణకే చెందిన కేతవత్ సింధు 3,680 పాయింట్లతో ఏడవ స్థానం దక్కించుకుంది.

## బ్రిక్స్ గేమ్స్‌లో హైదరాబాదీకి బ్రాంజ్ మెడల్

**ఢిల్లీ:** బ్రిక్స్ గేమ్స్‌లో హైదరాబాదీకి చెందిన ఇండియా టేబుల్ టెన్నిస్ ప్లేయర్ బ్రాంజ్ మెడల్‌తో మెరిశాడు. రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ గేమ్స్‌లో ఇండియా టేబుల్ టెన్నిస్ ఆటగాడు, హైదరాబాద్‌కు చెందిన సురావజ్జుల స్నేహిత్ పతకాన్ని సాధించాడు. మెన్స్ సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లో 3-2 (11-2, 11-8, 6-11, 10-12, 11-8)తో ఇండియాకే చెందిన జీత్ చంద్రను ఓడించి సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకున్నాడు. అయతే సెమీ ఫైనల్లో స్నేహిత్ 0-3 (9-11, 8-11, 6-11) తో రష్యాకు చెందిన కిరిల్ షఘ్కోవ్ చేతిలో ఓడి బ్రాంజ్‌తో సరిపెట్టాడు.

## టి 20 చివరి లీగ్‌లో
# విండీస్ ఘన విజయం



### ఒక్క ఓవర్‌లో 36 పరుగులు చేసిన నికోలస్
### 104 పరుగుల తేడాతో అఫ్ఘానిస్థాన్ పరాజయం
### సూపర్-8కు ఇప్పటికే అర్హత సాధించిన అఫ్ఘాన్, విండీస్

ఢిల్లీ: ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024లో వెస్టిండీస్ తమ చివరి లీగ్ మ్యాచ్‌ను విజయంతో ముగించింది. సెయింట్ లూసియా వేదికగా మంగళవారం గ్రూప్ సిలోని ఆఫ్గనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 104 పరుగుల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. టీ 20 చరిత్రలో నిలిచిపోయేలా విండీస్ క్రికెటర్ నికోలస్ పూరన్ అదిరే ప్రదర్శన చేశాడు. ఒక్క ఓవర్‌లోనే ఏకంగా 36 పరుగులు చేశాడు. వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 218 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఈ ఏడాది వరల్డ్ కప్‌లో ఇదే అత్యధిక స్కోర్ కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో మొదట వెస్టిండీస్ బ్యాటింగ్ చేసింది. అయితే నాలుగు ఓవర్లకు 73/1 స్కోర్ ఉన్న దశలో పూరన్, జాన్సన్ చార్లెస్ క్రీజులో కొనసాగుతున్నారు. అప్పుడు అజ్మతుల్లా ఒమార్జాయ్ బౌలింగ్‌కు దిగాడు. ఈ సమయంలో పూరన్ ధనాధన్ బౌండరీలతో విరుచుకుపడి విధ్వంసం సృష్టించాడు. సింగిల్ ఓవర్‌లో ఏకంగా 36 పరుగులు చేశాడు. తద్వారా టీ 20 క్రికెట్‌లోనే గుర్తుండిపోయే ఇన్నింగ్స్‌గా మార్చాడు. మొత్తంగా 53 బంతుల్లో 184 స్ట్రైక్ రేట్, 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 98 పరుగులు చేసిన పూరన్ చివరకు రజ్మతుల్లా బౌలింగ్‌లనే రనౌట్‌గా వెనుదిరిగాడు. ఇతడితో పాటు, చార్లెస్ 43 పరుగులు, హోప్ 25 పరుగులు, పావెల్ 26 పరుగులతో చెలరేగడంతో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 218 పరుగులు చేసింది. ఆఫ్గనిస్థాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఎమార్జాయ్ బౌలింగ్‌లో ఉతికారేశాడు. గుల్బాదిన్ నైబ్ 2 వికెట్లు పడగొట్టగా, అజ్మతుల్లా, నవీన్ ఉల్ హక్ తలా వికెట్ సాధించారు. ఇక 219 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్గనిస్థాన్ కరేబియన్ బౌలర్ల ధాటికి 114 పరుగులకే కుప్పకూలింది. ఆఫ్గనిస్థాన్ బ్యాటర్లలో 28 బంతుల్లో 38 పరుగులు చేసిన ఇబ్రహీం జద్రాన్ మినహా, మిగిలినవారందరూ దారుణంగా విఫలమయ్యారు. అజ్మతుల్లా 19 బంతుల్లో 23 పరుగులు, కరీం జనత్ 9 బంతుల్లో 14 పరుగులు, రషీద్ ఖాన్ 11 బంతుల్లో 18 పరుగులతో రాణించారు. విండీస్ బౌలర్లలో ఒబెడ్ మెకాయ్ 3 వికెట్లతో అదరగొట్టగా, అకిల్ హుస్సేన్, మోటీ తలా రెండు వికెట్లు పడగొట్టారు. వీరితో పాటు, రస్సెల్, జోషఫ్ కూడా చెరో వికెట్ సాధించారు. కాగా గ్రూప్ సి నుండి ఆఫ్గనిస్థాన్, వెస్టిండీస్ జట్లు ఇప్పటికే సూపర్-8 స్టేజ్ 2కు అర్హత సాధించారు.

# భారత్ ఫుట్‌బాల్ హెడ్ కోచ్ స్టిమాక్‌పై వేటు

**ఢిల్లీ:** భారత్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు హెడ్ కోచ్ ఇగోర్ స్టిమాక్‌పై వేటు పడింది. ఫిఫా ప్రపంచ కప్-2026 క్వాలిఫయర్స్‌లో టీమిండియా మూడో రౌండ్‌కు అర్హత సాధించ లేకపోవడతో అచల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) స్టిమాక్ సేవలకు ఉద్వాసన పలికింది. క్రొయేషియాకు చెందిన ఈ మాజీ ఫుట్‌బాలర్‌ను 2019లో కోచ్‌గా నియమించారు. ఆయన శిక్షణలో భారత జట్టు నాలుగు మేజర్ ట్రోఫీలను సాధించింది. ఇందులో రెండు శాఫ్ ఛాంపియన్‌షిప్ టైటిళ్లు కాగా, ఇంటర్‌కాంటినెంటల్ కప్, ముక్కోణపు సిరీస్ ఉన్నాయి. దీంతో గత అక్టోబరులో ఆయనకు 2026 వరకూ పొడిగింపు ఇచ్చారు. అయితే సునీల్ ఛెత్రి (ప్రస్తుతం పదవీ విరమణ చేశాడు) నేతృత్వంలోని భారత్ క్వాలిఫయర్స్‌లో ఎప్పటిలాగే రెండో రౌండ్‌ను దాటలేకపోయింది. దీంతో జట్టు ప్రదర్శన సరిగా లేని కారణంతో గడువునకు ముందే స్టిమాక్‌ను తొలగించారు. అయితే ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం ఇలా అర్థంతరంగా సాగనంపినట్లయితే స్టిమాక్‌కు 360000 డాలర్లు (3 కోట్ల రూపాయలు) అచల భారత ఫుట్‌బాల్ సమాఖ్య చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడా మొత్తాన్ని స్టిమాక్‌కు ఇచ్చేందుకు ఫుట్ బాల్ సమాఖ్య చర్యలు చేపట్టింది.



## టి20 ప్రపంచ కప్-2026కు
# 12 జట్లకు అర్హత
### క్వాలిఫయర్ పోటీల ద్వారా మరో 8 బెర్త్‌ల ఖరారు
### ప్రస్తుతం ఉన్నట్లు 10వ ఎడిషన్‌లోనూ పోటీలో 20 జట్లు
### వచ్చే టి 20 వరల్డ్ కప్‌కు ఆతిథ్య దేశాలుగా భారత్, శ్రీలంక

**ఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా ఆతిథ్య దేశాలల్లో ప్రస్తుతం జరుగుతున్న టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 త్వరలో పూర్తికాబోతున్న నేపథ్యంలో దీని తర్వాత జరగబోయే ప్రపంచ కప్-2026 ఎంతో కీలకం కానుంది. 2026లో జరగబోయే ఈ టీ 20 వరల్డ్ కప్, 10వ ఎడిషన్‌కు వేదికగా భారత్, శ్రీలంక ఆతిథ్యదేశాలుగా ఉన్నాయి. ఈ ప్రపంచ కప్‌కు అర్హత సాధించే జట్లు ఏవో కూడా నిర్థారణ అయ్యింది. ప్రస్తుత 9వ ఎడిషన్‌లో మాదిరిగానే వరల్డ్ కప్-2026లో కూడా 20 జట్లు పాల్గొననున్నాయి. ఇందులో 12 జట్లుకు నేరుగా అర్హత సాధించే వీలుండగా, మిగిలిన 8 టీమ్‌లు బెర్త్‌ల కోసం క్వాలిఫయర్ పోటీల ద్వారా కరరారు చేయనున్నారు. ప్రస్తుత ప్రపంచకప్-2024లోని మొదటి రౌండ్‌లోనే దాయాది పాకిస్థాన్‌తో పాటు, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు నిష్క్రమించాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఆఫ్గనిస్థాన్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, బాంగ్లాదేశ్ సూపర్-8కు అర్హత సాధించాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ చివరి నిముషంలో ఈ తదుపరి దశకు వెళ్లింది. ప్రస్తుత గ్రూప్ దశ నుండి సూపర్-8కి చేరిన 8 క్వాలిఫయింగ్ జట్లే నేరుగా టీ20 వరల్డ్ కప్-2026, ఎడిషన్ 10కి అర్హత సాధిస్తాయి. వీటితో పాటు, ఎడిషన్ 10 టోర్నీకి ఆతిథ్య దేశ హోదాలో శ్రీలంక 9వ జట్టుగా అర్హత సాధిస్తుంది. మిగిలిన మూడు బెర్త్‌లు ఈ నెలాఖరు నాటికి ఉన్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ర్యాంకింగ్స్ ఆధారంగా నిర్ణయిస్తారు.నప్రస్తుతం ప్రపంచ కప్ జరుగుతుండటంతో ఈ టోర్నీ రిజల్ట్స్ ర్యాంకింగ్స్‌ను ఎలాంటి ప్రభావితం చేయవు. దీంతో ప్రస్తుతం ఉన్న ర్యాంకింగ్స్ ఈ నెల 30వ తేదీ వరకూ కొనసాగుతాయి. అంటే ప్రస్తుతం ర్యాకింగ్స్‌లో ఉన్న భారత్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గనిస్థాన్, ఐర్లాండ్ వరుసగా 1 నుండి 11వ స్థానంలో ఉన్నాయి. ఈ లెక్కన ప్రస్తుత వరల్డ్ కప్‌లో సూపర్-8కు చేరకుండానే నిష్క్రమించిన న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్ జట్లు వచ్చే 10వ ఎడిషన్‌కు అర్హత సాధిస్తాయి. మిగిలిన ఎనిమిది బెర్త్‌లు ప్రస్తుత వరల్డ్ కప్ టోర్నీలో జరిగే క్వాలిఫయర్ పోటీల ద్వారా నిర్ణయించనున్నారు.

# శ్రీలంకకు మహిళల వన్డే సిరీస్
### రెండో మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన విండీస్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే ఛాంపియన్‌షిప్ సిరీస్‌ను శ్రీలంక కైవసం చేసుకుంది. ఈ వన్డే ఛాంపియన్‌షిప్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మహిళా లంకేయుల జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. ఈ సిరీస్ కోసం శ్రీలంకలో పర్యటిస్తున్న వెస్టిండీస్ మహిళల జట్టు గాలే వేదికగా మంగళవారం జరిగిన రెండో వన్డే మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక పర్యటక జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు లంక బౌర్ల ధాటికి 31 ఓవర్లలోనే 92 పరుగులకే చాప చుట్టేసింది. కవిష దిల్హరి (6-0-20-4), చమారి ఆటపట్టు (2-0-8-0), అచినికులసూరియా (7-1-6-2), సుగంధికకుమారి (6-0-16-1) విండీస్ పతనాన్ని శాంశించారు. విండీస్ ఇన్నింగ్స్‌లో రషాదా విలియమ్స్ 62 బంతుల్లో 24 పరుగులు, 4 ఫోర్లు, చెడీన్ నేషన్ 34 బంతుల్లో 12 పరుగులు, ఆలియా అలెన్ 18 బంతుల్లో 16 పరుగులు, 3 ఫోర్లు, అఫీ ఫ్లెచర్ 20 బంతుల్లో 16పరుగులు, 2 ఫోర్లతో మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం 93 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక ఓపెనర్ విష్మి గుణరత్నే 50 బంతుల్లో 50 పరుగులు, 9 ఫోర్లు, 1 సిక్స్‌తో అర్థ సెంచరీ చేసి రాణించడంతో 21.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. లంక ఇన్నింగ్స్‌లో విష్మితతో పాటు, కవిత దిల్హరి 38 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లు చేసి రాణించింది. విండీస్ బౌలర్లలో కరిష్మ రామ్హరాక్ 2 వికెట్లు, షమీలియా కానెల్, అలియా అలెన్, జైదా జేమ్స్ తలో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో కూడా శ్రీలంకనే విజయం సాధించింది. ఈ సిరీస్‌లో జరగాల్సిన చివరి వన్డే ఈ నెల 21వ తేదీన ఇదే వేదికగా జరగనుంది. వన్డే సిరీస్ ముగిసిన అనంతరం ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జరగనుంది. ఈ నెల 24, 26, 28 తేదీల్లో ఈ మ్యాచ్‌లు ఆడనున్నారు.

# భారత్ ఆర్థిక వృద్ధి 7.2శాతం: ఫిట్చ్ రేటింగ్స్

**న్యూఢిల్లీ, జూన్ 18:** మోడీ ప్రధానిగా మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రపంచ సంస్థలు, గ్లోబల్ ఇన్వెస్టర్లు భారత ఆర్థికంపై తమ సానుకూలతను వెల్లడిస్తున్నారు. ఈక్రమంలో అందరి చూపు భారత ఆర్థిక వృద్ధి రేటుపై పడింది. ఫిట్చ్ రేటింగ్స్ తాజాగా భారత ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 వృద్ధిరేటు అంచనాను 7.2శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ యేడాది మార్చిలో ఫిట్చ్ రేటింగ్స్ దీనిని 7శాతంగా అంచనా వేసిన విషయం విదితమే. వినియోగదారుల వ్యయంలో మెరుగుదల, పెట్టుబడుల పెరుగుదల కారణంగా రేటింగ్ ఏజెన్సీ అంచనాలను సవరిం చింది. అలాగే ఫిట్చ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు అంచనాలను 6.2 శాతం వద్ద ప్రస్తుతం కొనసాగిస్తోంది. ఫిట్చ్ తన గ్లోబల్ ఎకనామిక్ ఔట్ లుక్ నివేదిక ప్రకారం '2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికవ్యవస్థ 7.2శాతం బలమైన రేటుతో వృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నాం' అని వెల్లడించింది. గ్రామీణ డిమాండ్‌లో మెరుగుదల, ద్రవ్యోల్బణం తగ్గుదల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వ్యవస్థ 7.2 శాతం వృద్ధి చెందుతుందని రిజర్వ్ బ్యాంకు ఈ నెల ప్రారంభంలో ప్రకటించిన తర్వాత ఫిట్చ్ రేటింగ్ పెంపు వచ్చింది. 2024 చివరి నాటికి ద్రవ్యోల్బణం 4.5శాతానికి తగ్గుతుందని, 2025-25లో సగటున 4.3శాతానికి తగ్గుతుందని ఫిట్చ్ అంచనా వేసింది. ఆర్‌బిఐ ఈ యేడాది పాలసీ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25శాతానికి తగ్గించనుంది. పెట్టుబడి పెరుగుతూనే ఉంటుందని




రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. అయితే ఇటీవలి త్రైమాసికాల కంటే వృద్ధి నెమ్మదిగా ఉంటుందని అంచనా వేసింది. అలాగే వినియోగదారుల విశ్వాసం పెరిగేకొద్దీ వినియోగదారుల వ్యయం మెరుగుపడుతుందని వెల్లడించింది. దేశంలో ఈ సారి సాధారణ రుతుపవనాల సంకేతాలు వృద్ధిని పెంచుతాయని, ద్రవ్యోల్బణం తక్కువ అస్థిరతను కలిగిస్తుందని పేర్కొంది.

# ఇక్సిగో ఒక్కో లాట్‌పై రూ.6,762 లాభం

**ముంబై, జూన్ 18:** లీ ట్రావెన్యూస్ టెక్నాలజీ లిమిటెడ్ షేర్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర రూ.93తో పోలిస్తే దాదాపు 48 శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. ఈ స్టాక్ బిఎస్ఇలో 45.16శాతం లాభంతో రూ.135 వద్ద, ఎన్ఎస్ఇలో 48.49 శాతం ప్రీమియంతో రూ.138.10 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. లిస్టింగ్ వద్ద కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ రూ.5,581.22 కోట్లుగా నమోదైంది. ఇక్సిగో పేరిట ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ వేదికగా నిర్వహిస్తున్న లీ ట్రావెన్యూస్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపిఒ జూన్ 10న ప్రారంభమై 12న ముగియనుంది. దీని ధరల శ్రేణిని కంపెనీ రూ.88-93గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.740 కోట్లు సమీకరించే లక్ష్యంతో వచ్చింది. ఈ ఐపిఒకి 98.10 రెట్ల స్పందన లభించింది. ఐపిఒలోషేర్లు అలాట్ అయిన వారు కనీసం రూ.14,973 పెట్టుబడిగా పెట్టారు. లిస్టింగ్‌లో అది రూ.21,735కు పెరిగింది. అంటే ఒక్కో లాట్‌పై ఇన్వెస్టర్లు రూ.6,762 ఆర్జించారు. గురుగావ్ కేంద్రంగా పని చేస్తున్న ఇక్సిగో తాజా ఐపిఒలో రూ.120 కోట్లువిలువ చేసే కొత్తషేర్లను విక్రయించింది. మరో 6.66కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోంది. సమీకరించిన నిధుల నుంచి రూ.45కోట్లు నిర్వహణ మూలధన అవసరాల కోసం కేటాయించనుంది. డేటా సైన్స్, క్లౌడ్, కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతలను సమకూర్చుకోవడానికి రూ.26 కోట్లు వాడుకోనుంది. మరికొన్ని నిధులను కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించుకోనుంది. లీ ట్రావెన్యూస్ టెక్నాలజీని ఆలోక్ బాజ్‌పాయ్, రజినీశ్ కుమార్ 2007లో ఏర్పాటు చేశారు. దేశంలో ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ అగ్రిగేటర్‌గా కొనసాగుతోంది. రైలు, బస్సు, విమాన టిక్కెట్లు సహా హోటల్ బుకింగ్‌లకు ఇక్సిగో ప్రధాన వేదికగా ఉంది. కంపెనీ ఆదాయం 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.517 కోట్లుగా నమోదైంది. లాభం రూ.23.4 కోట్లుగా నివేదించింది.




# ఆస్తుల విక్రయానికి ఎల్ఐసి కసరత్తు!

**ముంబై, జూన్ 18:** కొత్తగా ఆరోగ్య బీమా రంగంలోకి ప్రవేశించాలని చూస్తున్న ఎల్ఐసి, వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందుకు అనుగుణంగా 6 నుంచి 7 బిలియన్ డాలర్ల మేర నిధులను రెడీ చేసుకుంటోంది. అయితే వాటి సమీకరణకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్టాక్‌మార్కెట్ నుంచి కాకుండా మరో మార్గంలో ఈ నిధులను సేకరించాలని చూస్తోంది. దేశంలోని అతిపెద్ద బీమా కంపెనీ ఎల్ఐసి పలు నగరాల్లోని తన ఆస్తులను విక్రయించడం ద్వారా 50 నుంచి 60 వేల కోట్ల మేరకు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. త్వరలో ముంబైతో ప్రారంభించి అనేక నగరాల్లో తన ప్లాట్లు, వాణిజ్య ఆస్తులను విక్రయించవచ్చని కొన్ని కథనాలు వెలువడ్డాయి. రైల్వే రంగాల తర్వాత ఎల్ఐసి దేశంలోనే అతిపెద్ద భూమిని కలిగి ఉంది. అనేక నగరాల్లోని ప్రధానప్రదేశాలలో ప్లాట్లు, వాణిజ్య భవనాలు ఎల్ఐసి సొంతం. వీటిలో ఢిల్లీ కన్నాట్ ప్లేస్‌లోని జీవన్ భారతి భవనం, కోల్‌కతాలోని చిత్తరంజన్ అవెన్యూలోని ఎల్ఐసి భవనం, ముంబైలోని వివిధ భవనాలున్నాయి. ఉత్తరాఖండ్‌లో ప్రసిద్ధ హిల్ స్టేషన్ ముస్సోరిలోని ఎస్‌బిఐ బిల్డింగ్ కూడా సంస్థకు చెందినదే. కాగా ఎల్ఐసి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారుగా కొనసాగుతుండగా, 51 లక్షల కోట్లకుపైగా ఆస్తులున్నాయి. ఎల్ఐసి తన స్థిరాస్తులను విక్రయించేందుకు ప్రయత్నించడం ఇదేమొదటి సారి కాదు. గతంలోనూ ఈ తరహా ప్రయత్నాలు జరిగినా అనేక భవనాలపై న్యాయ వివాదాల కారణంగా ఆ ప్లాన్స్ ముందుకు సాగలేదు. కాగా ఇప్పుడు బీమా మార్కెట్‌లోని ప్రైవేట్ కంపెనీలతో పోటీకి సతమతమవుతోంది. కాబట్టి ఆస్తుల విక్రయం ద్వారా సేకరించిన నిధులను కంపెనీ వ్యాపార విస్తరణకు వినియోగించవచ్చని భావిస్తోంది.




# జిడబ్ల్యూఇసి ఛైర్‌పర్సన్ నియామకం

**ముంబై, జూన్ 18:** గ్లోబల్ విండ్ ఎనర్జీ కౌన్సిల్ (జిడబ్ల్యూఇసి) ఇండియా ఛైర్‌పర్సన్‌గా గిరీష్ తంతిని నియమించారు. ఆయన ప్రస్తుతం సుజ్లాన్ ఎనర్జీ సంస్థలో వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా జిడబ్ల్యూఇసి విడుదల చేసిన ప్రకటనలో 'దేశంలో పవన విద్యుదుత్పత్తి, సరఫరా సామర్థ్యాన్ని పెంపొందించాల్సి ఉంది. అందుకు అవసరమయ్యే విధివిధానాలు రూపొందించడానికి జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి జిడబ్ల్యూఇసి పనిచేస్తోంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద పవన విద్యుత్తు విపణిగా, సముద్ర తీర గాలితో 46గిగావాట్ల విద్యుదుత్పత్తి చేసేలా మనదేశం ఎదగడానికి గిరీష్ తంతి నాయకత్వం సహకరిస్తుంది' అని తెలిపింది. జిడబ్ల్యూఇసి 80కుపైగా దేశాల్లోని సుమారు 1,500 కంపెనీలు, డెవలపర్లు, కాంపోనెంట్ సరఫరాదారులు, పరిశోధనా సంస్థలు, జాతీయ పునరుత్పాదక సంఘాలు, ఫైనాన్స్, బీమా కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తోంది.



# వాణిజ్యం


# 'పూర్వాంచల్ బ్యాంకు' లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ!

**ముంబై, జూన్ 18:** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులపై కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. కస్టమర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా మెరుగుపర్చేందుకు కీలక అడుగులు వేస్తుంటుంది. ఈ నేపథ్యంలో ఆర్‌బిఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. సహకార బ్యాంకు లైసెన్స్ రద్దు చేస్తూ ఆదేశాలు జారీచేసింది. సెంట్రల్ బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన బ్యాంకు పేరు పూర్వాంచల్ కో-ఆపరేటివ్ బ్యాంకు. ఇది ఉత్తర ప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో ఉంది. పూర్వాంచల్ కోఆపరేటివ్ బ్యాంకుకు తగినంత మూలధనం, సంపాదన సామర్థ్యం లేదని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. బ్యాంకును మూసివేసి లిక్విడేటర్‌ను నియమించాలని ఉత్తరప్రదేశ్‌లోని కోఆపరేటివ్ కమిషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్‌ను ఆదేశించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. లిక్విడేషన్ కింద ప్రతి డిపాజిటర్ తన డిపాజిట్ మొత్తాన్ని డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ లోన్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) నుంచి రూ.5 లక్షల వరకు మాత్రమే స్వీకరించడానికి అర్హులు. పూర్వాంచల్ కోఆపరేటివ్ బ్యాంకు డేటా ప్రకారం, డిపాజిటర్లలో 99.51శాతం మంది డిఐసిజిసి నుంచి తమ మొత్తం డిపాజిట్లను పొందడానికి అర్హులు అని ఆర్‌బిఐ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక స్థితితో సహకార బ్యాంకు తన ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తి చెల్లింపులు చేయలేకపోయిందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. బ్యాంకుకు తగినంత మూలధనం, ఆదాయ సామర్థ్యం లేదని ఆర్‌బిఐ తెలిపింది. బ్యాంకింగ్ వ్యాపారాన్ని మరింత కొనసాగించడానికి బ్యాంకును అనుమతించినట్లయితే, అది ప్రజా ప్రయోజనాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. రెండు పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠినచర్యలు తీసుకుంది. ఎస్‌బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకుపై చర్యలు తీసుకుంటుండగా, ఆర్‌బిఐకోట్ల పెనాల్టీ విధించింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సరికొత్త గరిష్టాలకు చేరాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 77,367 పాయింట్లు, నిఫ్టీ 23,579 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టాలకు చేరాయి. ఆ తర్వాత అదే జోరును కొనసాగించాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లలో కొనుగోళ్ల సూచీలను కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 308.37 పాయింట్ల లాభంతో 77,301.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.30 పాయింట్ల లాభంతో 23,557.90 పాయింట్లవద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.42గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, విప్రో, టైటాన్, ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. మారుతి సుజుకి, టాటా స్టీల్, అల్ట్రా టెక్ సిమెంట్స్, టాటా మోటార్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 84.06 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు ధర 2325 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.